
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

3-83
50 పైసలు




మీ స్నానమునందు ఒక క్రొత్తదనము నిచ్చు
సబ్బు- ప్రేమ్
క్రొత్త
సుకుమారమైన మీ చర్మ సౌందర్యమునకు ప్రేమ్.
దీని పరిమళము స్వచ్ఛమైన నురగ మీ శరీరమును
ఆహ్లాదింపజేయును
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చు సబ్బు-ప్రేమ్
Imageads-M-1564
NEW
Prem
REFRESHING SOAP
PREM
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ
ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు.



ఫిక్స్‌డ్ డిపాజిట్లు

కాలము	వడ్డీ రేటు
6 నెలలు	15%
1 సంవత్సరము	16%
1 1/2 సంవత్సరములు	16.5%
2 సంవత్సరములు	17%
2 1/2 సంవత్సరములు	17.5%
3 సంవత్సరములు	18%

కనీస పెట్టుబడి రు. 1000 లు

రు 50,000లకు పైబడిన 3 సంవత్సరముల పెట్టుబడులపై రు. 1500 ప్రత్యేక ఇన్‌సెంటివ్ వడ్డీ ఇవ్వబడుతుంది. వడ్డీ ప్రతి నెల ఇవ్వబడుతుంది.

లక్షాధికారి పథకం

మీ పిల్లల చదువులకూ, వివాహాది శుభకార్యాలకు
మీ వృద్ధాప్యంలో అవసరాలకు పనికి రావాలంటే
లార్స్విన్ లక్షాధికారి పథకంలో చేరండి.
ఇప్పుడు రు. 5000లు మీరు డిపాజిట్ చేస్తే
20 సంవత్సరాల తరువాత మీకు గాని,
మీ వారసులకుగాని రు. 1,00,000లు
అంద చేయబడతాయి.

వివరాలకు వెంటనే వ్రాయండి.

LARSVIN FINANCE

(A unit of Larsvin Group of Industries)

315, 3rd ఫ్లోర్, చంద్రలోక్ కాంప్లెక్స్,
సరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్-500 003
Phone : 822359

SAS/LF/1025

ముఖచిత్రం

11—2—83 నాడు వెలువడ్డ ఆంధ్ర సచిత్ర వారపత్రిక నటి వనిత ముఖ చిత్రము అత్యంత ఆకర్షణీయంగా కన్నులపండుగగా చూడ ముచ్చటగా ఉంది.

చింతకింది శంకర్, బుచ్చయ్య (బొంబాయి)

* * *

ఆమని విరబూసిన అందాల బాలగా ముద్ద మందారం ద్వారా అందరి హృదయాలలో నిలిచి పోయిన ముద్దుగుమ్మ పూర్ణిమ (18—2—83) ముఖ చిత్రం అపురూపముగా వుంది. నీలాకాశం సీరియల్ ముగింపు మేము అనుకోని రీతిలో సాగింది.

కె. సి. రామసుబ్బయ్య (మైదుకూరు)

పూర్ణిమ

నా అభిమాన నటి పూర్ణిమ ముఖచిత్రం చాలా ఆకర్షణీయంగా ఉంది.

పిల్లి మాణిక్యప్రభు (సికిందరాబాద్)

ఆకర్షణీయం

18—2—83 నాటి ఆంధ్ర సచిత్రవార పత్రిక ముఖచిత్రం నటి పూర్ణిమ చాలా ఆకర్షనీయంగా ఉంది. "జీవిత సమరం" (సీరియల్) చాలా ఆకర్షనీయంగా ఉంది. నీలాకాశం (సీరియల్) ముగింపు బాగుంది.

పద్మ, మంజుల, రేణుక, సుమలత (హైదరాబాదు)

అప్పుడే ముగింపా !

ముద్దమందారం నటి పూర్ణిమ ముఖచిత్రంతో మా ముందుకు వచ్చిన పత్రిక ఎంతగానో బాగుంది. "నీలాకాశం" "తొణకని స్వప్నం" అప్పుడే ముగింపు అంటే ఆశ్చర్యంగా ఉంది మాకు. రచయిత్రులుకు అభినందనలు.

ఎ రమాదేవి, జె. శివకుమార్ (ప్రొద్దుటూరు)



వచ్చాయి

18—2—83నాటి పూర్ణిమ ముఖచిత్రంతో వెలువడిన పత్రిక చాలా ఆకర్షనీయంగా ఉంది. కథలలో 'లోపం', జీవిత సంధ్య' మా కెంతగానో నచ్చాయి.

గంగాధరరెడ్డి, దీపలావణ్య (పాత మల్లాయ పాలెం)

పండు వెన్నెల

ముద్దమందారం పూర్ణిమ ముఖ చిత్రంతో వెలువడిన 18—2—83 ఆంధ్ర సచిత్రవార పత్రిక మా హృదయాలపై పండువెన్నెలలు కురిపించింది. కోమలాదేవిగారి పెద్దకథ తొణకని స్వప్నం నన్నెంతగానో ఆకట్టుకుంది. ముగింపు చాలా బాగుంది. యర్రగుంట్ల వరలక్ష్మీదేవి గారి జీవిత సమరం ప్రారభంనుంచీ ఆసక్తి దాయకంగా ఉంది.

వేమూరి శ్రీదేవి (కరీంనగర్)

జీవిత సంధ్య

18—2—83సంచికలో అట్టమీద పూర్ణిమ చాల ఆకర్షనంగా ఉన్నది. 'జీవిత సంధ్య' కథ చాలా బాగుంది.

వాకచర్ల ప్రసాద్, ఎస్. వీరాస్వామి (మామిడాడ)

"గీత"

మా హీరోయిన్ అయిన "గీత" బొమ్మ అట్టమీద ప్రచురిస్తారని ఆశిస్తున్నాము.

ఎస్. నిర్మల, ఎస్. సీత (సత్తెనపల్లి)

త్వరలో ప్రారంభం!

చిన్న సీరియల్

రేపటి ఉదయం

రచన:

ప్రతాప రవిశంకర్

ముగింపు ఆకట్టుకుంది

18—2—83 పూర్ణిమ ముఖ చిత్రంతో వెలువడిన పత్రిక చాలా బావుంది. 'నీలాకాశం' సీరియల్ ముగింపు మహెూత్కృష్టంగా బాగా ఆకట్టుకుంది. జీవితం అనే శూన్యాన్ని నీలి ఆకాశంతో పోల్చిన శ్యామలగార్కి ధన్యవాదాలు.

వై.శివచంద్రబాబు, సత్యప్రియ, హైమావతి, ప్రసాద్ (రాజమండ్రి)

నూటికో కోటికో ఒక్కరు

18—2—83 వ తేదీ పత్రికలో ప్రచురితమైన అయిదు కథలలో "నూటికో కోటికో ఒక్కరు, లోపం" కథలు చాలా బాగున్నాయి. 'నూటికో కోటికో ఒక్కరు'లో వామనరావు పాత్ర ఎంతో ఉదాత్తమైనదిగా ఉండి, సుబ్బారావు లాంటి వారికి చక్కని గుణపాఠం నేర్పింది. రచయిత శ్రీ కన్నేపల్లి గోపాల కృష్ణగారికి నా అభినందనలు.

జైదేవ్ శాండిల్య (మల్కాన్‌గిరి)

* * *

'నూటికో కోటికో ఒక్కరు' కథ సమాజంలో సుబ్బారావువంటి వేడి వండుకు దూరంగా వుంటూ, వామనరావు వంటి సత్పురుషులను నిత్య జీవితంలో ఆదర్శంగా తీసుకోవాలని భోదపరుస్తుంది.

శ్రీమతి పరాగిత్ (రాయచోటి)

అతడి పేరు మనిషి

"అతడిపేరు మనిషి" చాలా చక్కని రచన. నిరుపేదల గురించి, వారి దయనీయ జీవితం, నిజాయితీని కన్నులకు కట్టినట్లు వ్రాసినారు.

ఆర్. వెంకట రమణ శంకర్ (యర్రగుంట్ల)

సీరియల్ నవలలు

"నీలాకాశం" సీరియల్ ముగింపు మేమాశించిన విధంగా లేదు. కొత్త సీరియల్ "జీవిత సమరం" చదువరులని ఆకట్టుకొనుటదనుట అతిశయోక్తి కాదు.

డి. కృష్ణ, డి. కాశీ విశ్వనాథం (మొగల్తూరు)

మ్యాడిల్నీ లేఖ

11—2—83 నాటి పత్రికలో శ్రీమతి గాంధి పార్టీ పతనానికి కారణం? మ్యాడిల్నీ లేఖలో డాక్టర్ జయ్‌బాదుషిగారు రాసిన విషయాలు అందరిసీ చదివించేలా ఉన్నాయంటే అతిశయోక్తి కాదేమో !

దిభాష్యం కామేష్ (మొగల్తూరు)

* * *

పత్రిక తెరుస్తూనే డాక్టరు జయ్ దుభాషి గారి మ్యాడిల్నీలేఖ చదవాలనిపిస్తుంది.

సీరియల్ "జీవిత సమరం" ఇంతవరకు చాల బాగా తీసుకువచ్చారు.

చంద్రశేఖర్, అన్నపూర్ణ (బొంబాయి) ★

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 18–3–'83
దుందుభినామ సం. ఫాల్గుణ శు. చవితి
సంపుటము 75 : సంచిక 29
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
విడి ప్రతి వెల రు. 1–50
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

(ఫొటో : [illegible] నరసింహ[illegible])

కథలు :

పెంపుడు కొడుకు	... 8
తొయ్యలి కట్టిన తొలి చీర	... 20
అడ్డదారులు (పెద్దకథ)	... 24
బహుకృత వేషం	... 46
ఏజాతి నాగరికతో	... 56

సీరియల్ నవలలు :


జీవిత సమరం	... 12
అందానికి అవతలివైపు	... 42
జీవన్ మృతులు	... 50

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు—4, లోకం పోకడ—5, న్యూఢిల్లీ లేఖ — 6, భారతదేశంలో మొట్టమొదటి టెలిప్రెస్ గోష్ఠి — 7, వారఫలం — 11, ఇ'వేమన' పద్యాలు — 17, ప్రశ్నావళి-18, డాక్టర్ సలహాలు—23, కొత్త గొంతులు—28, సినిమా—30, హిందూ ముస్లింల దర్గా-45,

ఫాల్గుని డైరీ — 59, ధర్మ పథం-61, అవీ—ఇవీ—అన్నీ — 62, వంటలు — 64, హైదరాబాద్ నోట్‌బుక్—65.

లోకం పోకడ — ఊమెన్



మంచివాళ్ల ప్రాణాలే పవిత్రమైనవా?!

మనుషులంతా సమానమైతే కావచ్చు. కాని కొందరు మాత్రం మిగతావారికన్నా అధికులుగా ఉంటారు. నెపోలియన్ అలాగే అనుకున్నాడు, ఇంకా ఎంతోమంది కూడా అలాగే అనుకుంటారు. వాళ్ళందరితోపాటు నా చిరకాల మిత్రుడైన మినూమసానీ కూడా అలాగే అనుకోవడం నాకు ఆశ్చర్యాన్ని, విభ్రాంతి కలిగించింది. ఇటీవల వో టెలివిజన్ కార్యక్రమంలో ఆయన చెప్పింది విన్నాను. ఒకసారి కాదు రెండుసార్లు చెప్పారు, అందువల్ల ఆయన నోరు జారారనడానికి వీలులేదు. ఇంతకీ ఆయన చెప్పిందేమిటంటే — మంచివాళ్ల ప్రాణాలు మాత్రమే పవిత్రమైనవని. అన్ని ప్రాణాలూ కాదు, మంచి వారి ప్రాణాలు మాత్రమే పవిత్రమైనవని ఆయన పునరుద్ఘాటించారు. ఆ విభ్రాంతి నించి నేనింకా కోలుకోలేదు. బహుశః పాత తరానికి చెందిన వాడిని, సున్నిత మనస్కుడినీ అయినందువల కావచ్చు అంత తేలికగా దిగ్భ్రాంతికి లోనై ఉంటాను.

ఇంతకీ ఆయన మాటలలోని అంతర్యం ఏమిటి? బొంబాయి టెలివిజన్‌లో నీతి సూత్రాలని, తదితర సమస్యల గురించి జరిగిన చర్చలో పాల్గొన్న వారిలో మసాని కూడా ఉన్నారు. వృద్ధులు ప్రశాంతంగా మరణించడానికి ఏ ఒక్కరు కానీ, వారి వైద్యుడు కానీ, వారి కుటుంబ సభ్యులు కానీ అడ్డుపడ కూడదని — తద్వారా న్యాయానికి భంగం వాటిల్లకుండా చేయాలని ఆ చర్చల సారాంశం. అంతేకాక వృద్ధులైన స్త్రీ పురుషులే కాకుండా అసాధ్యమైన, చికిత్స లేని వ్యాధులతో బాధపడుతూ ఆధునిక వైద్య విజ్ఞానం అందించే కృత్రిమ పద్ధతుల ద్వారా తమ జీవితాన్ని పొడిగించుకుంటున్న వారి విషయం కూడా ఆయన ప్రస్తావనకి తెచ్చారు. వారు చనిపోవాలనుకుంటే ఆ విధంగా తమ అఫిడవిట్‌లలో స్పష్టం చేయాలని ఆయన అన్నారు. మసానీ అన్న ఆ మాటలకి అర్థం ఏమిటంటే — మనిషి బ్రతకటానికి హక్కు ఎలాగైతే ఉన్నదో అలాగే చావటానికి కూడా హక్కు ఉందని, ఈ ప్రాథమిక హక్కుకి సమాజం కానీ, ప్రభుత్వంగానీ భంగం కలిగించరాదని. ఇది వినడానికి బాగానే ఉంటుంది. కానీ నా సందేహాలు నాకు ఉన్నాయి. మంచివారి ప్రాణాలే పవిత్రమైనవని మిగతావారివి, అంటే అంత మంచివారు కాదని చెప్పబడే వారి, ప్రాణాలు అలా గాలికి వదిలేయాలని ఏ ఒక్క వ్యక్తి అయినా అసలు ఎందుకు చెప్పాలి? మంచి ఏదో, కానిది ఏదో నిర్ణయించేది ఎవరు? నియంతృత్వ సమాజంలో మంచి ఏదో, మంచి కానిది ఏదో, సమాజానికి ఉపయోగపడేది ఏమిటో, పడనిది ఏమిటో నిర్ణయించేది ఆ ప్రభుత్వమే. రష్యాకి తలనెప్పిగా ఉన్న సఖరోవ్ లాంటి వ్యక్తిని సంఘ విద్రోహ



● డాక్టర్ జయద్మబాషీ

శక్తిగా ప్రకటించి కాన్‌సన్‌ట్రేషన్ కాంప్‌కి పంపవచ్చు. అది సమాజంలో తగనివాడిగా, పనికిరానివాడిగా నిర్ణయించడం కన్నా హీనమైనది. ఇంకా హేయమైనదేమిటంటే లక్షలాది యూదులని, వాళ్లు యూదులుగా పుట్టడమే నేరంగా పరిగణించి, వాళ్ళకి బతికే హక్కు లేదని నిర్ణయించిన ప్రభుత్వం వారిని మృత్యు శిబిరాలకి పంపి వధించింది. స్టాలిన్, హిట్లర్‌లు కూడా పదే పదే యిలాటి ఘాతుకాలనే చేశారు — గొప్ప నియమాలకి కట్టుబడిన వారిలాగా — కమ్యూనిజానికి, ఫాసిజానికి బద్ధవిరోధిగా, ప్రజలకి మంచేదో ప్రభుత్వానికి తెలుసన్న గర్హనీయమైన సూత్రానికి వ్యతిరేకంగా తమ జీవిత మంతా పోరాడుతున్నారు మసానీ. అలాంటప్పుడు మంచివారి ప్రాణాలే పవిత్రమైనవని, వాటినే కాపాడాలని, మిగతావారివి ఎలాపోయినా ఫర్వాలేదని ఆయన ఎందుకన్నారు?

మనుషులంతా సమానం అనుకుంటాము. వాస్తవంగా కూడా మనం అలానే భావిస్తాము. కానీ ప్రకృతి విషయంలో మాత్రం అలా కాదు. ప్రకృతి తన పరిణామానికి భిన్నత్వాన్నే అవసరమైన వస్తువుగా తీసుకుంటున్నది. ఏ రెండు జాతుల విత్తనాలూ ఒక దాన్నొకటి పోలి ఉండవు. అసమానత అన్నది ప్రకృతి సిద్ధమైనది, అంతఃజనితమైనది కూడా. నాగరికతతోపాటు అది కూడా పెరుగుతూనే ఉంటుంది. అనువంశికంగా ఏర్పడిన అసమానతలు సామాజికమైన కృత్రిమమైన అసమానతలని పెంపొందిస్తాయి. కొత్తగా కనిపెట్టబడిన ప్రతిదీ ఒక అసాధారణ వ్యక్తికి చెందినదై ఉంటుంది. దానివల్ల బలవంతుడు మరింత బలవంతుడుగానూ, బలహీనుడు ఇంకా బలహీనుడుగానూ మారడం జరుగుతుంది. ఆర్థికాభివృద్ధి వ్యక్తులకి వారి వర్గంలో అసామాన్యమైన విలువలని ఆపాదింప చేస్తుంది.

స్వేచ్ఛ, సమానత్వం అన్నవి ఒకదానికొకటి బద్ధ శత్రువులు. ఆ రెండింటిలో ఒకటి ఉంటే రెండోది అంతరించి పోతుంది. వ్యక్తులకి స్వేచ్ఛ యిస్తే వారిలో సహజమైన అసమానతలు అంతులేకుండా పెరిగిపోతాయి. అసమానతలు పెరగకుండా అరికట్టాలంటే 1917 తర్వాత రష్యాలో లాగా స్వేచ్ఛని త్యాగం చెయ్యాల్సి ఉంటుంది. సమానత్వాన్ని కోరేవారు సగటు ఆర్థికస్థితి కూడా లేనివారు మాత్రమే. ఉన్నతమైన స్థాయి ఉందన్న నమ్మకం ఉన్నవారు స్వేచ్ఛని అభిలషిస్తారు. చివరికి దాన్ని సాధించుకుంటారు.

సమానత్వం అన్నది ప్రకృతి సిద్ధమైనది కాదు. కాబట్టి దానికోసం మనం కృషి చెయ్యాలి. మనుషులంతా సమానంగా పుట్టలేదు కాబట్టి అందరూ కాకపోయినా,

భారతదేశంలో మొట్టమొదటి టెలిప్రెస్ గోష్ఠి !


భారతదేశంలో మొట్టమొదటి టెలిప్రెస్ కాన్ఫరెన్స్ న్యూఢిల్లీలో ఇటీవల జరిగింది. న్యూఢిల్లీలోని ప్రముఖ ఆర్థికశాస్త్ర రచయితలు, పత్రికా సంపాదకులు పాల్గొని వాషింగ్టన్‌లోని అమెరికా వాణిజ్య సహాయ ప్రతినిధి కుమారి డొరతీ కూపర్‌తో ప్రత్యక్ష సంభాషణలు జరిపారు.

ఈ సమావేశాన్ని ఢిల్లీలోని అమెరికా సమాచార సంస్థ (యు ఎస్ ఐ ఎస్) నిర్వహించింది.

ఈ సమావేశంలో అయిదుగురు ప్రముఖ పాత్రికేయులు శ్రీయుతులుస్వామినాథఅయ్యర్ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్) డాక్టర్ జయ్ దుబాషి (ఇండియా టుడే) ఎస్ సేతురామన్(పి టి ఐ) విశ్వనాథ్ (యు ఎన్ ఐ.) పాల్గొన్నారు. ఇది ఒక చారిత్రాత్మక సంఘటన. ఇందులో పాల్గొన్న పాత్రికేయులు జెనీవాలో జరిగిన గాట్ (జనరల్ అగ్రిమెంట్ ఫర్ టారిఫ్ అండ్ ట్రేడ్) మంత్రుల స్థాయి సమావేశం గురించి కుమారి కూపర్‌తో ఇక్కడి నుండి గంటసేపు ముఖాముఖి చర్చలు జరిపారు.

ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక పరిస్థితి, గాట్ సమావేశాలు, సాంకేతికసహకారం భారతదేశంలో అమెరికా పెట్టుబడులకు గల అవకాశాలు, ఇండో అమెరికన్ వాణిజ్య సంబంధాలు మొదలైన అంశాలపై వారు అడిగిన ప్రశ్నలకి కుమారి కూపర్ సమాధానాలు చెప్పారు.

ఈ టెలిప్రెస్ కాన్ఫరెన్స్ అన్ని విధాలా సాధారణంగా జరిగే పత్రికా రచయితల గోష్ఠి లాగానే ఉంది. అయితే ఒక్కటే తేడా. ఇక్కడ



డాక్టర్ జయ్‌దుబాషీ

వీరు 16,000 కిలోమీటర్ల దూరంలో కూర్చుని ముఖాముఖి చర్చలు జరుపుతారు. సంభాషణలు చక్కగా, ఒకే గదిలో కూర్చుని మాట్లాడుకున్నంత స్పష్టంగా వినిపించాయి.

ఈ సంభాషణలు న్యూఢిల్లీలోని వాయిస్ ఆఫ్ అమెరికా స్టూడియోల నుండి, పోస్టల్ కమ్యూనికేషన్లసర్వీసు .డెహ్రాడూన్‌లోని భూతల కేంద్రం ద్వారా భూమి నుండి 36,000 కి మీ. ఎత్తున గల హిందూ మహాసముద్ర ఉపగ్రహాన్ని చేరుకున్నాయి. అక్కడి నుండి ఐరోపాలోని మరో భూతల కేంద్రం ద్వారా అట్లాంటిక్ ఉపగ్రహాన్ని చేరుకున్నాయి. ఆ తరువాత న్యూయార్క్ వద్ద గల భూతల కేంద్రాన్ని చేరుకుని, వాషింగ్టన్‌లోని వాయిస్ ఆఫ్ అమెరికా స్టూడియోల ద్వారా కుమారి కూపర్ కార్యాలయాన్ని చేరుకున్నాయి.


ఈ మొట్టమొదటి టెలిప్రెస్ కాన్ఫరెన్స్ విజయవంతం కావడంతో భారతీయ పత్రికా రచయితలకు అమెరికాలోని ఉన్నతాధికారులతో నేరుగా సంభాషించేందుకు మరికొన్ని సమావేశాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తామని అమెరికా సమాచారశాఖ (యు.ఎస్.ఐ.ఎస్.) వారు తెలియజేశారు. *

పీల్లైనంత ఎక్కువమంది అసమానతలు లేకుండా మరణించేందుకు తగిన సమాజాన్ని సృష్టించేందుకు మనం కృషి చెయ్యాలి. ప్రకృతిని అదుపులోకి తేవడంవల్ల కొంత అభివృద్ధి జరిగింది. ప్రకృతి శక్తులని స్వాధీనం చేసుకోవడంవల్ల బలహీనుడు, అశక్తుడూ కూడా తమ ఉనికిని పదిలపరుచుకునే వీలు కలుగుతున్నది. బలహీనులకీ, అశక్తులకీ అనుకూలంగా ప్రకృతిని మార్చడానికి సమాజానికి ఎంత ఖర్చు అయినా వెనుకాడ కూడదు.

ఫాసిజం, కమ్యూనిజం అన్నవి అరణ్య న్యాయాలు. అందుకే నేను వాటికి వ్యతిరేకిని. అరణ్య న్యాయాలకీ ప్రకృతి సూత్రాలకీ తేడా ఏమీలేదు. ఆష్విట్జ్, బెల్‌సెన్, బాబియార్‌లని అవే సృష్టించాయి. ప్రకృతి సూత్రాలకి దాదాపు సమంగా ఉండే సమాజాన్ని నిర్మించాలని అనుకున్న వారి వల్లనే అవి సృష్టించబడ్డాయి. స్టాలిన్ కొన్ని లక్షల మందిని మంచివాళ్ళు కారనే నెపంతో చంపాడు. తన ఊహలలోని కొత్త ప్రపంచంలో ఉండడానికి తగరన్న భావంతో హిట్లర్ లక్షలాది యూదులని వధించాడు. ఇద్దరూ నరరూప రాక్షసులే. కానీ ఇద్దరూ ప్రకృతి న్యాయాన్నే అనుసరించారు.

మసానీ ఆష్విట్జ్ వెళ్లారో లేదో నాకు తెలియదు. నేను మాత్రం అనుకోకుండా ఓసారి అక్కడికి వెళ్లాను. న్యూరెంబర్గ్‌లో హిట్లర్ మనుషులని ఉరితీసి అప్పటికి సంవత్సరం అయి ఉంటుందేమో. లండన్ నించి మా విద్యార్థుల బృందం జర్మనీ, ఫ్రాన్స్‌లలో యుద్ధంలో ఛిన్నాభిన్నమైన ప్రాంతాలని సందర్శించేందుకు వెళ్ళినప్పుడు మాతో ఉన్న యూదు శరణార్థి విద్యార్థి ఒకరు మమ్మల్ని అక్కడికి తీసుకువెళ్లాడు. వాళ్ల కుటుంబం ఒకప్పుడు అక్కడ నివసించింది. ప్రస్తుతం వాళ్లంతా మరణించారు. మమ్మల్ని నరకానికి తీసుకు వెళ్తున్నట్లు అనిపించి ఉంటుంది అతనికి. అయితే మేము వెళ్ళినప్పుడు అక్కడ అంతా సక్రమంగా ప్రశాంతంగా ఉంది. తీగెలు లతలు అల్లుకుని ఉన్నాయి. సమాధులపై గులాబి పొదలు విస్తరించి ఉన్నాయి. నేనింతవరకూ రష్యా వెళ్లలేదు — మసానీ వెళ్లారు — అక్కడ స్టాలిన్‌చేత వధింపబడిన స్త్రీ పురుషుల సమాధులు ఎలాంటి పూలతో అలంకృతమై ఉన్నాయో నాకు తెలియదు. బహుశః అదంత ముఖ్యం కాకపోవచ్చు. ఎందుకంటే ఆ సమాధులు అంత మంచివాళ్ళు కానివాళ్ళుగా ప్రకటించబడిన వారివి కాబట్టి. కాబట్టి వారు జీవించేందుకు తగరు. తథాస్తు! ★

పెంపుడు కొడుకు



—కంచుమర్తి వెంకటేశ్వర రావు

ఒకసారి వచ్చి చూసి వెళ్లమని ఎన్ని ఉత్తరాలు వ్రాసినా రానందుకు కొడుకుల మీద కోపం రాలేదు.

నెల రోజుల క్రితం ఆస్తులు పంచండంటూ వాళ్ళు వ్రాసిన ఉత్తరాలు చూసి కూడా కోపం రాలేదు.

"మీ ఇష్టం వచ్చినట్లు చేస్తాను రండని వ్రాసిన ఉత్తరానికి పరుగెత్తుకుంటూ వచ్చిన కొడుకుల ఆస్తి వ్యామోహం చూసిన తర్వాత కూడా కోపం రాలేదు.

కానీ ...

భాస్కరంను వేరుచేసి మాట్లాడుతుంటె మాత్రం కొడుకులపై పట్టరాని కోపం వచ్చింది మాధవరావుకు.

"సొంత కొడుకులతో సమానంగా పెంపుడు కొడుక్కి కూడా ఆస్తి ఇవ్వాలా" అన్న పెద్దకొడుకు రామారావు మాటలకు నిర్ఘాంతపోయాడు మాధవరావు.

భాస్కరం పెంపుడు కొడుకని తనెప్పుడూ భావించలేదు. భాస్కరం తనకెంతో సేవ చేస్తున్నాడు తనను కన్నతండ్రి కంటె ఎక్కువగా గౌరవిస్తున్నాడు. తనంటె ఎంతో భక్తి. తన కోసం ఏమైనా చేస్తాడు. తెలిసిన బంధువులకు తప్ప మరెవరికీ తెలియదు భాస్కరం తన పెంపుడు కొడుకని. రక్తం పంచుకుని పుట్టినంత మాత్రాన తనను పెంపుడు తండ్రిగా ఎప్పుడూ భావించలేదు భాస్కరం. కన్నతండ్రిగా గౌరవిస్తాడు.

ఈ రోజు రామారావు, చిన్నకొడుకు మధు భాస్కరంను వేరుగా చూస్తుంటే గుండెల్ని కెలికినట్టయింది మాధవరావుకు.

....

పెళ్ళయిన ఐదు సంవత్సరాల వరకు పిల్లలు పుట్టలేదు మాధవరావు, మాణిక్యంలకు. మరిక పిల్లలు పుట్టరన్నట్టుగా బాధపడ్డారిద్దరూ. మాధవరావు ఒకసారి బంధువులింటికని పెళ్ళికని వెళితే ఒకతను ఒక అబ్బాయిని చూపించి ఇష్టమైతే పెంచుకోమన్నాడు. ఐదేళ్ళ భాస్కరంను చూసిన మాధవరావు హృదయంలో ఏదో తెలియని అభిమానం కలిగింది. ఆ కుర్రవాడి తల్లిదండ్రుల చరిత్ర తెలుసుకున్నా అంతగా పట్టించుకోలేదు. పెంచుకోవాలని నిర్ణయించుకున్నాడు

భాస్కరంను ఇంటికి తీసుకొచ్చి విషయం చెప్పాడు మాణిక్యంకు మాధవరావు. మాణిక్యం కూడా సంతోషించింది.

రోజులు గడుస్తున్నాయి.

భాస్కరం వాళ్ళకు బాగా దగ్గరయ్యాడు.

మరో సంవత్సరానికి రామారావు పుట్టేడు.

భాస్కరం వచ్చిన వేళా విశేషమని మాధవరావు, మాణిక్యంల నమ్మకం. అందుకే భాస్కరం అంటె ప్రేమ, అభిమానం.

తరువాత మధు, అమ్మాయి పుట్టేరు.

మాధవరావు దంపతులు పొంగిపోయారు ముగ్గురు కొడుకులని.

ఏళ్ళు పెరుగుతున్నారు

పదవతరగతితో చదువుకు స్వస్తిచెప్పి తండ్రికి తోడుగా వ్యవసాయం చెయ్యడం ప్రారంభించాడు భాస్కరం.

కాలేజీలో చేరారు రామారావు, మధు.

బి. ఇ; చదువుతానని రామారావంటె ఎమ్. ఎస్సి చేస్తానని మధు చెప్పాడు. వాళ్ళ ఇష్టాలను కాదనలేక ఒప్పుకున్నాడు మాధవరావు. అయితే ఎప్పటికప్పుడు పొలం మీద అప్పుతేవలసి వచ్చేది. ఆ విషయాలన్నీ స్వయంగా చూసేవాడు భాస్కరం.

"ఏమిటో వీళ్ళ చదువులు ... ఉన్న ఆస్తంతా వీళ్ల చదువులకే అయ్యేలాఉంది." అని మాధవరావంటె చిన్నగా మందలించేవాడు భాస్కరం.

"నాన్నగారూ ... తమ్ముళ్లకు పెద్ద పెద్ద ఉద్యోగాలొస్తాయి. అప్పుడు వాళ్ళ సంపాదించింది మనది కాదా" అని చెప్పి డబ్బు కావాలంటూ రామారావు, మధుల ఉత్తరాలు వచ్చిన మర్నాడే ఎక్కడో దగ్గర తెచ్చి ఎమ్. ఓ. చేసేవాడు భాస్కరం.

రామారావు, మధుల చదువులు పూర్తవడం, వెంటనే ఉద్యోగాలు రావడం జరిగాయి. రామారావుకు హైదరాబాదులోని పెద్ద కంపెనీలో ఇంజనీయరు, మధుకు లెక్చరరుగా ఉద్యోగాలొచ్చాయి.

కొడుకులని చూసి పొంగిపోయారు మాధవరావు, మాణిక్యం.

ముగ్గురు కొడుకులకూ పెళ్లిళ్లయ్యాయి.

భాస్కరం, అతని భార్య మాధవరావును, మాణిక్యంలను కంటికి రెప్పలా చూసుకుంటున్నారు ఎక్కడో దూరంగాఉన్న రామారావు, మధు సంవత్సరానికొకసారి వచ్చి వెళ్లిపోతారు. నాల్రోజులు వాళ్లకు ఉండామని ఉన్నా నగర జీవితానికి అలవాటుపడ్డ కోడళ్ళు మాత్రం వచ్చిన రోజునే తిరుగుప్రయాణానికి ముహూర్తం పెట్టేసేవారు.

ఆ రోజు మాధవరావుకు పొలం నుండి వస్తుంటె గుండెపోటు వచ్చింది. అక్కడ నుండి మొదలైంది అతని ఆరోగ్యం క్షీణించడం. చాలా జాగ్రత్తగ ఉండమని డాక్టర్లు చెప్పడంతో పొలానికి వెళ్లవద్దని చెప్పి పనులన్నీ చెయ్యడం ప్రారంభించాడు భాస్కరం.

'నాన్నగారి ఆరోగ్యం బాగాలేదు. ఒకసారి వచ్చి వెళ్లండ'ని భాస్కరం ఎన్ని ఉత్తరాలు వేసినా 'సెలవులు లేవు తర్వాత వస్తామ'ని తిరుగు సమాధానాలొచ్చేవి.


ఒకరోజు రామారావు 'ఇక్కడ ఇల్లు కొనాలనుకుంటున్నాము. ఆఫీసు కొంత లోను ఇస్తుంది. ఇంకా డబ్బు చాలా అవసరమవుతుంది. నా వాటా పొలం అమ్మి డబ్బు ఇప్పేర్పాట్లు చెయ్యండి" అని లెటరు వ్రాసేడు.

అంత డైరక్టుగా మధు అడగకపోయినా అన్నయ్యకు డబ్బు అవసరముందట కదా ... ఆస్తి విషయంలో మీరాలోచించండని వ్రాసేడు.

కొడుకులిద్దరి ఉత్తరాలవి ....

ఆస్తులు పంచమని ...

ఆ ఉత్తరాలు చదివిన మాధవరావు



పెంపుడు కొడుకు

మాట్లాడలేదు కానీ మాణిక్యం మాత్రం విరిగిపడింది.

"పిళ్ళ చదువులకు ఉన్న పొలంలో సగం అమ్మేసాం. ఆ మాత్రం విశ్వాసం లేకుండా ఉన్న ఆస్తిని కూడా వాటాలు వెయ్యండని ఉత్తరాలు విలా రాయగలిగారు. వీళ్ళు ఎందుకిలా తయారయ్యారు."

మాధవరావు మాణిక్యంను వారించాడు.

"మాణిక్యం ... వాళ్ళు అడగడంలో తప్పేమీలేదు. ఈ ఆస్తి ఎప్పటికైనా పిల్లలకు చెందవలసిందే కదా ... ఆఖరున మనకు మనముగా వాళ్ళకు ఇవ్వాలనుకున్నాం. కానీ వాళ్ళు ఇప్పుడే అడుగుతున్నారు అంతే తేడా."

కొడుకులకు ఉత్తరాలు వ్రాసేడు రండని.

ఆ రాత్రే మళ్ళీ గుండెనొప్పి వచ్చింది మాధవరావుకు.

మరోసారి రాకుండా జాగ్రత్తపడమని డాక్టరు చెప్పడంతో భయం పట్టుకుంది భాస్కరం, మాణిక్యంలకు

ఉత్తరం అందిన మూడో రోజునే వచ్చారిద్దరూ

"రామారావ్ ... ఆస్తి పంచడం మీ అందరికీ ఇష్టమైతే నేను అడ్డు చెప్పను. రేపో, ఎల్లుండో నా దారి నేను చూసుకుంటాను. అప్పుడైనా ఇవ్వవలసిందే కదా... మీ అవసరాలు మీకుంటాయి. అందుకే మీ కోరిక నే నెందుకు కాదంటాను. ఆస్తి ఎంతో మీకు తెలుసు మీ చదువులకు ఎంత అమ్మేనో మాత్రం మీకు తెలియదు. అది నేను చెప్పను. ఎందుకంటె మిమ్మల్ని చదివించడం తండ్రిగా నా బాధ్యత. మిగిలిన ఆస్తిని ముగ్గురికి సమానంగా పంచుతాను" అని వివరించాడు మాధవరావు

అప్పుడే భాస్కరం గురించి అన్నాడు రామారావు.

"పెంపుడు కొడుక్కి కూడా సొంత కొడుకులతో సమానంగా ఆస్తి ఇవ్వాలా" అని.

చివుక్కుమంది మాధవరావు మనస్సు.

అక్కడే భాస్కరం ఆ మాటకు తల వంచుకుని బయటకు వెళ్ళిపోయాడు. ఇన్ని సంవత్సరాలు వాళ్ళ ప్రేమ, ఆప్యాయతలను అందుకున్నాడు గానీ తను పెంపుడు కొడుకనే భావం కలగనీయలేదు. ఈ రోజు రామారావు

తేడా

అన్నీ వున్నవాడు
జీవితాన్ని
టెక్నికలర్
స్టీరియో సౌండ్‌తో
చూస్తే
సామాన్యుడు
ఆ సారాన్నే
బ్లాక్ అండ్ వైట్‌లో
చూస్తాడు.

— తిరునగరి వెంకట నారాయణమూర్తి

ఆ మాట అనగానే హృదయమంతా ఆవేదనతో నిండిపోయింది భాస్కరంకు.

భాస్కరం కన్నీటి చుక్కలు మాధవరావు కంటనుండి తప్పించుకోలేక పోయాయి

అలా బయటకు వెళ్ళిన భాస్కరంను చూసిన మాధవరావుకు మరి మాటలు రాలేదు.

భర్త పడుతున్న మానసిక వ్యథను అర్థంచేసుకున్న మాణిక్యం కొడుకుల మీదకు విరుచుకుపడింది.

"ఒరేయ్ . భాస్కరం పెంపుడు కొడుక్కే కాదనం. కానీ వాడు మనకెంతో సేవలు చేస్తున్నాడురా. చదువులకోసం, ఉద్యోగాల కోసం మీరు దూరంగా వెళి పోతే నన్ను, మీ నాన్నగారిని, కంటికి రెప్పలా చూసుకుంటూ ఈ ఇంటి బరువు బాధ్యతలను పైన వేసుకుని భరిస్తున్నాడురా మీరీనాడు గుర్తు చేసేవరకు మాకు భాస్కరం పెంపుడు కొడుకనే విషయం జ్ఞాపకం లేదు. మీరు ఒప్పుకోనంత మాత్రాన ఆస్తిపై వాడికా హక్కు లేదని ఎవరు చెప్పగలరు."

బయట నిలబడి అంతా వింటున్న భాస్కరం తల్లి మాటలకు లోపలకు వచ్చాడు.

"నాన్నగారూ ... తమ్ముడు చెప్పిందే న్యాయం. అమ్మ, మీరు చెప్పినంత మాత్రాన చట్టం ఒప్పుకుంటుందా ... మీ దృష్టిలో మీకు ముగ్గురు కొడుకులు. కానీ బయట వాళ్ళకు, చట్టానికి ఋజువులు ప్రకారం తెలిసింది మీకు ఇద్దరే కొడుకులని ఆస్తిపై నా కెటువంటి హక్కులేదు. తమ్ముళ్ళిద్దరికీ

(60వ పేజి చూడండి)

వారఫలం

18-3-1983 శుక్రవారం మొదలు
24-3-1983 గురువారం వరకు

♈ మేషం బంధువులతో మనస్పర్థలు రాగలవేమో చూచుకోండి. అధికారుల ఆదరణ సంపాదింప గలరు. వస్తు సేకరణకు, నూతన మిత్రులను సంప్రదించుటకు అవకాశం గలదు స్త్రీలకు: నూతన విషయాలు తెలిసికో గలరు, ధనాదాయ మున్నది

♉ వృషభం. చుట్టు ప్రక్కల వారితో గొడవలు రాగలవు, జాగ్రత్త! వ్యాపారంలో ఏ విధమయిన యిబ్బంది కలుగదు. ఉద్యోగంలో సదవకాశాలు లభించ నున్నాయి వృత్తిలో ఆధిక్యత చేకూరుతుంది స్త్రీలకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలవంతం కాగలవు నూతనాంశాలు గ్రహింప గలరు.

♊ మిధునం. వివాహ యోగ్యత గల ఆడపిల్లలకు, మగవారికి శుభం జరిగే అవకాశం ఉన్నది చాలమందికి బంధువుల సంబంధాలు అనుకూలం కాగలవు అవసరాలకు ధనం చిక్కుతుంది. భూమి కొనుగోలు చేయ గలుగుట కొందర విషయంలో చెప్ప వచ్చు స్త్రీలకు. లలిత కళా ప్రావీణ్యత శోభిస్తుంది ఉద్యోగావకాశాలు కొందరకు లభిస్తాయి

♋ కర్కాటకం ధన లబ్ధికి అవకాశ మున్నది నూతన విషయాలు తెలిసికో గలరు నూతన మిత్రుల కలయిక చెప్ప దగిన వారం. అధికారులతో పరిచయం ఏర్పడుతుంది వ్యాపారంలో ప్రగతి సూచిత వారం నూతన విషయాలలో జోక్యం ఏర్పడు తుంది స్త్రీలకు కళా సాహిత్య రంగాలలో ప్రగతి కనిపిస్తుంది

♌ సింహం. 'ఆదాయ మున్నదిగదా!' అని అధిక వ్యయం చేయ బోతారు బంధు వర్గీయులు యింటికి రానున్నారు వారిని గూర్చిన వ్యయం కూడా చెప్ప దగిన అంశం పదిమందిలో ప్రతిష్ఠ హెచ్చుట కూడా చెప్పదగిన అంశం. స్త్రీలకు నగలు నాణ్యాలకు తగిన ఆదాయం, వృత్తి యందు పెంపు చెప్ప దగిన అంశాలు.

♍ కన్య. గృహ పెంపకం, విలువగల వస్తువులు సేకరించుట, ధనాదాయం, ఆనందం, సుఖ శాంతులు, వ్యాపారం మీదయితే అందు అభివృద్ధి చెప్ప దగిన విషయాలు స్త్రీలకు. ఆరోగ్య లోపం గలవారికి, ఆదాయం లోపించిన వారికి, పరుల చేతిన చిక్కిన ధనం రావటానికి అవకాశం గల వారం గ్రహించండి

♎ తుల వృత్తియందు అభివృద్ధి చప్ప దగిన వారం శరీరారోగ్యలోపం కూడా చెప్పదగియున్నది మీ మేలు కోరిన వారు, దూర ప్రాంతాలనుండి యింటికి రానున్నారు స్త్రీలకు మిత్రులతో బంధువులతో వివాదం ఏర్పడ గల అవకాశం ఉంటుంది విలువగల వస్తు సేకరణ గలదు

♏ వృశ్చికం పరిశ్రమించి వృత్తియందు గాని, ఉద్యోగ మందు గాని పేరు ప్రతిష్ఠలు సంపాదింప గలుగుతారు ప్రయాణ మూలకంగా అనుకూల దాయకమైన వ్యవహారం సాధించుకో గలుగుతారు స్త్రీలకు. ధనలబ్ధి, వృత్తి యందు పెంపు, క్రొత్త విషయాల్లో చొరవ గల వారం

♐ ధనుస్సు చాల కాలంగా ఒకానొక వ్యవహారం పరిష్కరింప బడలేదని మానసికంగా బాధ పడుతారు అలాంటి వ్యవహారం లో మీకు అనుకూలం అప్రయత్నంగా సమకూడే మార్గ మున్నది వస్తు వాహనములు సమకూర్చుకో గలుగుతారు. స్త్రీలకు. పదిమందిలో ప్రతిష్ఠ, పత్రికా రంగాన అభివృద్ధి చేకూరే అవకాశ మున్నది

♑ మకరం: వ్యాపార మూలకంగా గాని, వ్యవహార సంబంధంగా గాని, వృత్తి రీత్యా గాని, లలిత కళల వలన గాని ధనాదాయం గలదు గత కొన్ని వారాల కన్నా మేలుగా ఉంటుంది శుభ కార్యానుకూలతకు అవకాశం ఉన్నది మిత్రుల మూలాన అభివృద్ధికరము స్త్రీలకు మాటకు మన్నన, పదిమందిలో ప్రతిష్ఠ, అధికారుల మన్నన గలవారం

♒ కుంభం. స్థిర చరాస్తులు పెంపొంద నున్నవి మానసికవికాసం సంక్రమింప నున్నది పదిమందిలో మీకు పెద్ద పీట లభింప నున్నది కళా సాహితీ రంగంలో మీకు అప్రయత్నంగా మేలు చేకూరే అవకాశ మున్నది. పత్రికా గౌరవం సంభవం స్త్రీలకు. కొందరకు నూతనోద్యోగ ప్రాప్తి, కొందరకు శుభ ప్రస్తావనలలో జోక్యం కనిపిస్తుంది

♓ మీనం మీ వ్యాపారం బాగా విస్తరింప గలదు. మీ భాగస్వాములతో మైత్రి అధిక మవుతుంది రంగస్థల నటనానుభవం కళా ప్రీతి మూలాన మీ స్థితి పెరుగుతుంది. స్త్రీలకు. భూ సంపాదన, నూతనోద్యోగావకాశాలు, కొందరకు ఉద్యోగంలో 'ప్రమోషన్లు' చెప్ప దగిన అంశాలు, గ్రహించండి

— *విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి* ★

వ్యక్తిగతం



'షేర్‌గార్' అన్న రేసు గుర్రం ఒక మహమ్మదీయ తెగ మతాధిపతి ఆగాఖాన్‌ది. దీనిని 1981లో 35 మంది తలకి 457000 డాలరుల చొప్పున (అంటే సుమారు 41 లక్షల రూపాయల చొప్పున) వాటాలువేసి కొనుక్కున్నారుట ఆగాఖాన్‌కి 15 శాతం వాటా ఉందిట.

కొందరు దొంగలు ఈ గుర్రాన్ని దొంగిలించి డబ్బు ఇస్తే



గాని తిరిగి ఇవ్వమన్నారుట. చివరికి షేర్‌గార్‌కి దెబ్బ తగిలింది. రేసులకి ఇక పనికి రాదని దానిని కాల్చి చంపివేశారు




మోనికా వుల్ఫ్ - మాధియెస్ వయస్సు 41. ఆమె పశ్చిమ జర్మనీలోని పెద్ద ప్రభుత్వోద్యోగుల కార్మిక సంఘం ఒకదానికి అధ్యక్షురాలు జాతీయ స్థాయిమీద కార్మిక సంఘానికి అధ్యక్షత వహించిన మొదటి వనిత ఈమే ...



సోవియెట్ యూనియన్‌లో వనితల పరిస్థితి మెరుగు పడాలన్నందుకు శ్రీమతి తాత్యానా మామనోవాని ఆ దేశం ప్రభుత్వం వారు రెండు సంవత్సరాల కింద బహిష్కరించారు. "పార్టీలో 25 శాతం ఆడవారు ఉన్నారు. కాని వారికి ప్రాముఖ్యం లేదు. పొలిట్‌బ్యూరోలో వనితలే లేరు" అంటారు ఆమె. సోవియెట్ పురుషులు ఇంటి పని చెయ్యటం అనేది తక్కువ అని కూడా అంటారు శ్రీమతి తాత్యానా మామనోవా.

జీవిత సమరం

సీరియల్



యర్రగుంట్ల వరలక్ష్మిదేవి

(గత సంచిక తరువాయి)

ఆ రాత్రి ఎక్కడో తప్పత్రాగి తూగుతూ తూలుతూ ఇంటికి అర్ధరాత్రి చేరేడు మోహనరావు. తనని కొట్టేడని కినుకుతో ఏడుస్తూ వెనకింటి గదిలో పడుకుంది నీరజ తలుపు తట్టడం వినిపించినా కోపంతో వెళ్ళి తలుపు తీయలేదు. మోహనరావు తల్లే నిద్రలేచి తలుపుతీసి వచ్చింది కొడుకు త్రాగుతాడని ఆవిడకు తెల్సు ఏమీ అనలేదు

"ఏమైనా తింటావురా!" అని అడిగింది.

"నాకేమి వద్దు. నేను తినే వచ్చేను," అని గదిలోకి వెళ్ళేడు. అక్కడ మంచంమీద నీరజ కనిపించకపోయేసరికి అతడికి చిర్రెత్తింది

"అమ్మా! ఇలారా" అని గట్టిగ కేకవేసేడు

సుబ్బాయమ్మ కాస్త చికాకుపడుతూనే వచ్చింది— "ఏమయిందిరా?" అంటూ.

"అదేది?"

"నువ్వు కొట్టేవని రాత్రి భోజనం కూడా చేయకుండా ఏడుస్తూ వెనక గదిలో పడుకుంది?"

"దాన్ని పిలు"

"ఒరే— నీకు ఒంటిమీద అంత తెలివి లేదు గట్టిగా అరుస్తున్నావు ఇప్పుడు దాన్ని పిలిచి దాంతో గొడవపెట్టుకుని అరిచేవంటే ఇరుగుపొరుగు లేచి వస్తారు. అర్ధరాత్రి రభస ఎందుకుగాని పడుక్కో రేపే నేను దానికి నచ్చచెప్తాను— అట్లాంటివి పట్టించుకోవద్దని."

"ఏమిటి! నేను కోపం తెచ్చుకుని ఒక చిన్న లెంపకాయ కొడితే అది ఏడవాలా? అలిగి వేరే పడుకోవాలా? ఎంత బ్రతిరుగుడు"

"నాయనా! నా మాట విను గట్టిగ మాట్లాడకు, పోయి పడుకో"

మోహనరావు గొణుక్కుంటూనే వెళ్ళి బట్టలు మార్చుకోకుండానే అలా మంచంమీద వాలిపోయేడు మంచి నిషాలో ఉన్నాడేమో వెంటనే నిద్రలోకి జారుకున్నాడు ఆ తల్లి నిట్టూర్పు విడిచి గదిలో లైటు ఆర్పి వెళ్ళి వెనుక గదిలో నీరజకు కాస్త దూరంలో మరో మంచంపై పడుక్కుంది నీరజకు ఈ తతంగమంత తెలిసినా నిద్ర పోతున్నట్లు నటించి ఊరుకుంది

నీరజకు ఏదో భయం ఆవరించింది, వ్యవహారం శృతిమించి రాగాన పడుతూందని సుబ్బాయమ్మకు మనస్సులో ఆందోళన కల్గజొచ్చింది కథ మొదటి కొస్తూందని అంతలోనే ఆమె స్వాభావిక కాఠిన్యం ఆమెను ఆవహించింది ఆమెకు కొడుకుమీద మళ్ళీ మమకారం హెచ్చింది వాడి ఆనందమే తన ఆనందమనుకుంది ఆమెకు మూడు సంవత్సరాల క్రితం జరిగిన కొన్ని సంఘటనలు జ్ఞప్తికి వచ్చేయి అప్పుడు ఆ విషమ పరిస్థితికి బాధ్యత పూర్తిగ తనదే అని తనకీ తెల్సు ఆ సందర్భంలో తన వ్యామోహంకూడ ఆమెకు జ్ఞప్తికివచ్చి నిట్టూర్చింది

అత్తగారు అలా నిట్టూర్పు విడుస్తుండడం వినిపించి నీరజ మరింత చలించిపోయింది ఆదేదో తనకు నిర్దుష్టంగ తెలియకపోయినా వచ్చేవి గడ్డు రోజులన్న భయం మెల్లగ ఆమెను ఆవరించింది నీరజ కూడ తన చిన్ననాటి రోజు, తల్లి, తండ్రి, అన్నతో గడిపిన ఆనందమైన రోజులు తల్చుకుంటూ అలా నిద్రలోకి జారిపోయింది

ఆనందానికైనా, ఆరాటానికైన ఒక ముగింపు కల్గించి తాత్కాలిక శాంతిని చేకూర్చేది నిద్రే మానవుడు ఆ నిద్రకు ఎంతో కృతజ్ఞుడు.

ఆ మరునాడు మోహనరావు నవ్వుతునే నీరజను పల్కరించేడు. నీరజ ముభావంగ జవాబిచ్చింది ఆనాడు ఏదో పండగని బ్యాంకి శలవు. మోహనరావ్ రోజంతా బుద్ధిగా ఇంట్లో ఉన్నాడు వేళకు భోజనం చేసేడు కానాలని నీరజను మాటిమాటికి మాట[illegible]కేడు

"ఏమిటోయి మరీ మరీ అంత బాధపడి పోతున్నావు — ఏదో కోపం మీద అలా జరిగిపోయింది మనం భార్య భర్తలం నుర్చిపోకు సంసారంలో ఆపాటి ఒడిదొడుకులు వస్తుంటాయి మర్చిపోతుండాలి మన కాపురం సాగిపోవాలంటే," అని మోహనరావు తనని సమాధాన పరుస్తుంటే నీరజ ఒళ్ళు కంపరమెత్తేది

చేసే పాడుపనులు చేసేస్తు, నాయనమ్మలా ఈ కబుర్లేమిటి అనుకుంది కాని మళ్ళీ ఏదో అనుమానం వెన్ను తట్టేది తల్లీ, కొడుకు మధ్య మధ్యన ఏవో మంతనాలు చేస్తుండేవారు పెద్ద గదిలో

అత్తగారు అరటికాయ బజ్జీలు చేసి మధ్యాహ్నం పెట్టింది తనకు ఇష్టం లేకపోయిన అత్తగారి బలవంతంపై నాలుగు ముక్కల్ని నోట్లో వేసుకుంది టీను అయేక మోహనరావు మళ్ళీ డబ్బు ప్రస్తావన తెచ్చేడు

"నీరజ! నాకు అర్జెంటుగ ఓ నాలుగు వేలు కావాలి నువ్వెలాగైన సహాయం చేయాలి"

"నేనా?" చాల ఆశ్చర్యపోయింది నీరజ

"అవును నువ్వే"

"నేను చెప్పేను కదండి మా అన్నయ్య నాకు డబ్బు పంపడని"

"మీ అన్నయ్య సంగతి వదిలేయి — నువ్వే నాకియ్యి"

ముందు నీరజ చాల భయపడి పోయింది— తన ఎయిర్‌బాగ్ అడుగున దాచిన వెయ్యి రూపాయల సంగతి తన భర్తకు తెల్సిపోయిందేమోనని కాని అలా తెలియడానికి వీల్లేదు భర్త నిజస్వరూపం తెలిసిననాడే నీరజ ఎయిర్‌బాగు అడుగున ఆ నోట్లను పరచి దానిమీద దళసరి గుడ్డను వేసి కుట్టేసింది బ్యాగు బోర్లించిన ఏమీ తెలియదు ఆ వెయ్యి రూపాయలే తన జీవితానికి రక్షణని తన భర్త వ్యసనపరుడని తెల్సిన రోజునే తెల్సుకుంది నీరజ

"నా దగ్గర ఓ ముప్పై రూపాయల వరకు మాత్రమే ఉన్నాయి అంతకు మించిలేవు" —

చిరునవ్వుతో తల్లిని, భార్యను చూసేడు మోహనరావు ఆ తల్లికి అంతా అయోమయంగా వుంది చటుక్కున నీరజ గ్రహించింది. భయంతో వణకజొచ్చింది. పైట నిండుగ కప్పుకోబోయింది.

"నీరజ! అదే నా ఉద్దేశం నీ మెడలో నున్న ఆ గొలుసు నాకిస్తే నేను దాన్ని తనఖా పెట్టి బ్యాంకునుండి డబ్బు తీసుకుంటాను నాలుగువేలు ఆ గొలుసుమీద రాకపోవచ్చు వో మూడువేలువచ్చిన గండం గడిచినట్లే"

జరిగిన కథ — 5 : నీరజ తండ్రి పురుషోత్తం. తల్లి పాము కాటుకు గురై మరణిస్తుంది నీరజ ఇంటర్ వరకు చదివి ఆపైన స్తోమత లేక ఆపేసింది. వున్న ఒక్క అన్నా మిలటరీలో చేరిపోతాడు. తండ్రి చేస్తున్న స్కూలు టీచరు ఉద్యోగంలోంచి రిటైరవుతాడు నీరజకు వచ్చిన సంబంధాల్లో తండ్రికి నచ్చక కొన్ని జాతకాలుకలవక ఒకటి తప్పిపోతాయి చివరకి దూరపుబంధువొకాయన సహాయంతో ఓ రెండో పెళ్లివాడితో నీరజ పెళ్లి చేయటానికి నిశ్చయించుకొంటాడు ఆమె తండ్రి నీరజ పెళ్లి మోహన్‌రావ్‌తో జరిగిపోతుంది ఆ తర్వాత ఆమె తండ్రి మరణిస్తాడు ఎంతో ఉత్తముడు అనుకొన్న తన భర్తకు లేని వ్యసనమంటూ లేదని, తన అత్త ఆడేదంతా నాటకమని తెలుసుకొంటుంది నీరజ. గతంలోంచి భవిష్యత్తులోకి వస్తే నీరజ ఓ హాస్పటల్‌లో నర్సు అదే హాస్పటల్‌లో పనిచేస్తున్న డాక్టర్ కృష్ణ నీరజ గతం ఏమైనప్పటికీ ఆమెను పెండ్లి చేసుకొంటానని చెప్తాడు ఫైర్ ఆక్సిడెంట్‌లో వళ్ళు కాలి ఆ హాస్పటల్‌లో జేరిన వసుమతినుంచి సమాచారం సేకరించటానికి నిర్ణయించుకొంటుంది నీరజ మళ్లీ నీరజ గతంలోకి వెళ్తుంది తన దగ్గర డబ్బు ఏమీ లేదని, తన అన్న తనకు ఇవ్వడని నిర్మొహమాటంగా చెప్పిన నీరజను కొడతాడు ఆమె భర్త

"నన్ను క్షమించండి నేను ఆ గొలుసును ఇవ్వలేను అది మా అమ్మ ది. మాఅమ్మ చని పోతున్నప్పుడు తన మెడలోంచి తీసి నామెడలో వేసి పోయింది దానివిలువ మూడువేలు మీకు, కాని నాకది అమూల్యమైనది"

"ఆ గొలుసును నేను అమ్మేయడం లేదుగ బ్యాంకులో తనఖాపెట్టి నా ఇబ్బందులను తొలగించు కుంటాను మళ్ళీ నా జీ పి ఎఫ్ లోను రాగానే తనఖా విడిపించి నీ గొలుసును నీకిచ్చేస్తాను మహా అయితే నాలుగునెలలు పట్టవచ్చు"

"నేను ఇవ్వను మీరు ఆ నాలుగునెలలు ఆగి మీ లోనువస్తే సర్దుకోండి," అని ఆ గదిలోంచి లేచి వెళ్ళడానికి రెండు అడుగులువేసింది

నీరజకు తెల్సు ఆ గొల్సు తన మెడనుండి లేచిపోతే మరి తిరిగిరాదని. మోహనరావు మెల్లగ మాట్లాడుతున్నవాడు ఒక్కసారి హుంకరించి మంచంమీంచి ఒకగెంతుగెంతి నీరజచేతిని పట్టు కున్నాడు గట్టిగ.

"నీరజ, ఆ గొలుసు ఇలా ఇయ్యి"

"నేను ఇవ్వను చచ్చినా ఇవ్వను"

"కరక్టు ! నాకివ్వకపోతే నిజంగ నువ్వు చస్తావు"

చటుక్కున ఎడంచేత్తో నీరజ జుత్తు పట్టు కుని కుడిచేత్తో ఛెళ్ళున చెంపల్ని ఇటు, అటు కొట్టేడు. నీరజ బాధతో గింజుకుంది మోహనరావు వాలకరినంగ చూస్తూ వదిలిపెట్టకుండ బాద నారంభించేడు అలా కొట్టడంలో అతడికి ఎంతో ఆనందం కల్గినట్లుంది. ఆ పెదవులపై వో క్రూరపు నవ్వొకటి వెలసింది.


సుబ్బాయమ్మ కండ్లు ఉద్రేకంతో మెరు స్తున్నాయి కూర్చున్నచోటనుండి కదలలేదు. ఎందుకురా అలా ఎద్దును బాదినట్లు బాదుతున్నావు అని అడగలేదు. పోని మరి కొట్టవద్దు అని కూడ అనలేదు ఆ దుర్మార్గంలో తనకేదో అనిర్వచనీయ మైన ఉల్లాసం కల్గినట్లు భావన కల్గింది


నీరజ మరి భరించలేక తెలివితప్పి ఒరిగి పోయింది. మోహనరావు ఆ మెడలోని గొలుసును తీసుకుని సన్నగా ఈలవేసుకుంటు వీధిలోకిపోయేడు

౯

నీరజ తరువాత రెండురోజులు ఏకధాటిగ ఏడ్చింది ఇంట్లో ఎవరితోను మాట్లాడలేదు ఆఖరికి పనిమనిషితో కూడ ఆ ఉబ్బిన చెంపల్ని వాడిపోయిన ముఖాన్ని చూసి పనిమనిషి అప్పాయమ్మ 'అయ్యో పాపం!' అనుకుంది నీరజను ఓదార్చ డానికి మోహనరావుగాని, సుబ్బయమ్మగాని ఏమి ప్రయత్నించలేదు నీరజ ఉనికినే వాళ్ళు పట్టించుకో లేదు ఆనాటినుండి నీరజ వెనుకింటి గదిలోనే పడుక్కోడం మొదలెట్టింది అదేమోగాని అత్తగారు తన మంచాన్ని ఆ వెనుకింటికి ముందున్న వసారాలో వేసుకుని పడుక్కునేది

రెండేసి రోజులకోసారి మోహనరావు తప్పత్రాగి ఇంటికొచ్చేవాడు శనివారాలు వస్తే ఆ రాత్రి కాకినాడలో గడిపి ఆదివారం రాత్రికి ఎప్పుడో వచ్చి పడుక్కునేవాడు ఏం చేసినా ఏమి జంకు లేకుండ చేసేవాడు అటు తల్లికిగాని, ఇటు భార్యకుగాని ఏమి గౌరవం యిచ్చేవాడు కాదు. ఆ తల్లి నిట్టూర్పు విడచి ఊరుకునేదిగాని ఏమి అడ్డు చెప్పేదికాదు నీరజ అనుకునేది — "ఆ తల్లి ఇటువంటిదే అయ్యుండాలి ఆ కొడుక్కు ఆ తల్లి దుష్ప్రవర్తన తెల్సుండాలి అందుకే ఆ అలుసు తీసుకునే అతడు తల్లికి భయపడటంలేదు, తల్లిని గౌరవించడంలేదు కాని వింతేమిటోగాని ఆ తల్లికి, ఆ కొడుక్కి ఒకరి మీద ఒకరికి ఎంతో అనురాగం, ఎంతో అనుబంధం తన దుశ్చర్యలని ఆ తల్లికి చెప్తాడు ఆవిడ





ముందర అలా ప్రవర్తిస్తాడు ఆవిడ మనస్తత్వమేమిటోగాని అతడి నీచ చర్యలు ఆవిడకు ఆనందం కల్గిస్తాయి. ఆవిడ మనోభావానికి అతడు రూప కల్పన చేస్తున్నట్టుంటుంది

పరిస్థితులు ఇలా ఉండగ ఆ ఇంటికి సుబ్బాయమ్మ దూరపు బంధువు ఒకడు వచ్చేడు సుమారు సుబ్బాయమ్మ వయసే ఉంటుంది, లేకపోతే ఒకటి రెండు సంవత్సరాలు వయస్సు ఎక్కువ ఉండొచ్చు అతడి గుబురు మీసాలు కాస్త పండినవి గాని కండ్ల మెరుపు, ఆ చూపులో చురుకుదనం పోలేదు ఆవిడ అతడ్ని మామయ్య అని పల్కరించింది నవ్వుతో అతడు ఆవిడను సుబ్బులు అని పిల్చేవాడు

''ఏం సుబ్బులు ! కులాసాగా ఉన్నావా ?''

''ఆ — నీ దయవల్ల ''

''నా దయమీద ఇంకా నీకు నమ్మకం ఉందేమిటి ?''

సుబ్బాయమ్మ పద్దెనిమిదేళ్ళ పడుచులా ముసి ముసి నవ్వులు వెదజల్లింది

''అబ్బాయి బ్యాంకుకి వెళ్ళాడా ? కులాసాగా ఉన్నాడా ?''

''ఆ — బాగానే ఉన్నాడు.''

ఇంతలో నీరజ పెరటిలోంచి వచ్చి గదిలోకి పోతుంటే ఆ దూరపు బంధువు చూసేడు చాల ఆశ్చర్యంతో, కుతూహలంతో చూసేడు కాస్సేపు మాట్లాడలేదు నీరజ గదిలోంచి తిరిగివచ్చి వెనుక ఇంటిలోనికి పోగానే గొంతు కాస్త తగ్గించి సుబ్బాయమ్మను నిశితంగ చూస్తూ — ''ఎవరా అమ్మాయి ?''

''ఎవరో అయితే మా ఇంట్లో ఎందుకు ఉంటుంది ? మా కోడలే ''

''ఓ ! అయితే అబ్బాయికి మళ్ళీ పెండ్లి చేసేవన్నమాట ''

''ఏం చెయ్యకూడదా ? అబ్బాయికేమి అంత వయస్సు మీరిపోలేదు కదా ? మామయ్యా ! ఈ వయస్సులో నీకు ఆ బుద్ధిపోలేదు కదా ! అబ్బాయికి మరి ఆడతోడు వద్దా !''

నీరజ కుతూహలంతో వెనుకింటిలోంచి ఆ మాటల్ని వింటూంది.

''సుబ్బులూ ! ఆడతోడు వద్దనలేదుకానీ పెండ్లాము అవసరముందా అని నా ఉద్దేశం ''

జీవిత సమరం

''మామయ్యా ! ఏమిటి వింతగా మాట్లాడుతున్నావు ''

''వింతేమిలేదు మొదటి భార్య నూతిలో పడి చచ్చిపోయేక ఎంత రభస జరిగిందో నీకు తెలియంది కాదు ? నిడదవోలు నుండి మీరు మకాం మార్చేరుగ ''

''లోకులకేమి కాకులు లాంటివారు అది కాలు జారి నూతిలో పడి చస్తే మేమే తోసేసేము అనడం కారుకూత కాకపోతే మరేమిటి ?''

సుబ్బాయమ్మ కాస్త తీక్షణంగానే ప్రశ్నించింది

''నేను ఏమీ అనడంలేదు నా ఉద్దేశం అడిగితే ఆ పిల్ల ఆ నూతిలో పడి అలా ఆత్మహత్య చేసుకుందని అంటాను ''

''అలా నువ్వు అనుకున్నేందుకు ఆధారమేమిటి ?''

''నువ్వు, నీ కొడుకు ఆ పిల్లను ఆదరించిన తీరే ఆ పిల్ల తల్లితండ్రులు నాతో యెన్నో విషయాలు చెప్పుకుని యేడ్చారు ''

''ఏడుస్తారు దౌర్భాగ్యులు—ఎందుకు ఏడవరు? మమ్మల్ని నలుగురిలో అవమానాలు పాలు చేస్తే వాళ్ళకు ఒరిగేదేమిటో ?''

''ఏదో కడుపుకోత భరించలేక ''

''కడుపుకోత కాదు — కసుపు మంట ''

కొత్త టెలిఫోను !

పశ్చిమ జర్మనీలో ఏఇజి టెలిఫెంకెన్ కంపెనీవారు కొత్త టెలిఫోన్ రిసీవరును తయారుచేశారు ఇది ఒక చిన్న సిగరెట్ పెట్టె సైజులో ఉంటుంది టెలిఫోన్ల ద్వారా ఎక్కడ నుంచైనా దీనినుపయోగించే వ్యక్తికి సందేశాలు పంపవచ్చు. సందేశాన్నందుకుని అవతలి వ్యక్తిని సంప్రతించటానికి ఇది అవకాశం కల్పిస్తుంది ప్రతి రిసీవరుకు ఒక నెంబరు ఉంటుంది ఈ నెంబరును టెలిఫోన్లో డయల్ చేయవచ్చు దీని ద్వారా అవతలి వ్యక్తితో సంభాషణలు జరపటానికి మాత్రం వీలుండదు

''ఏదో ఒకటిలే — సుబ్బులు! ఈ అమ్మాయిదే ఊరు ?''

''రాజమండ్రి దగ్గరున్న వెదురుపాడు అనే చిన్న గ్రామం ప్రస్తుతం తల్లి, తండ్రి లేరు తండ్రిపోయి సంవత్సరం లోపునే అమ్మాయి మంచి పిల్ల నాకెంతో నచ్చింది ''

''నీ సంగతి సరే — ప్రేమించే హృదయం నీది,'' నవ్వుతూ అన్నాడు

''పో మామయ్య — ఇంత వయస్సు వచ్చిన నీకీ మాటలు పోలేదు ''

''నా వయస్సును చూచి అనలేదు — నీ వయస్సునుబట్టి ''

''పో మామయ్య—నువ్వు నీ మాటలు నేనూ పెద్దదాన్ని అయేనుగ ''

''అదే నేననేది ''

ఇద్దరు సరసంగ, ఆ మాటల్ని సల్లాపంగ తీసుకుని నవ్వుకున్నారు.

''అబ్బాయి — నీ కోడలు సఖ్యంగ ఉన్నారా?''

''ఎంతమాట — వాళ్ళిద్దరు చిలకా గోరింక లంటే నమ్ము ''

''అయితే ఆ అమ్మాయి అదృష్టవంతురాలే నాలుగుకాలాలు సౌఖ్యంగ కాపురం చేస్తుంది ''

''మామయ్య ! వడ్డిద్దునా— భోజనానికిలే ''

అంటూ తనూ లేచింది ఆ బంధువు లేచి — ''సుబ్బులూ ! నేనేమైన అంటే బాధపడకు నీ కుటుంబంమీద నాకున్న అభిమానమే దానికి కారణం నీకు తెలియనిదేముందిలే ఒక్కమాట నేనాలి — నువ్వుగాని, నీ కొడుకుగాని ఈ అమ్మాయిని బాధించకండి వాడికి మరోపెండ్లి అవసరం కల్గించకండి అప్పుడే నీతోపాటు నేను ఎంతగానో సంతోషిస్తాను ఎవరైన నీ గురించి చెడుగ మాట్లాడుకుంటే నా మనస్సులో ఎవరో ముల్లుతో గుచ్చినట్లవుతుంది— ఏం ?''

సుబ్బాయమ్మ కాస్సేపు మౌనంగా ఊరుకుని— ''అలాగే మామయ్య,'' అంది

నీరజ కొట్టుకొంటున్న గుండెలను చేతితో అదిమి పెరట్లోకి పరుగెత్తింది నీరజ నూతిగట్టు దగ్గర బట్టలు తడుపుకుంటుంటే ఆమెకు ఆరు నెలల్రితం జరిగిన ఓ విషయం జ్ఞాపకానికి వచ్చింది

ఆనాడు పెద్దగది సర్దుతూంది నీరజ గోడ బీరువాలో ఏవోకొన్ని పుస్తకాలుంటే వాటిని దులుపి

బీరువాలో తీరుగా సర్దుతూంది. ఒక పుస్తకం లోంచి ఒక కార్డుసైజు ఫోటో రాలింది. ఆ ఫోటోను తీసి నీరజ చూసింది. అందులో ఉన్నది వో అమ్మాయి. వయస్సు ఇరవై దాటుండొచ్చు పెద్ద చక్కనిది కాకపోయిన ముఖం తీరుగా ఉంది అంగ సౌష్టవం బాగానే ఉంది అలా ఆ ఫోటోను చూస్తుండగ మోహనరావు ఆ గదిలోకి వచ్చేడు

"ఏమండి ఈ ఫోటో ఎవరిదండి ? మీ అక్కయ్యదా ?"

"కాదు — నా మొదటి భార్యది నీకెక్కడ కనుపించింది ?"

"ఈ పుస్తకంలో ఉందండి — ఎప్పటి ఫోటోనో "

"పెండ్లి చూపుల ముందు నాకు వాళ్ళనాన్న గారు పంపేరు అది చూసేక ఆ పుస్తకంలో పెట్టి మరచిపోయేను "

"ఈ అమ్మాయి బాగుంది కదండి వాళ్ళదే ఊరు ? ఒంటిమీద నగలు బాగానేఉన్నాయి. కలవారి బిడ్డలా ఉంది "

"ఏం బాగులే వాళ్ళది విజయవాడ వాళ్ళ నాన్నకి బాగానే డబ్బుంది గాని ఏం లాభం ? బహు పిసినారి పండుక్కివెళ్తే హాఫ్‌హేండ్సు చొక్కా తొడుక్కుంటావా లేక ఫుల్‌హేండ్సు చొక్కానా అని అడిగేవాడు హాఫ్‌హేండ్సు అయితే ఓ అర మీటరు గుడ్డఖరీదు మిగులుతుందని రజని మరీ లోభి పుట్టింటినుండి డబ్బు తెచ్చుకునేది అవసరానికి అప్పుగానైన పదిరూపాయలు ఇవ్వడమంటే గింజుకునేది "

"ఆ ముఖం, ఆ చూపు చాల అమాయకంగ తోస్తున్నాయండి తెలీక మీతో అలా చేసుంటుంది. భార్యాభర్తల మధ్య అనురాగముండాలిగాని డబ్బులో ఏముందండి "

"ఆ విషయం దానికిగాని, దాని అబ్బకుగాని తెలిసిరాలేదు రజనికి ఆ విషయం బుర్రకెక్కేసరికి సమయం మించిపోయింది "

"అంటే ?"

"ఏముంది– కాలం తీరి చనిపోయింది "

"ఎలా చనిపోయిందండి? ఆరోగ్యంగ ఉన్నట్లుంది ఏ ఊరులో పోయింది "


"పైడాబే– ఎప్పుడూ దేనికోదానికి మూలుగుతుండేది ఆఖరికి నాలుగు రోజులు జ్వరం వచ్చి గుటుక్కుమంది అప్పుడు మేము విడదవోలులో ఉండేవాళ్ళం,"


ఆ సరికి అత్తగారుకూడ ఆ గదిలోకివచ్చింది కొడుకు, తల్లి చూపులు మార్చుకున్నారు.

"అవునే నీరజ– అదేదో బుర్రకి సంబంధించిన జ్వరమొచ్చి పాపం మూడు రోజులు బాధపడి చనిపోయింది. ఆ తల్లిదండ్రులు మా ఉత్తరం అందుకుని వచ్చేసరికి అంతా అయిపోయింది."

నీరజకు ఎందుకో ఆపుత్రాలు చనిపోయినట్లు అయి కండ్లనీరు చిమ్మింది ఎంత నిర్భాగ్యురాలు అనుకుంది వైవాహిక జీవితంలో మాధుర్యం పూర్తిగ చవిచూడక మునుపే పాపం ఈ భువిని విడిచి శాశ్వతంగా పోవల్సి వచ్చింది

"అత్తయ్యా! ఎన్నాళ్ళు కాపురం చేసింది?"





"ఎక్కడమ్మా ముచ్చటగ రెండు సంవత్సరాలు ముగియగానే ఆమె జీవితం ముగిసింది." అని అత్తగారు విచారంగ చెప్పింది.

నీరజ భర్తను ఎందుకో చూచింది మోహన రావు పెదవులపైన చిరునవ్వు చూచి విర్భాంత పోయింది నీరజ మనస్సులో ఏదో సందేహం మొల కెత్తింది.

"ఏమండి మీకు రజనంటే ప్రేమ ఉండేది కదూ ?"

"ఎందుకులేదు— రజని అంటే యెంతో ప్రేమ. అందుకే ఆమె చనిపోయిన తరువాత నాకు మళ్ళీ పెండ్లి చేసుకోవాలనే లేదు కాని మా అమ్మ, మా బంధువుల బలవంతం మీద పెళ్లి చేసుకున్నందుకు నేను ఇప్పుడు విచారించడం లేదు," అని చిరునవ్వుతో నీరజవైపు చూచేడు

ఆడ మనస్సు అతడి జవాబుతో తృప్తి చెందింది అప్పుడు కాని ఇప్పుడు ఆ విషయం తల్చుకుంటే నీరజకు శరీరం గగుర్పొడిచింది తల్లి, కొడుకు ఎంతటి అబద్ధమాడేరు ఆ అమ్మాయి నూతిలోపడి చనిపోతే జ్వరమొచ్చి చనిపోయిందని అబద్ధమాడేరు ఆ ఒచ్చిన బంధువు ఆ అమ్మాయి బలవంతాన చనిపోయిందని అంటున్నాడు అంటే అతడికి తెల్సు ఆవిడ, ఆ సుపుత్రుడు రాక్షసులని

ఆ పెద్దమనిషి చాల మంచివాడులా ఉన్నాడు తన గురించి తన తండ్రి మాట్లాడినట్లు మాట్లాడేడు అతడితో తన కష్టాలన్ని చెప్పకుంటే ఎంత బాగుండును తను ఈ పరిస్థితులలో ఏం చేయాలన్నది అతణ్నే అడిగి తెల్సుకుంటే ఎంత బాగుండును — గాని అతడ్ని విడిగ కల్సుకుని మాట్లాడం ఎలా సంభవం ?

అనుకోకుండ అట్లాంటి అవకాశం ఆ మధ్యాహ్నం కల్గింది అతడు భోజనం చేసి పడుకుని మధ్యాహ్నం మూడు గంటలకు లేచేడు కాఫీ, ఫలహారం అయేక గోదావరి నదిని చూస్తానన్నాడు ఆ సరికి పొరిగింటి కృష్ణదేవమ్మ వచ్చింది సుబ్బాయమ్మకి మంచి స్నేహితురాలు కృష్ణదేవమ్మ మరే రహస్యాలుంటాయో గాని ఇద్దరు కలుస్తే గంటల తరబడి మాట్లాడు కోగలరు

జీవిత సమరం

అందుకే ఆ వచ్చిన పెద్దమనిషికి గోదావరి చూపించి తీసుకుని రమ్మని కోడల్ని పురమాయిం చింది కొడుకు వచ్చేసరికి సంధ్యాకాలం కావచ్చు ఆ నదియొక్క వైభవం చూడడానికి మంచి వెల్తురు ఉన్నప్పుడే మంచిదని తోడుగ కోడల్ని వెళ్ళమంది

నీరజ మనస్సు ఉత్సాహంతో నిండిపోయింది ఇద్దరు ఇల్లు విడచి వెళ్ళేరు నదిని చేరుకుని ఎత్తైన స్థలం యెన్నుకుని నది ఒడ్డున కూర్చున్నారు

నీరజ ముందర ఆవలి ఒడ్డున ఉన్న గ్రామాల పేర్లు చెప్పింది మరి వచ్చిన అవకాశాన్ని వదులు కోడం యిష్టంలేక వెంటనే తన మనస్సులోని సందేహాన్ని వెలిబుచ్చనారంభించింది

మనదేశంలో మరమనుషుల తయారీ !

మన దేశంలోని ట్రక్కు తయారీ సంస్థ లలో అతి పెద్దదైన టాటా కంపెనీవారు మరమనుషుల తయారీ పట్ల ఆసక్తి కనబరు స్తున్నారు మరమనుషుల తయారీకి అవసర మైన సాంకేతిక విజ్ఞానం కోసం జపాను దేశాన్ని అభ్యర్థించారు వెల్డింగ్, పెయిం టింగ్, అసెంబ్లింగ్ కొరకు ఉపయోగపడే మరమనుషుల తయారీకి, వాటి కంట్రోలుకు అవసరమైన సాంకేతిక విజ్ఞానాన్ని పొందాలని ఆశిస్తున్నారు టాటా కంపెనీ వారు 1981 లో 40 వేల ట్రక్కులను తయారు చేశారు వీటి పేలోడ్ కెపాసిటీ 7.5 టన్నుల నుండి 13 టన్నుల వరకు ఉంది టాటా కంపెనీ వారు ప్రస్తుతం కొన్ని విభాగాల్లో మరమనుషులకు ఉపయోగిస్తున్నారు అయితే, అసెంబ్లింగ్, పెయింటింగ్, వెల్డింగ్ మరమనుషులను సమకూర్చుకో వలసి ఉన్నది

"బాబాయిగారు ! నాకో సలహా మీరివ్వాలి ఇస్తారా ?" అని ప్రాధేయపూర్వకంగా అడిగింది

"అమ్మా ! నువ్వు చక్కని పిల్లవు తెలివైన దానికి మల్లే నాకు తోస్తుంది నీకు ఇతరుల సలహా కావాలా ? ఇంతకీ అమ్మాయి నువ్వు నీ భర్తతో సౌఖ్యంగా ఉన్నావా ? ముందు అది చెప్పు ?"

"బాబాయిగారు ! నేను మిమ్మల్ని అడుగవల్సిన సలహానే అది నేను అతను సౌఖ్యంగా లేము "

"ఊహు ! నేననుకున్నట్లే అయింది కుక్కతోక వంకరగానే ఉందన్నమాట నా అవివేకం గాని అది తిన్ననవుతుందా ? చూడమ్మా నీ సంగతి వివరంగా చెప్పు అప్పుడే నువ్వడిగిన సలహాకి నేను జవాబు చెప్పగలను "

"బాబాయిగారు ! నా వివాహమై రెండు సంవత్సరాలు కాలేదు నేను ఎంతో అనురాగంతో, ఎన్నో ఆశయాలతో, ఎన్నో ఆశలతో అత్తవారి గడప తొక్కేను నా భర్త రూపాన్ని చూసేరుకదా అతన్ని నేను ఎంతగానో ప్రేమించేను ఎన్నో మధురమైన కలలు కన్నాను ఒక సంవత్సరం బాగానే ఆనందంగానే ఏ సంశయాలు, ఏ భయాలు లేకుండానే గడిచేయి తరువాతే నా దుర్దినాలు మొదలయ్యాయి "

"పాపం ! ఏమవ్వామ్మా నిన్ను ఆ దుర్మార్గులు ఏమైన హింసిస్తున్నారా ?"

"చెప్తా — ముందు నాకో విషయం చెప్పండి ఆ మొదటి భార్య ఏ విధంగ చనిపోయింది ?"

ఆ పెద్దమనిషి ఆలోచనలోపడ్డాడు కాస్సేపటికి తేరుకుని నీరజ ముఖంలోకి తీక్షణంగా చూసి —

"అమ్మాయి ! నేను సుబ్బాయమ్మగారి బంధువును సుబ్బాయమ్మన్న, ఆమె కుమారుడు మోహనరావన్న నా కెంతో అనురాగం అట్లాంటిది నువ్వు నన్ను ప్రశ్నలు వేసి నిజాన్ని తెల్సుకుందామని ప్రయత్నిస్తున్నావు కదా — నీకు నేను వాళ్ళ పక్షం మాట్లాడకుండా నిజాన్ని చెప్తానని ఎలా అను కుంటున్నావు ?"

"బాబాయిగారు! మీరు నా తండ్రిలాంటివారు మీరు ప్రొద్దున్న మా అత్తగారితో మాట్లాడు తుండడం నేను వంటింట్లో ఉండగా విన్నాను

మీరు చాల సహృదయులని మీ మాటలవల్ల నాకు తెల్సింది నా తండ్రి నాతో అబద్ధమెలా చెప్పరో మీరు అలానే చెప్పరని నా మనస్సు చెప్తుంది అందుకే దిక్కులేనిదాన్ని మీ సలహా కోరుతున్నాను ''

ఆ మాటలతో అతడు చాల చలించిపోయేడు ఆమె చేతిని స్పృశించి — ''అవునమ్మా నేను అన్యాయాన్ని సహించలేను అడుగు ఏమడిగిన నేను నిజాన్ని దాచకుండ చెప్తాను,'' అని ప్రేమతో అన్నాడు

నీరజకు కొండంత ధైర్యం వచ్చింది


''ఆరునెలల క్రిందట నేను ఆ మొదటి అమ్మాయి ఫోటో అతని పుస్తకంలో ఉంటే చూచేను ఆమె ఎలా చనిపోయిందీ అని అతణ్ణి అడిగేను అప్పుడే ఆ గదిలోకి మా అత్తగారు వచ్చేరు సెరిబ్రల్ ఫీవరు వచ్చి మూడురోజులు బాధపడి చనిపోయిందని ఆవిడ చెప్పేరు నా భర్త తలాడించేరు. మీరివాళ ఆమె నూతిలో పడి చనిపోయిందన్నారు వాళ్ళు ఆడిన ఈ అబద్ధపు మాటలు నా కిప్పుడెందుకో చాల భయాన్ని కల్గిస్తున్నాయి దయచేసి మీరు నిజం చెప్పండి ఆమె ఎలా చనిపోయింది ''

అతడు చేత్తో ముఖాన్ని ఓసారి రుద్దుకున్నాడు రుమాలు తీసి ముఖాన్ని తుడుచుకున్నాడు అప్పుడు చెప్పడం మొదలెట్టేడు

''చూడమ్మా నేను చెప్పే విషయాలను నీ మనస్సులోనే ఉంచుకుని జాగ్రత్తపడు వాళ్ళ ముందర బయట పడ్డావా నీకే ముప్పు ఆ మొదటి భార్య ఒక కలవారి బిడ్డే ఆమె ముచ్చటగా మూడే సంవత్సరాలు కాపురం చేయగల్గింది సంవత్సరం గడిచేక సాధింపులు మొదలెట్టిందిట నీ అత్తగారు తరువాత నీభర్త వ్యసనపరుడని ఆ అమ్మాయికి తెల్సిపోయిందిట అతడికి డబ్బు దాహం చాల ఎక్కువట దాంతో ఆ అమ్మాయిని పుట్టింటి నుండి డబ్బు తెమ్మని వేధించుకొని తినే వాడుట అక్కడికి ఇచ్చిన కట్నం పదిహేను వేలు కాక అడపతడప ఆ మామగారు ఓ నాలుగు వేలు వరకు సర్దేడట వాళ్ళకి మరో ముగ్గురు అమ్మాయిలున్నారు ఎంతకని డబ్బు పంపగలరు చెప్పు ఈ దుర్మార్గులు ఆ అమ్మాయిని బెదిరించి ఆ అమ్మాయి ఒంటిమీదున్న నగల్ని తీసుకుని తమ జల్సాలకు వాడుకున్నారు పాపం! అప్పటికి ఆ అమ్మాయి మంచిది కాబట్టి ఎలాగో సర్దుకుంది కాపురం నిలబెట్టుకుందికి కాని ఆ వ్యసనపరుడు ఇంటికే అమ్మాయిలను తెచ్చేవాడుట ఇంట్లోనే తాగేవాడుట దాంతో ఆ అమ్మాయి మరి తట్టుకోలేక గొడవ చేయడం మొదలెట్టిందట తల్లిదండ్రులకు రాసి, వాళ్ళను రప్పించి వాళ్ళ పరువు బజారున వేసిందట తల్లిదండ్రులు ఎలాగో సర్ది చెప్పిపోయేరు వాళ్ళువెళ్ళిన మూడునెలలకు ఆ అమ్మాయిని బలవంతంగా నూతిలోకి తోసేసారని ఆ అమ్మాయి తల్లి, తండ్రి నాతో చెప్పుకుని ఏడ్చేరు నా ఉద్దేశం ఆ అమ్మాయి కష్టాలుభరించలేక, పుట్టింటికి చేరడానికి మనసొప్పక, తను కనిన తియ్యటి కలలు దుస్వప్నాలు కాగా ఆ లేతగుండె పగిలి ఆత్మహత్య చేసుకుందని ''

ఆ సరికి నీరజ రెండు కన్నులు వర్షిస్తున్నాయి

వేమన పద్యాలు



''ఏమమ్మా! నీ కథ అలానే సాగుతూందా?''

''అవును బాబాయిగారు అతనికి అన్ని వ్యసనాలున్నాయి. నా గొలుసును తీసుకుని ఖర్చుచేసేరు నా దగ్గర అతను కట్టిన ఈ పుస్తెలు తప్ప మరేమిలేవు నా తల్లిదండ్రులు చనిపోయేరు నాకు మరే ఆస్తి లేదు వారి ఆగడాలు సహిస్తే నన్నేమి చేయరనుకుంటాను?''

''ఏమో వారు రాక్షసులు నువ్వు నీ జాగ్రత్తలో ఉండడం మంచిది వాళ్ళను ఎదిరించకు తెలివిగ తప్పుకో నీకు మరే ఆధారమైనా ఉంటే, దాన్ని ఆసరాగా తీసుకుని నీ ప్రాణానికే ముప్పని పరిస్థితులు చెప్తే పారిపో లేకపోతే నా యిద్రసు ఇస్తాను నా వద్దకు వచ్చేయి నా భార్య నిన్ను కన్న తల్లిలా చూసుకుంటుంది ''

నీరజ అతని చేతుల్ని అందుకుని కండ్లకు అద్దుకుంది

''బాబాయిగారు! నేను ఇప్పుడు ఏకాకిని కాను అవసరమొచ్చినప్పుడు మీ అండ చేరుతాను మీరే నాకు మార్గం చూపుదురుగాని,''

నీరజకు ఎంతో ధైర్యం కల్గింది చీకటి వ్యాపిస్తుంటే ఇద్దరు ఇంటికి వచ్చేరు

[ఇంకా వుంది]

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎ. వి. ఎమ్. — పాలకొండ

ఒక సైకిల్ షాపులో నాలుగు సంవత్సరాల మంచి పని నేర్చుకుంటున్నాను మా గురువుగారు రెండు సంవత్సరాలుగా నా మీద కోపంగా వున్నారు నేను వేరే షాపు పెట్టుకోవాలంటే ఇంటి దగ్గర యిప్పటి నుంచీ షాపెందుకు అంటున్నారు ?

★ పని నేర్పించే 'గురువులకి' కాస్తంత జెలసీ సహజంగానే వుంటుంది— తనని మించిన శిష్యుణ్ణి మెచ్చేవారుట— పూర్వపు గురువులు. కాని యిప్పటి వాళ్లలా కాదు. ఏ బ్యాంకులోనో అప్పు తీసుకొని స్వంత షాపు పెట్టుకొని — వృద్ధిలోకి వచ్చే ప్రయత్నం చేయుడం— ఉత్తమమైన పని.

శేఖర్ — ఉరవకొండ

అకస్మాత్తుగా దివాలా ఎత్తిన ఆసామికి బ్యాంకు కాషియర్ ఉద్యోగం వస్తే ఏం చేస్తాడండీ రామలక్ష్మిగారూ ?

★ ఇలా "అయితే గియితే అయితంపూడి ఉద్యోగం" సమస్యలు నా కాట్టే నచ్చవు ! కేషియర్‌గా వుండి దివాలా తీయిస్తే జైల్లో సుఖంగా వుంటాడు దివాలా తీసినవాడికి పిలిచి పిల్లనిస్తారటయ్యా ఎవరేనా ? !

ఎస్. ఎస్. ఎన్. — మునిపల్లి

అబ్బాయిలతో సమంగా చదువుకుంటున్నారు అమ్మాయిలు కాని మగపిల్లలు ఏం చేసినా ఏమీ అనరు కాని ఆడపిల్ల అయితే— తిడతారెందుకు ?

తల్లి తండ్రులే— అబ్బాయి— అమ్మాయిల మధ్య తేడాలు పెంచుతారు అది పోతేగాని ఆడపిల్లల పట్ల చిన్నచూపు తగ్గదు

కె. సి హెచ్. బి — పూళ్ల

"ఈ సమాజం పురుష పక్షపాతి" అని సమాజాన్నే నిందమోపడం సమంజసం కాదేమో ?

★ ఏం ? ఈ సమాజం పురుష పక్షపాతి కాదా ?! స్త్రీకో న్యాయం పురుషునికో న్యాయంగా లేదా ? స్త్రీని స్త్రీ అయినందుకే చిన్నచూపు చూడడం లేదా ?

వి. బి. ఆర్. — గుణుపల్లి

అక్కయ్యగారూ, ఎంత చదివినా బుర్ర కెక్కడంలేదు ఏ ఉపాయం చేస్తే ఎక్కుతుంది ?

★ ఉపాయాలు చిట్కాలు — చదువుకి దారి కాదు చదువుకి కుతూహలం ముఖ్యం క్యూరియాసిటీ ముఖ్యం అవి ప్రస్తుతం మనకున్న పాఠ్య గ్రంధాలలో మృగ్యం ! అదే మీ బుర్ర కెక్కకపోవడానికి కారణం మన ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేసి "సిలబసు ప్రక్షాళనం' చేయిస్తున్నారు కదా చూద్దాం చదువు రాకపోతే — ఏదైనా వృత్తి విద్య చేపట్టండి తప్పులేదు

జె. సి హెచ్. బి, హెచ్ — భిలాయ్

ప్రపంచంలో స్త్రీలు వున్నారు పురుషులు వున్నారు కాని కొందరు స్త్రీలు స్త్రీలకి చెందరు— కొందరు పురుషులు పురుషులకి చెందరు దీనికి కారణం

★ ప్రతి స్త్రీ — పురుషునిలోనూ కొన్ని యీ లక్షణాలా, ఆ లక్షణాలూ వుంటాయి అదీ సహజమే

వెంకట్ — ఉరవకొండ

మారే కాలాన్నిపట్టి విలువలు మారాలంటారా ?

★ మీరు మార్చక్కరలేదు అవే మారి పోతూవుంటాయి

ప్రేమ కీడును శంకిస్తుందటారెందుకు !?

★ అది ఆడవాళ్ల విషయంలో ! తాము ప్రేమించినవాడికి పెళ్లయిందో లేదో తెలియక — శంక

వి వి — తిరుకు

మీ సమాధానాలు చాలా బాగుంటాయి (కాయ్ అనుకోకండి) కాని ప్రేమ పేరెత్తితే అంత విముఖత లోకువ ఏమిటి మీకు ? పోనీ ప్రేమకు అర్హత వయస్సు చెప్తారా ?

★ నిజమైన ప్రేమ ప్రేమికులకీ వారి వారి తల్లి తండ్రులకీ తలనొప్పి గాని నాకేం తల నొప్పి ! నాకు ప్రేమంటే — విముఖతలేదు లోకువ లేదు — నా దృష్టిలో ప్రేమ — సమాజ సమస్య కాదు — కట్నంలాగ మరెందుకిలా ప్రేమించాం బాబోయ్ ఏం చేయను ? అని కోడై కూస్తారో — అది చూస్తేనే — లోకువ అందుకే కాస్త కీలెరిగి వాత పెడతాను — అర్థం చేసుకుంటారేమోనన్న ఆశతో అంతే ఇక ప్రేమకి వయస్సుతో పని లేదంటారు గాని బ్రతుక్కి వుంది కనుక — దానికి అన్వయించుకోవాలి మనం చదువు — ఉద్యోగం — రాబడి ప్రేమ — బాధ్యత — పెళ్ళి అదీ వరస అంతేగాని మూడోక్లాసమ్మాయి యింకో పదోక్లాసు పిల్లడిని ప్రేమించడం ప్రేమ ఎలా అవుతుంది ? ప్రేమ బాధ్యతలు పెంచుతుంది గాని తగ్గించదు.

ఎ. ఎస్. కె. — తిరుపతి

నేను అందరితో స్నేహంగా వుంటాను కాని అందరి స్నేహంలో దొరికే ఆనందం నాకు లభ్యం కావడం లేదు

★ ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును అన్నాడు కవి — అలాగే స్నేహం కూడా మీ రిజర్వేషన్లు మీరు పెట్టుకుని అవతలివాళ్ళు స్నేహం ఏదో కారణంగా చేస్తున్నారనుకుంటూ వుంటే ఎలా ? స్నేహం అంటే నా దృష్టిలో — భిన్నత్వంలో — ఏకత్వం వేర్వేరు ప్రవృత్తులుంటూ — ఏకీభవించ కల్గడం. లేదా గౌరవించకల్గడం అలాంటి స్నేహాల్లో ఆత్మలు తాకట్టు పెట్టేయడం జరగదు !


కె ఎస్. ఆర్. — గునుపల్లి

మనదేశ నాయకులు తెల్లని లాల్చీ పంచెలు కట్టుకొనుటకు గల కారణం ఏమిటి ?

★ బురద జల్లేవాడి పనిసులభం చేయడానికై వుంటుంది. ★



తొయ్యలి కట్టిన తొలిచీర



—కలువ కొలను సదానంద

ఏదో విశేషం వుంటేనే తప్ప, ఈడొచ్చిన కన్నెపిల్ల ఆ యిల్లూ ఈ యిల్లూ అదేపనిగా తిరగదు వీధివీధీ తిరక్కుండా — ఉన్నచోటే వుండిపోతే, అది ఉత్సవ విగ్రహం ఎందుకవుతుంది ?

ఇందిరక్క యింటికెళ్ళి 'ఈ నెల చందమామ వచ్చిందా' అని అడగటం, కాంతమ్మగారి దొడ్లోకి వెళ్ళి కరివేపాకు కోసుకురావటం, పేరిందేవమ్మకు పిండి జల్లెడ యిచ్చి రావడం — యివన్నీ వొట్టి సాకులే !

పదహారేళ్ళ పరువాల మొగ్గ చారుమతి ఆవేళ తొలిసారిగా చీర కట్టింది అందరూ చూచి ఓహో అని ముక్కున వేలేసుకోకపోతే, సింగారించుకున్న చీరకు సార్థకత ఏముంది ? అదీ అసలు సంగతి !

రెండేళ్ళ కిందట పెద్దమనిషై కూర్చున్నప్పుడు పదకొండో రోజున యింట్లోకి తీసుకుంటూ, ''చిన్నపిల్లేకదా, చీర కట్టడమెందుకూ, మొరటుముచ్చట !'' అని, పట్టు పావడా వోణీ కట్టబెట్టి నలుగులు పెట్టారు ఇంట్లోవాళ్ళు అప్పటినుంచీ ఇప్పటిదాకా వోణీలే !

ఒంటిమీద చీర జరజరలాడే తొలి చక్కిలిగిలి — యిదే !

లేడికి లేచిందే పరుగు, కొత్తచీర కట్టుకోగానే, చారుమతికి తియ్యటి పొగరు !

కవి చారుమతిని వర్ణించగలడు విడిగా ఆ చీరనూ వర్ణించగలడు అయితే ఆ చీరలో ఒదిగిపోయిన చారుమతిని, లేదా చారుమతిని పొదివి పట్టుకున్న ఆ చీరనూ మాత్రం వర్ణించలేడు అది ప్రకృతి ధరించిన కొత్త అందం ఆ అందాన్ని మాటల్లోకి తేవటానికి కొత్త భాషే, కొత్త ప్రాసో కావాలి

పూలతేరులో అమ్మవారి దివ్యమంగళ విగ్రహం వూరేగుతుంటే తొంగిచూడటానికే బద్ధకించి దుప్పటి బిగదీసుకునే మగవాళ్ళు ఆ రోజు చీర కట్టుకున్న చారుమతిని చూడటానికే వీధిలోకి వచ్చారు

ఆడవాళ్ళ ముఖాలన్నీ చేటలంతయినాయి

—''ఎక్కడ కొన్నారే చారూ, ఈ చీర ?''

—''అబ్బ ! చీరలో ఎంత బాగున్నావే చారూ!''

—''ఎవరూ ? చారుమతేనా ?''

పొంగిపోయిన చారుమతికి పైట నిలవలేదు దరహాసాలూ దోర సిగ్గులూ ఆమె దవడల్లో ఉప్పుడిబియ్యంలా నానిపోయాయి స్తంభాల చాటున దాగుడు మూతలాడినంత వేగంగా, అన్ని ఇళ్ళూ తిరిగి రావటానికి అరగంటసేపే పట్టింది చారుమతి అలసట తీర్చుకుందామనుకున్నది కానీ, ముఖ్యమైన ఇల్లొకటి మిగిలేపోయిందన్న విషయం చటుక్కున గుర్తొచ్చింది తన సోయగాన్ని సుబ్బమ్మత్త చూడనేలేదు !

ఈ ఆలోచన వచ్చిన మరుక్షణమే ఆమె కాళ్ళు సుబ్బమ్మ యింటి వాకిలిదాకా కదిలి వచ్చేశాయి

ఆమె కన్నెపరుగులకు కలల పగ్గాలు పడబోతున్నది ఆ యింట్లోనే !

తలుపు మూసివుంది కానీ, లోపల గొళ్ళెం పెట్టలేదు తలుపు నెట్టుకుని నడవలోకి వెళ్ళి, ''అత్తా !'' అంది చారుమతి.

పక్కన గదిలోనుంచి వెంకటాచలపతి లేచి వచ్చాడు ఆమెను కళ్ళప్పగించి చూస్తూ ''ఏం కావాలి ?'' అన్నాడు

''డిసెంబర్‌పూలు కోసుకుందామనీ ''

''కోసుకో పో !''

సుబ్బమ్మ యిల్లు పొడుగ్గా వుంటుంది ఇల్లు ఎంత పొడుగో దొడ్డి కూడా అంతే పొడు చారుమతి లోపలికి నడిచింది వంటింట్లో సుబ్బమ్మ లేదు. పెరట్లోనూ లేదు చారుమతి పూలమొక్కల గుబురుల్లోకి వెళ్ళింది

వెంకటాచలపతి వీధితలుపు దగ్గరగా వేసి దొడ్లోకి వచ్చాడు. కన్నార్పకుండా ఆమెను చూస్తూ, దూరంగా నిలబడ్డాడు సిగ్గుల్ని మూటగట్టుకుంటున్నట్టు, చారుమతి పువ్వుల్ని కోసి, ఒళ్ళోవేసుకుంటోంది

వెంకటాచలపతి ఎమ్.కామ్. పూర్తి చేశాడు. వయసొచ్చిన తరవాత కూడా చారుమతి అతణ్ణి వెంకూ, వెంకూ అంటుండేది ఒక రోజున మూతి మీద పొడిచినంత పనిచేసింది సుబ్బమ్మ ''ఏమిటే అది, చిన్నా పెద్ద లేకుండా ? నువ్వెంతా, వాడెంతా ?

ఇంకోసారి వెంకూ అన్నావంటే, మూతిమీద పొడుస్తా చూసుకో !''

''ఇంకేమనాలమ్మా మరి ?''

సుబ్బమ్మ నిమిషంపాటు నిశ్శబ్దంగా వుండి, ''నీ యిష్టం ! పేరు పెట్టి మాత్రం పిలవకు !'' అంది

అప్పటి నుండీ— ఏ సంబోధనా లేకుండా అతడితో పొడిపొడి మాటలు మాత్రం మాట్లాడటం అలవాటయింది, చారుమతికి

''అత్తయ్య యింట్లో లేదే ? ''

''మొన్నొచ్చింది చూడూ, చుట్టం— ఆవిణ్ణి బస్సెక్కించటానికి తోడుగా వెళ్ళింది ''

తొట్టెడు నీళ్ళలో బొట్టెడు అత్తరు ఒలికినట్లు చారుమతి చూపుల్లో కొద్దిపాటి బెదురు గంతులేసింది

వెంకూ పూలచెట్ల దగ్గరికి నడిచివచ్చాడు ఆమె పైట సర్దుకున్నది

''ఈ చీరలో నువ్వు చాలా అందంగా వున్నావని అన్నారుకదూ అందరూ ?''

''ఏమో !''

''నువ్వు కట్టుకున్నందుకు ఈచీర ఎంత అందంగా వుందో తెలుసా ?''

పెదవులు బిగించి, బుగ్గలు వుబ్బించి, గర్వంగా నవ్వింది చారుమతి

వెంకూ తానుకూడా అరచేతినిండా పువ్వులు కోసి, ఆ చేతిని ఆమెవైపు చాచాడు ఆమె వాటిని ఒడిలో వేయించుకుంది ఆమె అందాల్ని కళ్ళతో జుర్రేస్తూ బొమ్మలా నుంచున్నాడతను ''అంచు ఎంతబాగుందో ! ఏదీ, పైటచెంగు చూడనీ !'' అంటూ సున్నితంగా కొంగు అందుకున్నాడు

''ముట్టుకోకు ! నలిగిపోతుంది !'' అంటూ కొంగులాక్కోబోయిందామె

''నలిపెయ్యాలనులే చారూ ! ఈ చీరలో నిన్ను చూస్తుంటే నామతి పోతోంది '' అంటూ వెంకూ ఆమెచెయ్యి పట్టుకున్నాడు

ఆమె కంగారుపడిపోయి, ''ఇదేంటమ్మా ? చెయ్యి వొదిలిపెట్టు !'' అంటూ గింజుకుంది.

చటుక్కున కావిలించుకున్నాడు వెంకూ

ఏడుపు మొదలెట్టేసింది చారుమతి

అతడి చెంపలు ఆమె చెంపల్ని రాచుకున్నాయి అతడి పెదవులు ఆమె పెదవుల్ని హత్తుకున్నాయి చారుమతి ఏడుపు టక్కున ఆగిపోయింది ఆమె మరి కదల్లేదు

రెక్కలు కట్టుకుని ఎక్కడికో ఎగిరిపోతున్నట్లు, ఏదో ఆనందసీమలో దిగబోతున్నట్లూ అనిపిస్తోందామెకు ఆ అపూర్వ సుఖడోలికలో కాలు మోపటానికి భయంగావున్నా, కాలు వెనక్కి తీసుకోటానికి ఆమెమనసు సుముఖంగాలేదు ఏదైతే, అది కానీ ! మృత్యువులో యింతసుఖం వున్నప్పుడు, ఏడ్చి మొత్తుకోవటం దేనికీ ?

ముఖాలమీది సిగ్గుల్ని వూడ్చేస్తున్న వేడి ఉచ్ఛ్వాస నిశ్వాసాలూ, హత్తుకుంటున్న రొమ్ముల చాటున గుండెచప్పుళ్ళు, ఎక్కడెక్కడో స్పృశిస్తున్న చేతివేళ్ళ కొసల్లోనుంచి నరనరాల్లోకి ప్రవహిస్తున్న వీణాస్వనాలూ—ఇవన్నీ మౌనక్షణాలు కానేకావు, ఆ ఇద్దరిమధ్యా జరుగుతున్న నిర్విరామ సంభాషణలు!

గడిచినవి క్షణాలో, గంటలో, యుగాలో ఆమెకు తెలియదు అంతసేపూ తొలిపులకలు రేపిన తుఫాను బలం పెంచుకుని ఒడ్డు దాటబోతున్న దశలో, గాలి దిశమారింది

వీధి ముంగిట్లో సుబ్బమ్మ గొంతు — ''మా తోడికోడల్ని బస్సెక్కించిటానికి వెళ్ళానమ్మా!'' ఎవరితోనో అంటోంది

ఎంతటి తుఫానుకైనా గుండెలు జల్లుమనకుండా వుంటాయా ? బీభత్సం చెయ్యకుండా పొగమంచులా విడిపోయింది తుఫాను ఒక్క గంతులో ఇంట్లోకి వెళ్ళిపోయాడు వెంకూ పూలమొక్కల దగ్గరే నిలబడిపోయింది చారుమతి

దొడ్లోకి వచ్చిన స్థూలకాయురాలు సుబ్బమ్మ టక్కున ఆగిపోయి, ''ఎవరదీ ? నువ్వా చారుమతీ ! ఏం చేస్తున్నావిక్కడ ?'' అంది

''పువ్వులు కోసుకుంటున్నానత్తా !'' చారుమతి గుండెలింకా అదురుతూనే వున్నాయి.

''ఎంతసేపయింది నువ్వొచ్చి ?''

''ఇప్పుడే !''

సుబ్బమ్మ పరీక్షగా ఒకటి రెండు క్షణాలు ఆమెవైపు చూసి, ''అచ్చమ్మా బుచ్చమ్మా చెప్పుకుంటుంటే ఏమో అనుకున్నాను నిజంగా ఎంత ముద్దొస్తున్నావే చీరలో !'' అంది

ఈ మెప్పు చారుమతి చెవిలోకి ఎక్కనేలేదు గాలిలో కలిసిపోయింది చూరుకింద చిందులువేసే వాననీటి బుడగల్లా యింకా ఒంటిమీద పొరాడుతున్న పులకల్ని మోసుకుంటూ, తలపుల బరువునంతా అరమోడ్పు కళ్ళమీదికెత్తుకుని మౌనంగా ఇంటికి నడిచిందామె

*   *   *

కొందరి ఆంతర్యాలు వాళ్ళకే తప్ప హరిహర బ్రహ్మాదులకైనా అంతుబట్టవు జరిగిందంతా నెమరువేసుకుంటూ మైమరపులతో ఏకాంతంగా పొద్దుపుచ్చిన చారుమతి, ఆ సాయంకాలం చీరవిప్పి జాగ్రత్తగా మడతపెట్టి ట్రంకుపెట్టెలో దాచింది దాన్ని మళ్ళీ ఎప్పుడు కట్టుకోవాలో ఆమెకు తెలుసు!

తూనీగలా తుర్రుమంటూ చక్కర్లుకొట్టే చారుమతి ఒక్క సుబ్బమ్మ యింటికే కాదు, అసలు పొరుగిళ్ళకు వెళ్ళటమే బొత్తిగా మానుకుంది సిగ్గు ఆమె కాళ్ళకు సంకెళ్ళు వేస్తే, కాలు మోపటానికి లోకంలో యింకెక్కడా తావే లేదన్నట్లు ఆమె తలమీదికెక్కి కూర్చున్న నిద్రలేని ఆలోచనలు ఆ ఒంటరిదాన్ని సందడిలో పడవేశాయి

అదను

గట్టి బియ్యపుగింజ
నీటితో జేరి పొయ్యెక్కితే
పదునులో మెత్తబడుతుంది
నిజాయతీ యువకుడు
సర్కారుతో జేరి జీపెక్కితే
అదను చూసి మెతకబడతాడు

సి. వి. సర్వేశ్వరశర్మ

వీధిలో వెంకూ విగ్రహం కనిపిస్తేచాలు, ఆమె గుండె గుబగుబ మంటుంది మరుక్షణం లేడిలా చెంగున ఇంట్లోకి వెళ్ళిపోతుంది ఇంటిముందు నుంచి వెంకూ వెళ్తున్న ప్రతిసారీ, వీధివైపు కిటికీ దగ్గర ఒక్క రెక్కమాత్రం తెరిచి నుంచుంటుంది తల పక్కకు తిప్పి ముందుకువెళ్ళే వెంకుకు, నీలాకాశంలో తెల్లని జాబిల్లిలా, కిటికీ వెనక చారుమతి ముఖం మాత్రమే కనిపిస్తుంది అతడి అందం గురించిన అభిప్రాయాలు — తొలకరి వానకు తడిసిన విత్తుల్లా కొత్తగా మొలకలు వేశాయి, ఆమె ఊహల్లో ! 'ఈ వెంకూ సినిమాల్లో ఎందుకు చేరలేదో ?' అన్న తలపు ఆమెను గగుర్పాటుకు లోనుచేస్తుంది

—ఈ చీరలో నువ్వు చాలా అందంగా వున్నావని అన్నారుకదూ అందరూ ? — నువ్వు కట్టుకున్నందుకు ఈ చీర ఎంత అందంగా వుందో తెలుసా?— అంచు ఎంత బాగుందో ! ఏదీ, పైట చెంగు చూడనీ !— నలిపెయ్యనులే చారూ ! ఈ చీరలో నిన్ను చూస్తుంటే నామతి పోతోంది ! క్షణమైనా విరామంలేకుండా చెవిలో ఒకటే రొద ! ముఖంనిండా ముసిముసి నవ్వుల సరిగమలు !

బంగారమూ వెలిగారమూ వేడెక్కి కరిగి కలగలిసి ఒకేముద్దగా మారినట్లు, ఆ ఒక్క బిగి కౌగిలింతతోనే తమ ఇరుమనసులూ పెనవేసుకుని ఒక్కటైనాయనీ, పలుకు ఒకరిదైతే తలపు మరొకరిదనీ — తిరుగులేని నమ్మకం ఒకటి చారుమతి గుండెల్లో వేళ్ళు తన్నుకుంది

ఆ వేడి ఊర్పుల గమగమలు, వింటినారిలా విలవిలలాడిన ఆ పెదవుల తుమతుమలు, తీగలు కలిపిన ఆ గుండెచప్పుళ్ళ టమటమలు, ఆ చేతివేళ్ళ రిమరిమలు, ఒంటిమీద విద్యుత్తులా పొరాడిన ఆ గిలిగింతల చిమచిమలూ — ఇవి కేవలం ఆనంద బ్రహ్మానుభూతులు మాత్రమేకావు, కనుచాటు ప్రియుడితో అన్యోన్యంగా సహవసించటానికి ఉపకరించే వహితసిద్ధులు !

గమగమలు, తుమతుమలు, టమటమలు, రిమరిమలు, చిమచిమలు — ఏమిటీ వీటి అర్థం ? ప్రేయసీప్రియులు దేశాంతరాలలోవున్నా, ఈ భాష చాలదా, మనసువిప్పి మాట్లాడుకోటానికీ, వీనులప్పగించి వినటానికీ ?

ఆమె మూగకలలన్నీ కౌగిట్లో, ముల్లెలో, కనుగట్టే కల్లలో తేలిపోవటానికి మరో ఆరునెలలు పట్టింది

చారుమతి పులకింతల చవిచూచిన రెండు నెలలకు వెంకటాచలపతికి బ్యాంకులో ఉద్యోగం వచ్చింది, అరవైమైళ్ళదూరంలోవున్న వూళ్ళో ! అతను వెళ్ళి ఉద్యోగంలో చేరాడు ఆదివారాలలో మాత్రం — అంటే ఏడుయుగాలకొకసారి — వాటి కొచ్చి పోతున్నాడు

మరో రెణ్ణెల్లకు, అతడికి పిల్లనిస్తామంటూ ఎవరోవచ్చి వెళ్ళారు అమ్మలక్కలు చెప్పుకోకుండా వుంటారా, చారుమతి చెవిని పడకుండా వుంటుందా? చారుమతి దిగాలుపడిపోయింది అయినా ఆమెకో గురిలేకపోలేదు తనకోసం వెంకూ ఆ సంబంధం వొద్దంటాడన్న నమ్మకం !

తొయ్యలి కట్టిన తొలిచీర

ఆమె నమ్మకం వమ్ముకాలేదు "ఏమే దేవకీ! మా వాడికి నీ కూతుర్నిస్తావా?" అంటూ మంత నాలు మొదలెట్టింది సుబ్బమ్మ వెంకూ చెప్పి వుంటాడు — 'నా కొడుకు నీ కూతుర్నే చేసుకుంటా నంటున్నాడు' అని ఏ వియ్యంకురాలూ పైకి అనదు కదా?

అయితే ఆ ప్రయత్నం ఫలవంతం కాలేదు వెంకూ తల్లిదండ్రులు ఏభైవేలు కట్నం అడిగారు "అంతశక్తి నాకులేదు ఇరవైకంటే ఎక్కువ ఇచ్చుకోలేను" అన్నాడు చారుమతి తండ్రి

"ఏమిటీ? ఇరవయ్యా! ఏమిటనుకుంటున్నారు మా వాణ్ణి? వాడేం వాజమ్మ కాదు ఎం కాం చదువుకున్నాడు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు ఏభైవేలిచ్చే వాళ్ళెవరూ లేక, మీ పిల్ల నడుగుతున్నా మనుకుంటున్నారా?" అంటూ మూతి మూడు వంకర్లు తిప్పింది సుబ్బమ్మ

రోజులు గడుస్తున్నాయి వేరే సంబంధాలలో దేన్ని ఏరి కోరుకోవాలో తోచక సతమతమై పోతున్నారు సుబ్బమ్మా, ఆమె మొగుడూ

వెంకూ నుంచి రహస్యంగా తనకేదైనా ఉత్తరం వస్తుందేమోనని వేయికళ్ళతో ఎదురు చూడసాగింది చారుమతి ఒక ఆదివారం మధ్యాహ్నం ఇందిరక్క కొడుకు— ఆరోతరగతి చదివే అప్పారావు— "చారక్కా! చందమామ తెచ్చానిదిగో!" అంటూ ఇంట్లోకొచ్చాడు చందమామను ఆమె చేతబెట్టి, తగ్గు గొంతుకతో "మీ అమ్మెక్కడా" అన్నాడు

"లోపల నిద్రపోతోంది ఏం?"

"ఉష్!" అంటూ, ఆమెకు చీటి ఒకటిచ్చాడు వాడు

అందులో వున్నది ఒక్క వాక్యమే —" గుళ్ళో నీకోసం ఎదురుచూస్తుంటాను"

"ఎవరిచ్చార్రా అప్పూ ఇది?"

"వెంకు మామయ్య!"

"నువ్వు చదివావా దీన్ని?"

వాడు పళ్ళికిలించాడు

పెదాలమీది చిరునవ్వును చూపుడు వేలితో నొక్కి, చిరుకోపంతో వాడివైపు చూసిందామె "ఎవరికీ చెప్పకేం?"

"చెప్పన్లే! వెంకు మామయ్య వన్ రుపీ యిచ్చాడు నువ్వూ యిస్తావా?"

"ఇవ్వను పో!" అంది చారుమతి వాడు వెళ్ళి పోబోతుంటే, "ఇదిగో తీసుకో!" అంటూ రూపాయి యిచ్చింది

చీటీలోని ఒక్కమాటతోనే, జరగబోయే కథను అర్థం చేసుకుంది ఆమె సాయంకాలం తాను గుడికి వెళ్ళటం, ఖాయం కట్నం కోసం కొండెక్కి కూర్చున్న తల్లిదండ్రుల్ని కిందికి దించలేని వెంకూ ఏదో పథకం వేసినట్టున్నాడు అతను ఉద్యోగం చేస్తున్న వూరికో, మరో వూరికో తనను తీసుకు పోయి గుళ్ళో పెళ్ళి చేసుకుంటాడు! తరువాత, సుబ్బమ్మత్తకు తాను కోడలు కాకుండా పోతుందా, సుబ్బమ్మత్త తనకు అత్త కాకుండా పోతుందా?

పొద్దు వాలగానే పూలూ పళ్ళూ తీసుకుని "గుడికి!" అంటూ ఒంటరిగా బయలుదేరింది చారుమతి సుబ్బమ్మత్త యింటి ముందునుంచే వెళ్ళాలి "ఎక్కడికే చారూ? గుడికేనా?" అంది సుబ్బమ్మ

కాదంటే ఏం కష్టమో, ఔనంటే ఏం నష్టమో తేల్చుకోలేక, "ఔనత్తా!" అంది చారుమతి

"ఒక్క నిమిషం! నేనూ గుడికే!" అంటూ ఇల్లు తాళం వేసుకుని, వెంట తగులుకుంది సుబ్బమ్మ "రైలుకెళ్తున్నానంటూ ఇంతకుముందే వెళ్ళాడువాడు ఇంట్లో మాత్రం ఏం పనుంది నాకు? నీతో వస్తే కాలు కదిపినట్లయినా వుంటుంది, పద పద!"

చారుమతికి కాళ్ళాడలేదు సుబ్బమ్మచేతిలో ఆమె లోపుడుబండి అయిపోయింది

గుడి చేరుకున్నారు

ప్రాకారాలలోపల తచ్చాడుతూ కనిపించాడు వెంకూ

"ఇదేమిట్రా, ఇక్కడున్నావ్ నువ్వు? ఇది రైల్వేస్టేషను కాదు."

వెంకటాచలపతికి కోపమొచ్చింది "సరేలేవే! ఆ సంగతి నాకు తెలుసు గుడికి రావటం కూడా తప్పేనా?"

"అంతకోపమెందుకురా నీకు? సరే వెళ్ళు — ప్రైమవుతుంది! దేవుడికి కొబ్బరికాయకొట్టి నేనూ ఈ పిల్లా ఇంటికెళ్తాం"

గంపకింద కోడి దొరకని నక్కలా వెళ్ళి పోయాడు వెంకూ

చిత్తం చెప్పులమీద, భక్తి శివుడిమీద అన్నట్లుగా పొరలి కళ్ళు కప్పుకుంది చారుమతి

ఇద్దరూ కోనేటి గట్టున కూర్చున్నారు సుబ్బమ్మ కొబ్బరిచిప్ప పగలగొట్టి ఒప్పాలు పెడుతోంది చారుమతి చెంపలమీద కన్నీళ్ళు కారుతోంది

"అదేమిటే? ఏం పడింది కంట్లో?"

చారుమతి ఉలికిపడి చెంపలు తుడుచుకుంది

"కొబ్బరి ముక్కలు తిను వేలెడంతలేదు వెధవ, ఆ ఇందిర కొడుకు అప్పారావుగాడు, నా దగ్గిర కూడా రూపాయ్ కొట్టేశాడు లేకపోతే ఇంతలావు శరీరాన్ని దొర్లించుకుంటూ యింత దూరం నేనెందుకొస్తాను? పుట్టగానే తెలివి మీరిపోతున్నారమ్మా ఈ కాలం పిల్లలు!"

చారుమతి తల వొంగిపోయింది

"అదికాదే పిల్లా! ఇరవైవేలకు మొగుడే దొరకడా నీకు? మా వాడు తప్పితే లోకంలో మరో మగాడే లేడా?"

కోపంగా కళ్ళు పైకెత్తింది చారుమతి

"ఇవేం కోపాలమ్మా! కట్నం తక్కువని, వచ్చినా ఈ సంబంధం వొద్దనేశారు కదా వాడి నాన్నగారు? వాడు మరోపిల్ల మెళ్ళో మూడు ముళ్ళు వెయ్యాలని రాసిపెట్టివుంటే, నువ్వేం చెయ్యగలవు?"

"ఏం చేస్తానో యిప్పుడెందుకులే? ముందే చెబితే, బెదిరింపులంటారు"

"ఏం జేస్తావేమిటీ?"

"అసలు మీ అబ్బాయి నన్ను తప్ప యింకెవర్నయినా చేసుకుంటే కదా?"

"చేసుకుంటాడే! చేసుకుతీరతాడు"

"అత్తా!" కన్నీళ్ళాగలేదు చారుమతికి 'అంతపని జరిగితే నేను ఉరేసుకు చచ్చిపోతాను"

"నోరు ముయ్యవే! బెదిరిస్తున్నావా?"

ఒక నిమిషం మౌనంగా గడిచింది

"ఏమే చారూ? వాడూ, నువ్వూ ఒక గూటి చిలకల్లా మాట్లాడుతున్నారు, ఏం విడ్డూరమే



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

కె. ఎస్. ఆర్. – బళ్లారి

నా కుమారుని వయస్సు 6 సంవత్సరములు వయస్సుకితగ్గ పొడవులేదు నేను పొట్టిగా వుంటాను అందువల్ల నా కుమారుడు గూడా పెరగడేమోనని భయముగానున్నది ఏమైనా టానిక్కులు గాని, మందులుగాని వాడమంటారా ?

★ పొడుగు పెరగడం అనేది తల్లిదండ్రుల పొడవుమీద, వంశంలోని దగ్గర బంధువుల పొడవు మీద ఆధారపడి వుంటుంది పొడుగు పెరుగుతారా లేదా అనేది యుక్తవయస్సు వచ్చేటప్పుడు తీర్మానించ వలసి వుంటుంది మీ కుమారునికి ప్రస్తుతం 6 సం లే కాబట్టి ఇప్పటి నుండి ఖంగారు అనవసరం మందువల్ల, టానిక్కువల్ల, పొడుగు పెరగటం జరుగదనే చెప్పవలసి వుంది

కె. ఎన్. ఎం. – పామర్రు

క్షయ రోగానికి ఏ మందులు వాడతారు, ఎన్నాళ్ళు వాడాలి ? తక్కువ వ్యవధిలో వాడే మందులు ఉన్నాయా ?

★ ఇసోనికోటినిక్‌యాసిడ్ హైడ్రజైడ్, స్ట్రెప్టోమైసిన్, పారా అమైనోసాలిసిలిక్‌యాసిడ్, థై అసిటజోన్ అనే మందులలో ఏ రెండింటినైనా వైద్యుల సలహామేరకు కనీసం 18 నెలలపాటు వాడవలసి ఉంటుంది

ప్రస్తుతం ఈ కాలవ్యవధిని తగ్గించటానికి పునఃపరిశీలనా కార్యక్రమాలు జరుగుతున్నాయి రిఫాంపిసిన్ అనే మందు వాడటంవల్ల చికిత్సా కాలపరిమితిని తగ్గించవచ్చని నిపుణుల అంచనా

కె. వి. ఆర్. – చినగంజాం

సిఫిలిస్ రోగం ఎందువల్ల వస్తుంది ? ఈ రోగం రాకుండా ముందు జాగ్రత్తలు ఉన్నాయా ?

★ ట్రిపోనిమీ పాలిడం అనే స్పైరిల్లం, లైంగిక కలయిక ద్వారా శరీరంలో ప్రవేశించటంవల్ల సిఫిలిస్ ఏర్పడుతుంది.

ఈ రోగం రాకుండా ఉండటానికి రోగగ్రస్తులయిన స్త్రీ, పురుషులతో కలువకపోవటమే ముందు జాగ్రత్త అని చెప్పాలి రోగము ఉందా లేదా అని తెలుసుకోలేనప్పుడు నిరోధ్ లాంటి తొడుగులు వాడటం అవసరం

ఎస్. ఎస్. ఆర్. – రావులపాలెం

మాకు ఈ మధ్యనే వివాహం అయినది మేము గర్భనిరోధక మాత్రలు వాడదామనుకుంటున్నాము టాబ్లెట్స్ పేరేమిటి ? వాటిని ఎలా వాడవలెను ?

★ నోరోస్టైక్లిన్, గైనోవ్యులార్, మొదలయిన మాత్రలు మందుల దుకాణాలలో దొరుకుతాయి వాటిని వైద్యులు వ్రాసి ఇస్తే మందుల షాపులో అమ్మటం జరుగుతుంది లేకపోతే ఏ కుటుంబ నియంత్రణ కేంద్రానికి వెళ్లినా వీటిని ఉచితంగా సరఫరా చేస్తారు

వీటిని స్త్రీలు, ఋతుస్రావం మొదలయిన అయిదవ రోజునుంచీ వరుసగా రోజుకి ఒకటి వంతున వాడవలసి ఉంటుంది ప్రస్తుతం మార్కెట్‌లో ప్రతి రోజూ వేసుకొనేందుకు వీలుగా (ఋతు సమయంలో కూడా) మాత్రలు లభ్యం అవుతున్నాయి

పి. ఎ. ఆర్. – అవంతగిరి

సాధారణంగా ప్రతి వెయ్యిమంది మనుష్యుల లోనూ 999 మందికి చిన్నప్పుడు కంటి చూపు బాగా వుంటుంది కదా ! కాని వారి వయస్సు ముదిరిన కొలది కంటి చూపు క్రమంగా తగ్గుతూ వస్తుంది ఇది కేవలం విటమిన్ 'ఎ' లోపమని నేను చాలా పుస్తకాలలో చదివాను ?

★ విటమిన్ 'ఎ' లోపంవల్ల, రేచీకటి, కండ్లలో పుండు ఏర్పడటం, కండ్లు కనబడక పోవటం జరుగుతుంది కాని వయస్సు ముదిరేకొద్దీ దృష్టి మాంద్యం రావటం జరుగదు వయస్సు మీరిన వారిలో తప్ప, మామూలు వారిలో సాధారణంగా కంటి చూపు తగ్గుతూ రావటం జరుగదు అలా జరిగినప్పుడు కళ్లలో ఏర్పడే ఇతర రోగాలు కారణం అవుతాయి ●

ఋది ? మీరిద్దరూ కలిసి ఎన్నేళ్ళు కాపురం చేశారేమిటి ? ''

ఏమో ? ఆ తొలి కౌగిట్లో ఏళ్ళే గడిచాయో, పూళ్ళే గడిచాయో చారుమతి మాత్రం ఎలా చెప్పగలదు ?

గమగమ తుమతుమ టమటమ – ఏ మర్మమవుతుంది సుబ్బమ్మకు ?

''మీ యిద్దరిమధ్య ఏదో వుంది వాడికి నువ్వూ, నీకు వాడూ మందో మాకో పెట్టేసుకున్నట్టున్నారు ఆ రోజు నేను ఇంట్లో లేనప్పుడు నువ్వు దొడ్లో కనిపించావు చూడూ, అప్పుడే నాకు అనుమానమొచ్చింది. ఏమీ లేదంటే, నేను నమ్ముతానా ?''

''ఛీ, అదేంలేదు !'' అంది చారుమతి అవమాన భారంతో.

సుబ్బమ్మ సన్నగా నవ్వింది ఆ నవ్వు గుమ్మడిపండు చాయ !

''ఏమోనమ్మా, వుందో లేదో నాకెందుకు ? వాడు కద్దు, నువ్వు కద్దు ! నేను చెయ్యగలిగిందేదైనా వుంటే చేస్తాను – చెయ్యక చస్తానా మరి ? ఒకటి మాత్రం గుర్తుంచుకో – చచ్చి సాధిస్తాననే వాళ్ళను చూస్తే మాత్రం నాకు మొత్తబుద్దేస్తుంది ఇక పోదాంలే ! నన్ను కాస్త పైకి లేపు !'' అంటూ ఒక చేతిని నేలకు ఆన్చి, మరో చేతిని చారుమతికి అందించింది సుబ్బమ్మ

* * *

చాటుగా పెళ్ళాడదామనుకున్న వెంకటాచలపతి బాహాటంగానే మూడు ముళ్ళూ వేశాడు, చారుమతి మెడలో !

పెళ్ళికూతురి యింట్లోనే శోభనం ! పట్టుచీర రెపరెపలతో చారుమతి గదిలో అడుగు పెట్టింది ఆరు నెలలుగా అతడి కోసం అణచిపెట్టుకున్న ఆరాటమంతా కరిగి, కళ్ళు ఊటలెత్తి, ఆమె చెంపలు అద్దాల్లా తడిశాయి తన ఎదురుచూపుల్నీ, విరహతాపాన్నీ, ఆశల తియ్యదనాన్నీ, అమాయికపు నమ్మకాన్నీ వమ్ము చెయ్యనందుకు కృతజ్ఞతగా, నడక నేర్చిన పువ్వులా అతడి పాదాలమీద వాలింది పువ్వును తాకినంత సున్నితంగా అతడామెను లేవనెత్తి, గుండెల మీదికి చేర్చుకున్నాడు

మౌనమే వాళ్ళ పలకరింపులు !

వెంకూ నోరు విప్పాడు ''చారూ ! మన పాటకు పల్లవి ఎక్కడా ?''

''అంటే ?'' అన్నాయి ఆమె కళ్ళు

''అదే ! నీ తొలి చీర !''

అతడివైపు కొంటెగా చూసింది చారుమతి మంచం మీద తలగడను తిరగేసి, అక్కడ దాచి వుంచిన చీరను పైకి తీసింది

''కట్టుకో !''

తల అడ్డంగా వూపింది చారుమతి

''కళ్ళు మూసుకుంటాలే !''

''ఊహుఁ !''

''వెనక్కి తిరిగి నుంచుంటాలే !''

కాసేపటికి, రెడీ అన్నట్టుగా కిసుక్కున నవ్విందామె

వెంకూ కళ్ళు తెరిచి ఆపాదమస్తకం ఆమెను చూస్తూ నిలబడి పోయాడు తొలి చీర మడతల్లో కునికిపాట్లు పడ్డ పులకలన్నీ, దోగాడే పసిపాపల్లా ఉలికిపడి లేచి కూర్చుంటున్నాయి

''మన తొలిపాట ఈ చీరలోనే పూర్తికావాలని నువ్వు కూడా అనుకున్నావు కదూ ?''

ఆ మాటకు బదులు చెప్పలేక, తన సిగ్గు ముఖాన్ని దాచుకుంది చారుమతి ●

ధారావాహిక

అడ్డదారులు

టి.ఎస్.ఎ.కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

పెళ్ళికి మొదట డేవిడ్‌ను వెళ్ళిపొమ్మన్నాను

వాడు నన్ను అట్టే బలవంతం చేయకుండా తెల్లవారుఝామునే వెళ్ళిపోయాడు వాడి మోటారు సైకిలుమీద

నేను బాగా నిద్రపోయి లేచి, స్నానంచేసి డేవిడ్ వాళ్ళ అమ్మగారు వడ్డించిన పూరీలు తిని డ్రెస్ చేసుకుని కాఫీ త్రాగేసి ముహూర్తం సమయానికి కేవలం అరగంటముందు బయల్దేరి కాలినడకన పెళ్ళిపందిరి చేరుకునేసరికి ముహూర్తానికి కేవలం పది నిముషాలే వ్యవధి వుంది

ఆనంద, ఉత్సాహాలతో పెళ్ళి మండపం కళకళ లాడుతోంది ఎక్కడ చూసినా సంతోషం వెల్లివిరుస్తోంది రాధ భర్త కిషోర్ నేను రాధకు ప్రజంట్ చేసిన కేమెరాతో చకచకా పెళ్ళి ఫోటోలు తీస్తున్నాడు ఫోటోలు తీయడంలో అతను ఎఫిషియంట్ అని గ్రహించాను

వధువు మెడలో తాళిబొట్టు కట్టేశాడు దినేష్ వారిమీద అక్షింతల వర్షం కురుస్తోంది నా చేతిలోని అక్షింతలను వారిమీదకు మూడు పర్యాయాలుగా విసరి వెనక్కి జరిగాను ఇంకా అక్షింతలు పడ్తూనేవున్నాయి నా తలమీద కూడా అక్షింతలు పడ్తున్నాయి కొద్దికొద్దిగా

లలిత కళ్ళతో నాకోసం వెతుకుతూ ఉండడాన్ని ఖరీదైన డే అండ్ నైట్ యూస్ ఇంపోర్టెడ్ గాగుల్సులోంచి గమనించాను నేను

ఐదు నిముషాలలోపే నా మిత్రులంతా నన్ను కలుసుకున్నారు తమ స్నేహితులను పరిచయం చెయ్యడం వగైరాలు చెయ్యసాగారు నిర్లక్ష్యంగా వారిని వదిలించుకుని ఆ చివరికి నడుచుకుంటూ వెళ్ళి ఓ బెంచీమీద కూర్చున్నాను సిగరెట్ వెలిగించుకుని

నా భుజంమీద చేయిపడ్డది . నాకు ఆనందం కలిగిస్తూ

"ఒరేయి ఎక్కడ చచ్చావురా నన్ను వంటరిగా వదిలేసి! ?" అంటూ కోపంగా చూశాను డేవిడ్‌కేసి

"నీవో ఇడియట్‌వి రా!" అన్నాడు వాడు నవ్వుతూ

"ఎందుకు ?"

"రాధ పెళ్ళిలో మనవాళ్ళు నీపట్ల ఎలా ప్రవర్తించారో అలాగే ప్రవర్తిస్తున్నావు నీవు ఇప్పుడు వారిపట్ల . అది మాత్రం నాకు బాధ కలిగిస్తోంది నేను వారు రియలైజ్ అయితే చూడాలని అనుకున్నాను కానీ నీవే ప్రలోభానికి గురయి వింతగా ప్రవర్తిస్తే చూడాలని అనుకోలేదు"

"అవునూ నేను ఎక్కడ చచ్చానా? వెధవా నీవు వచ్చి పది నిముషాలు కూడా దాటలేదు అప్పుడే నింద నామీద వేస్తున్నావా స్టుపిడ్!" అని దులిపేశాడు డేవిడ్ నన్ను

"అవును కదూ ? అయినా నాకెందుకో వంటరిగా వున్నట్లే అన్పిస్తోందిరా!" అన్నాను

వాడు నవ్వాడు స్వచ్ఛంగా, నల్లటి ముఖంలో తెల్లటి పలువరుస మెరుస్తోండగా

"ఒరేయి వంటరిని అనుకోకు, ఇప్పుడు కావాలంటే ఈ పందిట్లోని జనం అంతా నీ దగ్గరకు వచ్చేస్తారు!" అన్నాడు

నేను జవాబు చెప్పలేదు

"చదివింపులు ప్రారంభించారురా, ప్రెజెంటేషన్ ఏమి తెచ్చావు ?" అని మళ్ళీ వాడే అడిగాడు

"ఏమీ తేలేదురా!" అన్నాను

"నీతో కసి వుందిరా ఇంకా వీరిమీద ఐ కెనాట్ లైక్ దట్ మన కాలేజీ డేస్ ఫోటోలన్నీ సెట్ చేసి మంచి ఆల్బం తెచ్చాను నేను మన ఇద్దరి పేరిటా చదివించేస్తాను అన్నట్లు నేను వచ్చేవరకూ నీవు ఇక్కడే పడివుండు ప్రజెంటేషన్ ఇచ్చేసి శిల్పను వాళ్ళింటివద్ద దించేసి వచ్చేస్తాను అంతవరకూ కాచుకో నాకోసం!" అన్నాడు వాడు

"ఓ. కే యార్ విష్ యూ ఆల్ ది బెస్ట్!" అన్నాను ఆవులిస్తూ

డేవిడ్ వెళ్ళిపోయాడు కాన్ఫిడెంట్ చిరునవ్వుతో తన గర్ల్‌ఫ్రెండ్ శిల్ప నిలబడివున్న వైపు

డేవిడ్ హృదయం చాలా స్వచ్ఛమైనది అందుకే కాబోలు భగవంతుడు వాడికి ఎందులోనూ అన్యాయం చేయదలుచుకున్నట్టు కన్పించదు డేవిడ్ క్రిస్టియన్ అయినా హైక్యాస్ట్ బ్రాహ్మణులు అయిన శిల్ప తల్లిదండ్రులు డేవిడ్, శిల్పల ప్రేమకు ఆటంకం కలిగించకపోవడమేకాదు మనస్ఫూర్తిగా ఆశీర్వదించారుకూడా శిల్ప చదువు పూర్తయిపోగానే వారి పెళ్ళి జరిగిపోతుంది

విచిత్రంగావున్న సంఘటనలను తలచుకుని ఆశ్చర్యపోతూ క్రొత్త సిగరెట్ వెలిగించుకున్నాను

ఆనాడు రాధ పెళ్ళి కూడా ఈ కళ్యాణ మండపంలోనే జరిగింది అప్పటి మనుషులే ఎక్కువగా కన్పిస్తున్నారు ఈ పెళ్ళిలో కూడా

అవే బెంచీలు అదే వంటరితనం అదే ఇన్‌ఫీరియారిటీ ఫీలింగ్ బహుశా ఈ ఫీలింగ్ నాలోంచి పోదేమో? అయితే వీటన్నిటికీ అతీతంగా ఏదో ఆలోచిస్తోంది నా మనసు

కాశ్మీర్ సిల్క్ శారీలో అందంగా, నిండుగా కన్పిస్తున్న లలిత చిరునవ్వుతో నెలిగిపోతూ వచ్చింది నా దగ్గరకు

"ఇక్కడ దాక్కుంటే ఎలా మహాశయా? పద వెళ్దాము నా ఫ్రెండ్సుకు నిన్ను ఇంటర్‌డ్యూస్ చెయ్యాలి. ఆ తరువాత భోజనానికి వెళ్దాము నాకు ఆకలిగా వుంది!" అంది గోముగా

రెండు నిముషాలపాటు లలిత మొహంలోకి చూస్తూ మౌనంగా వుండిపోయాను 'లలిత లేని నా జీవితం నీళ్ళులేని తటాకంలా వుంటుంది అయినా తప్పదు' అనిపించింది

"సారీ లలితా! నౌ ఆయాం ఇన్ ఎబ్యాడ్ మూడ్ దయచేసి నన్నిప్పుడు ఎవరికీ పరిచయం చెయ్యకు భోజనానికి కూడా కాస్సేపు ఆగి వెళ్దాము డేవిడ్ రానీ!" అన్నాను

"సరే, నీయిష్టం" అంటూ నా ప్రక్కనే బెంచీమీద కూర్చుంది లలిత నాకు చాల కొద్ది దూరంలో

ఐదు నిముషాలు మౌనంగా గడచిపోయాయి మొదట తానే నిశ్శబ్దాన్ని భంగం చేసింది

"ఇంక ఏం చెయ్యదలచుకున్నావు రాజా ?"

"యల్ యల్ బి చేయాలనుకుంటున్నాను లలితా!"

"ఎందుకు ?"

"ఎందుకో స్పష్టంగా నాకే తెలియదు చేయాలని అన్పించింది, చేయదల్చుకున్నాను అంతే!" అన్నాను చిన్నగా నవ్వి సిల్లీ ప్రశ్నకు సిల్లీ జవాబు

"భువనేశ్వర్‌లోనే స్థిరపడి పోయినట్లేనా?"

"ఇప్పటికి అంతే! నేను ఆ కంపెనీని వదలను, వాళ్ళు నన్ను చచ్చినా వదలరు భవిష్యత్తులో ఎప్పుడైనా ఆంధ్రలో మా బ్రాంచి పెద్దది ఏదయినా ఏర్పాటయితే అప్పుడు వస్తానేమో ఆంధ్రదేశంలోకి వళ్ళీ!"

ఒక నిముషం నిశ్శబ్దం తరువాత నెమ్మదిగా నా కళ్ళల్లోకి చూస్తూ అంది లలిత "రాజా మన మన పెళ్ళి "

నాకు నవ్వువచ్చింది నవ్వేశాను

"యల్ యల్ బి అయిపోయే వరకూ పెళ్ళి చేసుకో దలచుకోలేదు లలితా నేను!" అన్నాను కాస్త కరకుగా కానీ ఆమాట అన్నందుకు నా మనసు ఎంతో బాధ పడింది నిజానికి

లలిత ముఖం చిన్నపోయింది తను చాల హర్ట్ అయిందని గ్రహించాను నేను

"నేను అంతకాలం ఆగలేను రాజా! ఇప్పటికే నేను పొరపాటు చేశానేమోననే భావంతో బాధ పడ్తున్నాను. త్వరలో మన పెళ్ళి జరిగిపోవాలి!" అంది

ఇంతలో తనని తన స్నేహితురాళ్ళు పిలిచారు కొంత దూరంలోంచి, 'అబ్బ ఈ సంఘటనలు ఎందు కింత విచిత్రంగా జరుగుతాయి ?' అనుకున్నాను

'లలితా, లలితా ఆనాడు ఎందుకలా ప్రవర్తించావు ? నా గుండెను ఎందుకలా బద్దలు కొట్టావు ? నన్నెందుకు అంతగా బాధించావు అందరిలో ఒకదానివిగా ? నేను నిన్ను ప్రేమిస్తూనే వున్నాను ఇప్పటికీ కానీ నిన్ను పెళ్ళి చేసుకుని నాతో జీవితాన్ని పంచుకునే ఆలోచన మాత్రంలేదు నాలో '
అని బాధగా అనుకున్నాను లలిత వెళ్ళిపోయాక

ఎప్పుడో ఎక్కడో చదివిన ఓ సంస్కృత శ్లోకం హఠాత్తుగా జ్ఞాపకం వచ్చింది నాకా సమయంలో

అమంత్ర మక్షరం నాస్తి
నాస్తి మూల మనౌషధమే
అయోగ్యః పురుషః నాస్తి
యోజకస్తత్ర దుర్లభః !

మంత్రానికి పనికిరాని అక్షరమూ, మందుకు పనికిరాని మూలికా ఉండవు ఈ ప్రపంచంలో అదే విధంగా అయోగ్యుడైన పురుషుడూ ఉండడు ప్రపంచంలో ఉపయోగించు కోగలిగిన సామర్థ్యం కలిగిన వారు లభించడమే కష్టం

కాస్త నలిగిన బట్టలతో, నిజాయితీగా 'నా జీతం ఇంతే' అని చెప్పుకుంటూ రాధ పెళ్ళికి వచ్చిన నన్ను ఓ అయోగ్యుడి క్రింద, పనికిమాలిన వాడి క్రింద జమకట్టేసి నన్ను ఎంతో కించపరచి, చిన్న చూపు చూసిన వీళ్ళంతా ఇప్పుడు నాకు ఎంతో ఇస్తున్నారు

వ్యక్తిగత విలువలను గుర్తించగలవారు చాల తక్కువన్నమాట ఈ సమాజంలో !

డేవిడ్ వచ్చి నా భుజంమీద చేయివేసి నవ్వే వరకూ ఈ ఆలోచనలు నన్ను వదల లేదు

* * *

సాయంకాలము నాలుగు గంటలు దాటుతోంది డేవిడ్ బజారుకు వెళ్లాడు ఏదో పని వుందని డేవిడ్ వాళ్ళ అమ్మగారు వంటగదిలో వున్నారు ఏదో పని చేసుకుంటూ హాల్లోని సోఫాల్లో ఎదురెదురుగా కూర్చుని వున్నాము నేనూ లలితా అప్పటికి పది నిముషాలుగా భయంకరమైన నిశ్శబ్దం రాజ్యమేలు తోంది మా మధ్య

''మరొక్కసారి బాగా ఆలోచించుకుని నీ నిర్ణయం చెప్పు రాజా ! నీకు దూరంగా ఇక ఉండలేను నేను ''

అంది లలిత నిశ్శబ్దాన్ని చివరికి భంగపరుస్తూ

''నా యల్ యల్ బి , నీ పి హెచ్ డీ. రెండూ ముగుస్తాయి కదా కొంత నిదానిస్తే !''

నాలో ఉబికిన ప్రేమభావాన్ని అణచుకుంటూ అన్నాను

''లేదు రాజా ! నీకు దూరంగా ఇక ఉండలేను పెళ్ళి చేసుకోమని మా వాళ్ళుకూడా ఎక్కువ ఒత్తిడి చేస్తున్నారు నీవు ఈ రోజు బాగా ఆలోచించుకుని ఓ నిర్ణయానికిరా ! రేపు ఉదయాన్నే నేనే ఇక్కడికి వస్తాను నీవు యస్ అంటే మా వాళ్ళకు చెపుతాను నేను నన్ను నిరాశ పరచవని ఆశిస్తాను ''

అంటూ సోఫాలోంచీ లేచి తన వ్యానిటీ బ్యాగ్ అందుకుంది లలిత

మెరూన్ బార్డర్ కలిగిన పింక్ కలర్ ఆర్గంజా శారీలో దేవకన్యలా నిలబడ్డ లలితవైపు తదేకంగా చూశాను ఒక్క నిముషం జవాబు చెప్పకుండా .

నా మనసులో ప్రేమకూ, కోపానికీ మధ్య సంఘర్షణ జరుగుతోండగా

తనమీద, తన గత ప్రవర్తనమీద ఎంత కోపం వున్నా ఆమెమీద వున్న ప్రేమను తొలగించుకోలేక పోతున్నాను నా మనసులోంచీ అందుకే అన్నాడేమో మాన్‌కన్ ''లవ్ ఈజ్ లైక్ వార్ ! ఈజీ టూ స్టార్టు బట్ వెరీ డిఫికల్ట్ టూ స్టాప్'' అని

''రాజా ! ఒక ప్రశ్న !'' అంది లలిత నా నిశ్శబ్దాన్ని భరించలేక

''ఏమిటి ?''

''ప్రస్తుతం నీవు నన్ను ప్రేమించడం లేదా?''

ఆమె ప్రశ్న నన్ను కలత పరిచింది

''ఏం ప్రశ్న లలితా ? అసలు అలాంటి అనుమానం రానీయకు కానీ కానీ ''
చెప్పలేక తడబడ్డాను

ఎలా చెప్పాలో తోచలేదు 'నిన్ను ప్రేమిస్తాను. కానీ పెళ్ళి చేసుకోను' అని ఎలా చెప్పను ?

''గుడ్ ! నేను రేపు, ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ సమయానికి ఇక్కడికి వచ్చేస్తాను నీ నిర్ణయం వినడానికి ''

అంటూ కొద్దిగా ముందుకు వంగి నా బుగ్గ చిన్నగా గిల్లి గదిలోంచీ వెళ్ళిపోయింది లలిత అందంగా నడచుకుంటూ

* * *

సైలెన్సరు మఫ్లర్లు తీసివేయబడ్డ డేవిడ్ జావా మోటారుసైకిలు టపటపా పెద్ద శబ్దం చేసుకుంటూ వేగంగా వచ్చి ఇంటి ముందు ఆగింది

'ఓ హసీనా జుల్ఫోవాలీ జానేజహా ! పాటను ఈలపాటగా పాడుతూ ఇంట్లోకి ప్రవేశించాడు డేవిడ్ ఉత్సాహంగా

''ఒరేయ్ అవధానీ, తిరుమలా ఎక్స్‌ప్రెస్‌లో బయల్దేరి వెళ్ళిపోతున్నాను ! బెజవాడలో మెయిల్ ఎక్కేస్తాను'' అన్నాను

వాడి ఈలపాట ఆగిపోయింది సదా వాడి



అడ్డదారులు

పెదవుల మీద నిలచివుండే చిరునవ్వు మాయం అయింది నిముషం పాటు

"పారిపోతున్నావా ?" అని అడిగాడు నా కళ్ల ల్లోకి సూటిగా, సీరియస్‌గా చూస్తూ

వాడి ప్రశ్నవిని ఉలిక్కిపడ్డాను వీడికి జోతిష్యం కూడా తెలుసా ? అన్పించింది కొద్దిక్షణాలు కానీ మౌనం వహించాను మాట్లాడకుండా

"పగ సాధించడం పౌరుషం కాదు ఒకరి తప్పి దాన్ని ఓపిమితో భరించగమే నిజమైన పౌరుషం, అని షేక్స్‌పియర్ కొటేషన్ను పదేపదే చెప్తూ ఉండే వాడివి కదరా ?" అన్నాడు వాడు కొద్దిగా బాధ పడూ

"కానీ వీళ్ళు " నీళ్ళు నమిలాను దొరికి పోయినట్లు

"ఊ వీళ్ళు ఏం చేశారు ? అప్పుడు ఏదో చేశారనుకో ! ఆ తరువాత అందరూ పశ్చాత్తాప పడేవుంటారు "

"కానీ వాళ్ళు పశ్చాత్తాప పడి నందువల్ల ఏం లాభం ? ఎన్నోరోజులు ఆత్మశాంతి లేకుండా నేను పడిన బాధ, పొందిన అశాంతి ఏమయినా తుడుచుకు పోయి వుంటుందా ?" అని అడిగాను కోపంగా

"కానీ నా ఉద్దేశ్యంలో రకరకాల మనస్తత్వాలు కామన్ అందరూ మనలాగే వుండాలని అనుకోవడం అవివేకం వాళ్ళు అప్పుడు నిన్నేదో చిన్న చూపు చూశారని ఇప్పుడు నీవు క్రూయల్‌గా ప్రవర్తించడం నాకు బొత్తిగా నచ్చలేదు మామూలు మనుషులు కన్నా కాస్త ఎత్తున మనం ఉన్నామనీ, అందరికన్నా కాస్త విశాలంగా ఆలోచించగలమనీ, అనుకునే వాణ్ణి నా నమ్మకం వమ్మయి పోతోంది " అన్నాడు డేవిడ్ బాధగా

కొన్ని నిముషాలు మౌనంగా ఉండిపోయాను

"ఒరేయ్ డేవిడ్, లలిత మా పెళ్ళి విషయం తేల్చుకోవడాన్కి రేపు ఉదయాన్నే ఇక్కడికి వస్తుంది తన మొహం చూస్తూ నేను తనని పెళ్ళి చేసుకోను అని చెప్పలేను అందుకే నేను వెళ్ళిపోతున్నాను బహుశా నీవన్నట్లు పారిపోతున్నానేమో ?" అన్నాను చివరికి

"కానీ నీవు లలితను ప్రేమిస్తున్నావు !" అన్నాడు డేవిడ్ కఠినకంగా వాడి కళ్ళలో నా పట్ల మొదటిసారిగా అసహ్యం కన్పించింది

"తెలుసు కానీ నేను ఏమీ చెప్పలేను !"

"అయితే బయల్దేర వలసిందేనా ?"

"ఊ !"

"నీ యిష్టం " అంటూ వంట ఇంటికేసి నడిచాడు డేవిడ్ వాడి వెనుకే నేనూ అడుగులేశాను నెమ్మదిగా

"అమ్మా ! వాడ్ని త్వరగా బయల్దేరి రమ్మని టెలిగ్రాం ఇచ్చారు వాడి కంపెనీ వాళ్ళు వాడు ఇప్పుడే బయల్దేరుతాడు " అన్నాడు, వాళ్ళఅమ్మ గారితో

ఆమె నా ఆకస్మిక ప్రయణానికి నొచ్చుకుంటూ గ్యాస్‌స్టవ్ వెలిగించి వంట మొదలు పెట్టింది గబగబా

వంట తయారయి నేనూ, డేవిడ్ ఇద్దరం భోజనం ముగించే సరికి ఆరున్నర అయిపోయింది

సూట్‌కేస్ సర్దుకుని " డేవిడ్ పెళ్ళికి తప్పక వస్తానమ్మా !" అని డేవిడ్ వాళ్ళఅమ్మగారికి చెప్పి బయల్దేరారు

సూట్‌కేస్ పట్టుకుని డేవిడ్ నా వెనుక మోటారు సైకిల్లో కూర్చున్నాడు ఆట్టే సమయం లేకపోవడంవల్ల అడ్డదారిన చాల వేగంగా పోనిచ్చాను మోటారు సైకిల్ను

మేం స్టేషను చేరుకునేసరికి టిక్కెట్ కౌంటర్ల వద్ద హనుమంతుడి తోకను పోలిన క్యూలు పొడుగ్గా వున్నాయి. ముందు నిలబడ్డ ఓ వ్యక్తిని రెక్వెస్టు చేసుకొని భువనేశ్వర్‌కు ఓ టిక్కెట్ తీసుకొని వచ్చేశాడు డేవిడ్

ఒకటవ నెంబరు ప్లాట్‌ఫారంమీద సిద్ధంగా ఉంది తిరుమలా ఎక్స్‌ప్రెస్ ఓ టీ సీ ని కలుసుకుని ఓ బెర్తు సంపాదించాడు డేవిడ్ ఒక రిజర్వేషను కంపార్టు మెంటులో నా సూట్‌కేస్ ఆ కంపార్టుమెంటులో పెట్టేసి క్రిందికి దిగివచ్చాను

"ఒరేయి రాజిగా ! నీకు లలితమీద ఎందుకు ఆసక్తి తగ్గిపోయింది?"

"ఇంట్రస్టు తగ్గిపోలేదురా కానీ కానీ నీలా నిజం చెప్పకుండా ఉండలేను నాకు లలిత మీద నిజంగానే కసిగా వుంది ! అడ్డదారులు త్రొక్కి ఘరానాగా బ్రతికేవారికి ఇచ్చే విలువ నిజాయితీగా సజావుగా బ్రతికేవారికి ఇవ్వని మనుషుల జాబితాలో ఆమెకూడా వుంది కాబట్టి !"

"మనం ఇప్పుడు రైల్వేస్టేషనుకు త్వరితగతిన రావడాన్కి వచ్చింది ఏ దారిరా ?"

"అడ్డదారిన !" అన్నాను నేను చికితుడ్నయి వాడి ప్రశ్న నాలో అలజడిని రేకెత్తించింది, వాడెప్పుడూ అర్థ విహీనమైన చచ్చు ప్రశ్నలు వేయడు

"అడ్డదారులు త్రొక్కినవారు ఈ ప్రపంచంలో ఎవరూ ఉండరేమోరా ? రేపు లలితతో నీ నిర్ణయాన్ని ఫేస్ టూ ఫేస్ చెప్పలేక ఇలా వెళ్ళిపోవడం కూడా అడ్డదారి త్రొక్కడమే కావచ్చు స్వార్థం లేనిది మానవుడు లేడు, ప్రపంచంలేదు అప్‌టూ సర్టన్ లిమిట్సు సెల్ఫిష్‌నెస్ ఈజ్ నాట్ ఎ సిన్ "

"కానీ డేవిడ్, నా వుద్దేశ్యంలో మనల్ని కష్ట పెట్టిన వాళ్ళని అవసరం అయితే బాధపెట్టితీరాలని తనకు మాలిన మంచితనం మనకి బాధల్ని తప్ప మరేం ఇవ్వదు అందుకే నేను ఈనాడు ఇలా ప్రవర్తించాల్సి వచ్చింది. నన్ను ఆనాడు వాళ్ళందరితో పాటు లలిత ఎంత బాధ పెట్టిందో ఎన్ని సంఘర్షణ లకు గురిచేసి ఎంతకాలం బాధపడేలా చేసిందో నాకు తెలిసినంత బాగా ఎవరికి తెలుసు ?" అన్నాను ఆక్షేపణగా

"తన కాబోయే భర్త, తన సర్వస్వం మంచి పొజిషన్ సంపాదించుకోవాలని అనుకోవడం, మంచి హోదాలో ఉండాలని అనుకోవడం వలన స్వార్థ పరురాలయిందా లలిత ? సుఖంగా, హాయిగా కాలం గడపాలని అనుకోవడం తప్పా ? సుఖంగా, హాయిగా జీవించాలని ప్రతి స్త్రీ కోరుకుంటుంది అందులో నాకు తప్పేమీ కన్పించలేదు

అన్నట్లు స్వార్థపరులు కాని దెవరు ? స్త్రీ

యూనివర్సిటీ రోజులలో నిన్ను ప్రేమించిన నళినిని నీవు నిర్లక్ష్యంగా చూడలేదా తను గొప్ప అందగత్తె కాదని గొప్ప హోదాను సంపాదించుకోలేకుండా వున్నావని నిన్ను ఆనాడు లలిత కొద్దిగా నిర్లక్ష్యంగా చూడడం తప్పయిందా ? వాళ్ళందరూ ఆనాడు అలా ప్రవర్తించినందుకే నీవు ఈనాడు ఈ పొజిషన్ సంపాదించుకోగలిగావని నా నమ్మకం

అందంగా, ఆక్టివ్‌గా ఉండే నిన్ను ప్రేమించిన నళినిని నీవు నీ నిర్లక్ష్యంతో గాయపరచడాన్ని నీవు మరచిపోయినా నేను ఎలా మరచిపోతాను ?''

అంటూ ఊపిరి పీల్చుకోవడాన్కి ఆగిన డేవిడ్ స్వచ్ఛంగా నవ్వుతున్నాడు

నా వెన్నుమీద అజ్ఞాత వ్యక్తి ఎవరో చెళ్ళన కొరడాతో కొట్టినట్లు అయింది నన్ను ప్రేమించి భంగపడిన నళిని రూపం నా కళ్ళముందు మెదిలింది

చక్కగా చదువుకుంటూండిన హుషారయిన అమ్మాయి నళిని కానీ ఆమె పెద్ద రూపవతికాదు నాతో స్నేహంగా ఉండేది చొరవ తీసుకుని నాకు ప్రేమలేఖ వ్రాసింది ఒకనాడు అయితే నాలో ఆమెపట్ల ఆ భావం లేదు నాలో ఆ ఇంప్రెషన్ కలిగించిన యువతి లలిత మాత్రమే

నా నిర్లక్ష్యమే ఆమె కాలేజి మానెయ్యడాన్కి కారణం అని నాకు చూచాయగా జ్ఞాపకం ఆ తరువాత ఆమె కావలిలోని జవహర్ భారతి కాలేజిలో చదువుతూ వుందని విన్నాను అంతకు మించి తరువాత విషయాలు తెలియవు నాకు

''ప్రపంచంలో ప్రతిమనిషీ ఎక్కడో ఒకచోట అడ్డదారిన నడవక తప్పదురా నాన్నా ! అయితే అన్నీ ఒక్కలాంటివి కావనుకో మొత్తానికి నీవు ఇలా ద్వేషభావాల్ని కలిగియుండడం నేను సహించలేక పోతున్నాను 'అకారణ క్రోధో వైవస్వతో రాజా' లాంటి అత్యుత్తమ చిత్రాలను సమాజానికి అందించిన శాంతి కాముకుడైన ఆర్టిస్టువు నీవు నీ మనసులో కోపం, ద్వేషం ఉండడం నాకు దుఃఖాన్ని కలిగిస్తోంది కూడా !''

అన్నాడు డేవిడ్ తన మాటలతో నాకు ఫినిషింగ్ టచ్ ఇస్తూ

రైలు కూతపెట్టింది అప్పటికే ఆఖరి గంట కొట్టేశారు

''డేవిడ్ ! నళిని ఇప్పుడు ఎక్కడ ఉంది ?'' అని అడిగాను ఎక్సైటెడ్‌గా

''ఢిల్లీలో. తన భర్త వద్ద !''

రైలు కదిలింది నెమ్మదిగా నేను కంపార్టు మెంటులోకి ఎక్కి తలుపు దగ్గరే నిలబడ్డాను, సంఘర్షణలతో మానసికంగా సతమతమైపోతూ.

''పగ, సాధింపు, ద్వేషాలకన్నా క్షమ గొప్పదని నా అభిప్రాయంరా రాజా !'' అన్నాడు డేవిడ్ ట్రెయిన్‌తోపాటు అడుగులేస్తూ

ఆలోచనల బరువుతో దిగాలు పడిపోయిన నేను జవాబు చెప్పేలోగానే రైలు వేగం అందుకుంది

''గుడ్ బై రాజా !''

''గుడ్ బై డేవిడ్ !''

డేవిడ్ ప్లాట్‌ఫారంమీద నిలబడి చేయి ఊపుతూ దూరం అయిపోతున్నాడు కానీ వాడి మాటలు నా హృదయాంతరాంతరాలలోకి చొచ్చుకుని పోతున్నాయి

హఠాత్తుగా నాకు జ్ఞానోదయం అయినట్లుగా హృదయం ప్రశాంతంగా తయారయింది

''నేను ఇప్పుడు వెళ్ళను ! వెళ్ళలేను !! లలితను అసలు వదులుకోలేను !'' అని పైకే అనుకుంటూ వేగం అందుకున్న రైల్లోంచీ దూకెయ్యడాన్కి ప్రయత్నించాను

''ఆగండి !'' అని ఎన్నో ఏండ్లుగా పరిచయం వున్న తియ్యటి కంఠస్వరం కంగారుగా విన్పించేసరికి తెలివి తెచ్చుకుని ఒక్క అడుగు వెనక్కివేసి ఆ కంఠస్వరం విన్పించినవైపు చూశాను

''పరుగెడుతోన్న రైల్లోంచీ దూకి కాళ్ళూ చేతులూ విరగ్గొట్టుకోవడమో, ప్రాణాలు పోగొట్టుకోవడమో అవివేకం అవుతుంది దిగేయాలంటే గొలుసు లాగండి దిగిపోదాము !'' అంది నా సూట్‌కేస్ ప్రక్కన కూర్చునివున్న లలిత

''లలితా ! లలితా !! మై లలితా !'' అని పిచ్చివాడిలా అరుస్తూ ఒక్క గెంతులో ఆమె దగ్గరకు చేరుకున్నాను సీట్లోంచీ లేచిన లలిత ఆ ఉద్రేకంలో పరిసరాలు మరచిపోయి నా చేతులలో వాలిపోయింది.

కంపార్టుమెంటులోని కొంతమంది ప్రయాణీకులు మా దగ్గరగా గుమికూడి సినీమా చూస్తున్నట్లు చూస్తున్నారని రెండు నిముషాల తరువాతగానీ మాకు తెలియలేదు సిగ్గుపడిపోయి సూట్‌కేస్‌కు చెరోవైపున కూర్చున్నాము తెలివి తెచ్చుకుని

రైలు రేణిగుంటలో ఆగడాన్కి అట్టేసేపు పట్టలేదు లలితతో కలిసి రైలు దిగేసి టికెట్ కాన్సిల్ చేసుకుని స్టేషను వెలుపలికి వచ్చి ఓ టాక్సీ ఎక్కి అర్జంటుగా తిరుపతి పోనివ్వమని చెప్పాను

''అవునూ నేను ఈ రైలు ఎక్కుతానని నీకెలా తెలుసు ? అసలు నీవెలా కంపార్టుమెంటులోకి వచ్చావు ?'' అని అడిగాను నేను లలితకు దగ్గరగా జరిగికూర్చుంటూ

''గాంధీ రోడ్‌లో ఓ ఫాన్సీ షాపులో ఏదో షాపింగ్ చేసుకుంటున్నాను ఇంతలో మా ఫ్రెండ్ ఎలిజా కన్పించి ''మీ రాజా రైల్వేస్టేషన్ దగ్గర కనిపించాడు'' అంది నా గుండె ఆగిపోయింది చాల వరకూ అర్థం అయిపోయింది నీ మానసిక పరిస్థితి

ఒకసారి చేసిన పొరపాటు మళ్ళీ చేయడం ఇష్టం లేక టాక్సీలో నేరుగా స్టేషనుకు వచ్చేశాను అప్పటికే మీరు ఆ కంపార్టుమెంటు దగ్గర నిలుచుని సీరియస్‌గా డిస్కస్ చేస్తున్నారు నేను సంకోచించకుండా ఆ పెట్టెలో ఎక్కేశాను నీ సూట్‌కేస్ నాకు బాగా గుర్తే దాని ప్రక్కనే కూర్చునేశాను నన్ను మీరు గమనించనే లేదు !''

అంటూ కొద్దిగా నవ్వింది లలిత అయితే ఆమె కళ్ళ నుండీ రెండు అశ్రుకణాలు జాలువారాయి బహుశా ఆనంద బాష్పాలేమో ?


''నేను నిన్ను రైల్లో కూడా రెఫ్యూస్ చేసి వుంటే ?'' అని చిలిపిగా అడిగాను తన కన్నీళ్ళు తుడుస్తూ


''రైల్లోంచీ దూకి చచ్చిపోయి వుండే దాన్ని అంది లలిత సీరియస్‌గా

నేను లలిత నోటిని మృదువుగా మూసి మరో చేత్తో ఆమె తలను నా గుండెల మీదికి తీసుకున్నాను

లలిత తృప్తిగా కళ్ళు మూసుకుంది నా గుండె తృప్తితో నిండింది వేగంగా వెళ్తున్న టాక్సీలోకి వస్తున్న చల్లని గాలి మమ్మల్ని ఆశీర్వదిస్తున్నట్లుగా అన్పించింది నాకు

[అయిపోయింది]





కొత్తగొంతులు

టి.యల్. కాంతారావు

మనిషి మనిషి
వరి మళ్ళల్లో ఈదే
చిరు ఆకాశాల్నీ చిట్టివరిగల్నీ చూడు
ఆనందపు రంగులు
చైనా వియత్నాం జపాన్ పొలాల్లో
ఎక్కడైనా
ఆవేకదు
మనిషి మనిషి
ఉప్పు ఏ భాషలోనైనా
ఉప్పుగానే ఉంటుంది.

— ఇస్మాయిల్

స్నేహానికి అభిప్రాయభేదంతో ముడిపెట్టకుండా స్వచ్ఛమైన హృదయాన్ని అందివ్వటం ఇస్మాయిల్‌గారిలోని ప్రత్యేకత. చుట్టూ ఎంత సంక్షోభం ఉన్నా, సిద్ధాంతాలను గురించి ఎన్ని రాద్ధాంతాలు జరుగుతున్నా మౌనంగా కవిత్వం రాసుకుంటూపోవటం ఆయన విశిష్టత.

1972లో చెట్టు నా ఆదర్శం, 1976లో మృత్యు వృక్షం కవితా సంకలనాలను ప్రచురించి, 1980లో మరికొన్ని కొత్త కవితలతో పై రెండు సంకలనాలను జతపరిచి చిలకలు వాలిన చెట్టు కవితా సంకలనాన్ని వేశారు. ఈ కాలంలో ఇస్మాయిల్‌గారిమీద, వారిలాంటి కొంతమందిమీద కవిత్వానికి సంబంధించినంత వరకూ కొన్ని అభిప్రాయాలున్నాయి. వారు సమాజం కోసం రాయటంలేదని, వారి కవిత్వంలో అస్పష్టత ఎక్కువని ఇత్యాదులే మరికొన్ని అభిప్రాయాలు.

కవిగా ఇస్మాయిల్‌గారికి వారివైన కొన్ని అభిప్రాయాలున్నాయి. అందులో మొదటిది కవిత్వం వ్యక్తి వ్యాపారమని; రెండవది కవిత్వంలో రాజకీయాలు అనవసరమని. ఇవి రెండూ ఇస్మాయిల్‌గారి దృఢమైన నమ్మకాలు. ఆయన విశ్వాసాలను అంగీకరించినా, అంగీకరించకపోయినా ఆయన కవిత్వంలో అస్పష్టతకు ఆస్కారంలేదు. ఏ కవిత్వమైనా చదవంగానే అర్థం అయిపోవాలి అనే వాదంలో నాకు నమ్మకం లేదు. అర్థం ఆవటం అనేది ఒక గొప్ప విషయం అయితే కావచ్చుకాని వెంటనే అర్థం కాకపోవటమనేది కవిత్వ బలహీనత మాత్రం కాదు.

ఇస్మాయిల్‌గారు తన కవిత్వానికి ఒక మానిఫెస్టో ఏమీ ప్రకటించుకోలేదు. ఆయన మానిఫెస్టో అల్లా నాకర్థం అయినంతవరకూ కవిత్వం రచించిన వాడే కవి అవుతాడని. ఒక కవిని కవిగా అంగీకరించటానికి ఇస్మాయిల్‌గారికి భావదృక్పథం ఏమీ అడ్డంరాదు. నగ్నమునికి, ఇస్మాయిల్‌గారికి కవిత్వ వస్తుపరంగా ఎక్కడా పోలికలేదు. అయినా నగ్నమునిని ఇస్మాయిల్‌గారు అభినందించటంలో ఒక ఔన్నత్యం కనబడుతుంది. ఆ ఔన్నత్యం సిద్ధాంతానికి సంబంధించినది కాదు; కళకి, జీవితానికి సంబంధించినది.

ఇస్మాయిల్‌గారు ప్రకృతి ప్రతి కదలికని పదచిత్రంగా మలచగలిగిన భావుతగల కవి. ఆయన కవిత్వం సమాజంలోని వేదనకు చెందిన ఒక కోణాన్ని స్పృశించకపోయినా విశాల మానవ జీవితంలోని మరో కోణాన్ని గాఢంగా పెనవేసుకొన్నది. దానికి వ్యక్తి వాదమనో, అనుభూతి వాదమనో మరో నాదమనో పేరు పెట్టవలసిన అవసరం లేదు. అనుభూతికి భావుకతను మేళవించి కళాత్మకమైన కవితాకృతిని సృష్టించిన వాడు ఇస్మాయిల్‌గారు.

ఇస్మాయిల్‌గారి కవితా వస్తువుల్ని గురించి, కవిత్వ తత్త్వాన్ని గురించి చెబుతూ హనుమయ్యగారు ఇట్లా అంటారు. ''మార్మిక ప్రతీకలై జీవిత రహస్యాలను, నిత్య సత్యాలను రసవత్తరంగ పరోక్ష ప్రవచనం చేస్తై. పాఠకుణ్ణి మానవత్వం వైపు ప్రబోధిస్తై. ఊర్ధ్వ ద్వారాలను తెరచి అధిభౌతిక సత్యాలపట్ల అవ్యక్తమైన తియ్యని ఆరాటాన్ని రలిగిస్తై. వీటన్నిటిని హృదయంగ భరించిన రచయిత వివిధవస్తులకు లోనయ్యే మానవుని పట్ల మహత్తర సౌభ్రాతృత్వం, సానుభూతిని



శ్వాశిస్తూ, భావ సంకుచితత్వంపట్ల ద్వేష రహితమైన వ్యంగ్యాన్ని వెల్లడిస్తూ, అదృశ్యంగ పాఠకుడికి ముందు నడుస్తాడు.''

నాణేనికి రెండు పార్శ్వాలున్నట్లుగానే జీవితానికి కూడా రెండు పార్శ్వాలు ఉన్నాయి. ఒకటి జడం : రెండవది చైతన్యం. సమస్త పరిధుల్ని అధిగమించిన చైతన్యం నిజమైన జీవితంలో కనిపిస్తుంది. హృదయపు తలుపుల్ని మూసేసి ఉన్నచోటే చాలనుకోవటం జడత్వం. తాను చెప్పే భావాన్ని ప్రతీకాత్మకంగా ధ్వనింప చేస్తాడు ఇస్మాయిల్‌గారు.

''విగిర్చె చెట్టుకి
ఎగిరే పిట్ట ఆదర్శం :
పత్రాన్ని విదిల్చి
పైకెగరాలని ప్రయత్నం.
కదలక మెదలక
కప్పులు మూసుకుని
నిద్రపోయే
క్షుద్ర గృహాలకు
అతీతంగా ఎగురుతుంది.''

ఇస్మాయిల్‌గారు కవిత్వంలో వస్తువులన్నీ అంతర్గతంగా మానవ జీవితాన్ని ధ్వనిస్తాయి; జీవితానుభూతిని రగిలిస్తాయి. స్వతహాగా ఇస్మాయిల్‌గారు వివాదంలోకి దిగరు. కవిత్వాన్ని గురించి, దాని సిద్ధాంతాన్ని గురించి ఇటీవల ఇస్మాయిల్‌గారు విమర్శింపబడటం విమర్శించటం రెండూ జరిగాయి. తల వొంచుకుపోయేవాడిమీద గడ్డలు వేస్తే ఊరుకోకపోవటం సహజం. ఇస్మాయిల్‌గారు తన కవిత్వం ద్వారా సామాజిక పరిణామాన్ని ఆశించిన కవి కాదు. అట్లా అని ఆయన ఎక్కడా 'నేను సమాజం కోసం రాస్తున్నానని' చెప్పలేదు. సమాజం కోసం రాసిన ఉత్తమ కలలంటే ఆయనకు రెండో అభిప్రాయం ఎప్పుడూ లేదు. 'అనంతపురంలో గాడెదలు' లాంటి గేయాలు మీదపడిన గెడ్డల మూలంగా వచ్చి ఉంటాయనేది నా వ్యక్తిగత భావన.

కవిత్వానికే కమిట్ అయిన కవి ఇస్మాయిల్‌గారు ఏ కవిగాని, రచయితగాని తనకు తెలిసో, తెలియకో ఒక స్వభావానికి అంకితమవుతాడు. ఇస్మాయిల్‌గారి స్వభావం వస్తుభేదాన్ని అంగీకరించని కవిత్వ దృష్టి. ఆయన స్వభావంమీద ఆయనకు అచంచలమైన విశ్వాసమున్నది.

''ఎరుపెక్కే
ఇవాళ్టి సంధ్య కానీ
నలుపెక్కి వచ్చే
నిరాశాంధం కానీ
నా మనస్సులో
ఆనందపు తెరచాప లెత్తి
అనవరతం సాగిపోయే
ఈ కాంతి పడవల్ని
ఆర్పలేవనకుంటాను.''

★

అలసట చేత ఇంట్లో చదవ లేవా?




గ్లూకోన్-డి ®

ఇది మీరు నమ్మిన గ్లాకోస్లెజ్-డి యొక్క కొత్త పేరు

ఆదనపు శక్తికోసం—అలా అతనికి కావలసినప్పుడు

సేద తీర్చడానికి, చల్లదనానికి శక్తినిచ్చే గ్లూకోన్-డి. గ్లాక్సో కంపెనీ నుంచి వచ్చిన విటమిన్-డి మరియు కాల్షియం ఫాస్పేటులతో బలపరచబడిన అసలైన గ్లూకోజ్ పౌడరు. దాన్ని ఏ పానీయం లోనైనా సరే కలపండి—పళ్లరసం, పాలు, టీ, కాఫీ, నీరు. లేకపోతే దేనితో కలపకుండా అలానే తీసుకోండి. శక్తి అలా ఉరకలు వేస్తూవచ్చే అనుభూతిని పొందండి.

అందరికీ పరిచయమున్న అదే ఆకుపచ్చ ప్యాక్‌లో దొరుకుతుంది.



HTB-CLL-7200-TC

గ్లూకోన్-డి ® నమ్మకంగా తిరిగి శక్తి నిచ్చే **గ్లాక్సో** వారి తయారీ



'సింహం నవ్వింది'లో ఎన్. టి. రామారావు

సినిమా విశేషాలు

-జి. వి. జి.

"ముగ్గురమ్మాయిల మొగుడు"లో ముద్దుగుమ్మ ముచ్చట్లు

గోపాలరావు (సత్యనారాయణ) తన బంగళాకు సూర్యం (చంద్రమోహన్)ను తీసుకొచ్చాడు. తన కూతురు సంగీత (అరుణ)ను పిలిచి, "చిట్టీ ! ఎవరొచ్చారో చూడమ్మా ?" అన్నాడు.

సంగీత తేరిపార చూసింది. 'ఎవరీ బాటసారి?' అంది.

"బాటసారి కాదమ్మా ! భావి కళాకారుడు. పేరు సూర్యం."

"నమస్తే !" అంటూ సంగీత చేతులు జోడించేసరికి ఆమె చేతనున్న బంతి ఎగిరి టపీమని సూర్యం నెత్తిన పడింది. "సారీ. అండీ ! మాపిచ్చి బంతి మిమ్మల్ని లైక్ చేసినట్లుంది. ఏమనుకోకండి," అంది సంగీత.

సూర్యం తల గోక్కుంటూ, "మీ అమ్మాయి గారాండీ ?" అడిగాడు గోపాలరావును.

"ఏం ? అమ్మమ్మలా ఉన్నాన్నా ?" అంది సంగీత.

గోపాలరావు గంభీరంగా "ఇది నా మూడో కూతురు. పేరు — సంగీత. బి.యే., రెండో సంవత్సరం తప్పబోతోంది," అన్నాడు.

"నా పరువు తీస్తున్నారు, డాడీ !' అంది సంగీత గోముగా.

ఇంతలో గోపాలరావు తన నౌకరు జోగినాధం (రాళ్ళపల్లి)ని పిలిచాడు. జోగినాధం వస్తూనే "ఏం జరిగింది? జరగకూడనిది ఏమైనా జరిగిందా, బాబుగారూ ? ఈ జోగినాధం మీ అండనుండ మీ మీద ఈగకాదు; దోమ కూడా వాలనివ్వను ... అభయరవం !" అన్నాడు రామబంటులా.

"ఒరేయ్ ! అక్కర్లేకపోయినా సరే — డైలాగ్‌లు చెప్పి ప్రాణం తీసేస్తున్నావ్ ... నువ్వేం అభయహస్తం ఇవ్వక్కర్లేదు. ఈయన సామాన్లు కార్లో ఉన్నాయి. వెళ్ళు !" అన్నాడు గోపాలరావు.

వెళ్తున్న నౌకరువంక సూర్యం ఆయోమయంగా చూస్తూ, "ఏమిటి సార్! మీనౌకరు అదో మాదిరిగా ఉన్నాడు ?" అని అడిగాడు.

గోపాలరావు సగర్వంగా మీసాలు దువ్వుకుంటూ, "వాడా ? నేను హరిశ్చంద్రుడు వేసే రోజుల్లో నా పక్కన నక్షత్రకుడుగా వేసేవాడు. అప్పట్నుంచి నన్ను నక్షత్రకుడిలా పట్టుకొని, మా ఇంట్లోనే ఉంటున్నాడు ...వాడు — ఏం చెప్పినా నటిస్తూ చెప్పి, అది మనకు అర్థం కాదేమోనని చివరికి ఆ రసంపేరు కూడా చెప్తాడు."

ఏం చెప్పాలో తోచక "బాగుందండి. మీ ఇల్లంతా చాలా కళామయంగా ఉంది," అన్నాడు సూర్యం పొడిగా నవ్వుతూ.

సంగీత ముక్కుమీద వేలు వేసుకుంది. "ఏమిటే బాటసారి సామానుతోనే వచ్చేశాడు.?"

"అది కాదమ్మా. కళా సాధన చేస్తూంటే, ఇల్లుగలవాళ్ళు ఇల్లు ఖాళీ చెయ్యమన్నారట. పోన్లే పాపం— మనింట్లో ఉంటాడని నేనే తీసుకొచ్చాను," అన్నాడు గోపాలరావు.

సంగీత, గిరుక్కున సూర్యం వంక తిరిగింది. "ఒక చిన్న టెస్ట్. నేనొక పొడుపు కథ చెప్తాను. అది విప్పండి. అప్పుడే మీకు ప్రవేశం... సురాసుర కత్తులు— మురారి కత్తులు— రాజులు తెత్తురు — రాణుల కీత్తురు... ఏమిటది ?"

సూర్యం ఠపీమని సమాధానం చెప్పాడు : "మొగలిపువ్వు."

'ముందడుగు'లో జయప్రద





''అబ్బాయి సినిమా వేషాలకోసం ప్రయత్నిస్తున్నాడు– అదృష్టం ఉంటే రోజుకి లక్షరూపాయలు సంపాదిస్తాడు! మంచి సంబంధం, ఒప్పుకో!''

''వెరీగుడ్! ఫెంటాస్టిక్! స్వాగతం... సుస్వాగతం!'' అంటూ మేడమెట్లవైపు చూపించింది సంగీత.

సూర్యానికి అది కలో నిజమో అర్థం కాలేదు.

ఎ. పార్థసారథి సమర్పించే నాగార్జున పిక్చర్స్ ''ముగ్గురమ్మాయిల మొగుడు'' చిత్రానికి తోటకూర ఆశాలత కథను, పూసల సంభాషణలను రాశారు. రేలంగి నరసింహారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో రాకేష్ నిర్మాత.

''కల్యాణ వీణ'' ప్రారంభోత్సవం!

''ఏకలవ్యుడికీ — నాకూ ఏదో అనిర్వచనీయమైన సంబంధముంది. ఆచిత్ర నిర్మాణంలో నాతో పాటు మా యూనిట్‌లోని వారంతా ఎంతో దీక్షతో కృషి చేశారు. ఇక, కృష్ణగారు, వారి సోదరులు ఇచ్చిన సహకారం ఇంతా అంతా కాదు. ఆ చిత్రం ఆర్థికంగా అనుకున్నంత విజయం సాధించక పోయినా—ఏకలవ్యుడి గొప్పదనాన్ని ఈ తరానికి తెలియజేయగలిగాననే తృప్తి నాకు మిగిలింది. ఆ ఉత్సాహంతోనే మా హీరో కృష్ణతో మరో భారీ పౌరాణిక చిత్రాన్ని నిర్మించాలనుకున్నాను. జూన్‌లో కాల్‌షీట్లు ఇచ్చారు. ఆయనతో ఈ సంవత్సరంలోనే చాలాకాలంగా నేను అనుకుంటూ వచ్చిన 'మాణిక్యవీణ' చిత్రాన్ని భారీ ఎత్తున తీస్తాను. ఈలోగా వర్తమాన తారాగణంతో గిరిధర్ దర్శకత్వంలో 'కల్యాణ వీణ' చిత్రాన్ని విడుదలచేస్తాను'' అంటూ నిర్మాత ఎం. ఎస్. రెడ్డి ఇంకా ఇలా తెలియజేశారు. ''ఇది వరకటి నా చిత్రాలన్నీ పాటలన్నిటికన్నా చక్కని సంగీత, సాహిత్యవిలువలు సంతరించుకున్న చిత్రం 'కల్యాణ వీణ'. పవిత్ర ప్రేమకు పరీక్షలు తప్పవన్నది దీని కథాంశం. సుమన్, సుధాకర్—అరుణ, కవితల మధ్య కథ పరిభ్రమిస్తుంది. ఎన్నో మలుపులతో కొత్తపోకడ గల దీన్ని ఒక నవలారూపకం అనొచ్చు. మల్లెమాల సాహిత్యం, సత్యం సంగీతంతో లోగడ వచ్చిన నా చిత్రాలలోని పాటలన్నీ హిట్స్ అయ్యాయి. ఈ చిత్రంలోని పాటలన్నీ సూపర్‌హిట్స్ అయితీరుతాయనుకుంటాను. కృషిమీద నమ్మకమున్న వ్యక్తిని నేను...ఇదివరకు మా సంస్థలో ఆపరేటివ్ కెమెరామన్‌గా పనిచేసిన ప్రసాద్‌బాబు ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడు. భాస్కరరాజు ఆర్ట్ డైరెక్టరు. ఫిబ్రవరి 10 నుంచి మార్చి నెలాఖరులోగా మన రాష్ట్రంలోనే షూటింగ్ పూర్తవుతుంది. మేలో విడుదల చేయాలనుకుంటున్నాను. ఈ చిత్రంలో ఇంకా — నూతన్‌ప్రసాద్, శుభ, అన్నపూర్ణ, కృష్ణవేణి, సుమంగళి, సి. హెచ్. కృష్ణమూర్తి, కె. కె. శర్మ పాల్గొంటున్నారు.''


విష్ఠా ఫిలిం అవార్డులు 1982

విజయవాడ ఫిలిం జర్నలిస్టుల అసోసియేషన్ నిర్వహించిన 1982 వ సం. రం ఫిలిం బ్యాలట్‌లో ఈ క్రిందివారు 'ఉత్తములు'గా ఎన్నికైనారని ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ తుర్లపాటి కుటుంబరావు తెలియ చేస్తున్నారు.

1. ఉత్తమ చిత్రం : మరోమలుపు. 2. ఉత్తమ దర్శకుడు : శ్రీ వేజెళ్ల సత్యనారాయణ (మరోమలుపు). 3. ఉత్తమ సంభాషణల రచయిత : శ్రీ పరుచూరి, శ్రీ గోపాలకృష్ణ (మరోమలుపు). 4. ఉత్తమ సంగీత దర్శకుడు : శ్రీ రమేష్‌నాయుడు (మేఘసందేశం). 5. ఉత్తమ ఛాయా దర్శకుడు : శ్రీ సెల్వరాజ్ (మేఘసందేశం). 6. ఉత్తమ నటుడు : శ్రీ గుమ్మడి (ఏకలవ్య). 7. ఉత్తమ నటి : కుమారి శ్రీదేవి (దేవత).

బ్యాలట్ విజేతలకు విజయవాడ ఫిలిం జర్నలిస్టుల అసోసియేషన్‌వారు తమ అభినందనలు తెలియజేస్తున్నారు.







'కిరాయికోటిగాడు'లో కృష్ణ, శ్రీదేవి

"వేరింటి కాపురం"

"ముగ్గురమ్మాయిల మొగుడు" చిత్రం విడుదలానంతరం నిర్మాత ఎ. సారథి మార్చిలో ప్రారంభించే నాగార్జున పిక్చర్స్ "వేరింటి కాపురం" చిత్రం ఒకే షెడ్యూల్లో పూర్తవుతుంది. కె.వాసు దర్శకుడు.




ఆకతాయి కాలేజీ అబ్బాయిల అందమైన ప్రేమ కధ

విశాఖపట్నం వంటి ఓ మహాపట్నంలో కాలేజీలో చదువుతున్న అందమయిన ఆకతాయి అబ్బాయిలు నలుగురు—మోహన్, గోపి, మూర్తి, కృష్ణ, నాలుగు వాటాలున్న ఓ ఇంట్లో ఓ వాటా సొంతం చేసుకున్నారు. అందమైన ఓ అమ్మాయిని సొంతం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతున్న ఆ నలుగురు ఓ మాష్టర్ ప్లానువేసి ఓ వాటాలో ఉంటున్న అమాయక చక్రవర్తిని ఇల్లు ఖాళీచేయించారు. ఎన్నో ఇక్కట్లుపడి ఓ ఆడపిల్ల తండ్రిని ఆ వాటాలో ప్రవేశ పెట్టారు. కాని ఆ ముసలి తండ్రికి వున్నది ఒక్కటే కూతురు కావటంతో ఆ నలుగురు అబ్బాయిలకు అసలు కష్టాలు ప్రారంభమయ్యాయి. ఆ అమ్మాయికి—సీతకి దగ్గరవ్వడానికి ఎవరికి వారు తమకు తోచిన చిట్కాలు ప్రయోగించ సాగారు. ఒక రోజున ఏం జరిగిందంటే—నలుగురు రూంమెట్స్‌లో ఒకడైన మోహన్ పెరట్లోని భావిదగ్గర స్నానం చేస్తున్నాడు. ఆ అమ్మాయి తల్లి జోగులాంబ బావి నుండి నీళ్లు తీసికెళ్తోంది. అంతలో రాకెట్లా దూసుకొచ్చాడు మూర్తి. చీరల ప్యాకెట్టు ఆమె చేతులోపెట్టి కాళ్ల మీద పడ్డాడు. ఈ హఠాత్పరిమాణానికి కంగారు పడిన ఆమె, "అయ్యయ్యో ... ఏమిటయ్యా ఇది " అంటూ వెనుకకు రెండు అడుగులు వేసింది.

"చెప్తాను..." అంటూ మెల్లగా లేచి "మీరు అచ్చం మా మేనత్తలాఉన్నారండీ...ఈ రోజు ఆవిడ చనిపోయిన రోజు" అంటూ కల్లిబొల్లి కబుర్లు ప్రారంభించాడు మూర్తి.

"అలాగా, అయ్యో పాపం ..." అంటూ బోలెడు జాలిపడిందామె. దానితో తన నాటకం బాగా రక్తికడుతోందని గ్రహించిన మూర్తి మరో అడుగు ముందుకేసి, "నన్ను ఆశీర్వదించండిఅత్తయ్యగారూ" అని వరుస కలిపివేశాడు. కళ్ళ ముందు జరుగుతున్న ఈ నాటకం చూసి ఉలిక్కి పడ్డాడు స్నానంచేస్తున్న మోహన్. ఇక తాను ఆలస్యం చేస్తే మూర్తి మంచి కుర్రవాడుగా ఆమె హృదయంలో పాగా వేస్తాడని భయపడి చేతిలోని నీళ్లచెంబుని దభేలుమని క్రింద పడేసి, హుటా హుటిన ఆమె దగ్గరకెళ్లి, "మీరు వాడి మేనత్తకాదు. నామేనత్తలా ఉన్నారండి. వాడికి చీరతెమ్మని డబ్బులిస్తే మీకు దక్షిణం పెట్టేస్తున్నాడు, మీరు నన్ను దీవించండి అత్తయ్యగారూ..." అంటూ మోహన్ దబేలుమని ఆమె కాళ్లమీద పడ్డాడు.



'రెండుజెళ్ల సీత'లో నరేష్

ఈ పరిస్థితికి ఆమేకాదు, అప్పుడే వచ్చిన గోపి కృష్ణ కూడా అవాక్కయిపోయారు.

ఆ తర్వాత ఏం జరిగింది? ఆ నలుగురులో ఎవరు జోగులాంబ అభిమానాన్ని సంపాదించారు? ఆమె ద్వారా ఆమె కూతురికి ఎవరు దగ్గరయ్యారు? ఈ ప్రశ్నలకు సమాధానం "రెండు జెళ్ల సీత" లో చూడగలం.

గోపిగా నరేష్, కష్ణగా ప్రదీప్, మోహన్‌గా రాజేష్, మూర్తిగా సుభాకర్, జోగులాంబగా పుష్పలత నటించిన ఈ చిత్రంలో అల్లు రామలింగయ్య, సుధాకర్, సాక్షి రంగారావు, సుత్తివేలు, సుత్తి వీరభద్రరావు, కమలాకర్, మహాలక్ష్మి మిగిలిన ముఖ్య పాత్రధారులు. ఈ చిత్రానికి నిర్మాత: కొగంటి కేశవరావు. దర్శకుడు: జంధ్యాల. ఛాయాగ్రాహకుడు: గోపాల రెడ్డి. సంగీత దర్శకుడు: రమేష్ నాయుడు. నిర్మాణ నిర్వాహకుడు: జయకృష్ణ.

'అభిలాష'లో రాధిక, చిరంజీవి



డైరెక్టర్ జి వి ఆర్. శేషగిరిరావు చిత్రాలు

"విశాఖపట్నం — సాగర్ కంబైన్స్ వారి చిత్రమొకటి, నటి పండరీబాయి భర్త శ్రీరామారావు నిర్మించే శ్రీ రాజరాజేశ్వరీ కంబైన్స్ చిత్రమొకటి — ఈ రెండు సంస్థల చిత్రాలకూ బుక్ అయ్యాను," అన్నారు జి వి ఆర్ శేషగిరిరావు. ఈయన లోగడ "పాపకోసం, సిపాయి చిన్నయ్య, సంబరాల రాంబాబు, బస్తీ కిలాడీలు, మా ఇలవేల్పు, బస్తీ బుల్‌బుల్, నేనూ మనిషినే, పట్టిందల్లా బంగారం, ఆడదాని అదృష్టం, అమ్మాయిల శపధం" చిత్రాలకు ప్రతిభావంతంగా దర్శకత్వం నెరిపారు

రేలంగి నరసింహారావు దర్శకత్వంలో కొత్త చిత్రాలు

"ఇంతకుముందు 'జాతర' చిత్రాన్ని నిర్మించిన సీతారామరాజుగారి కొత్త చిత్రాన్ని నేను డైరెక్ట్ చేయబోతున్నాను పూసల సంభాషణలు రాస్తున్నారు ఫిబ్రవరి 15నుంచి షూటింగ్ ఉంటుంది," అన్నారు రేలంగి నరసింహారావు ఈయన దర్శకత్వంలో 'మరో చరిత్ర' చిత్ర నిర్మాత రామ అరంగణ్ణల్ (ఆండాళ్ ప్రొడక్షన్స్) త్వరలో ఓ చిత్రాన్ని మొదలెట్టబోతున్నారు

'బందిపోటు రుద్రమ్మ'లో కవిత




ఈ సీజనుకై విమల్ సూటింగ్స్‌లో ఎన్నో
ఆహ్లాదకరమైన అంశాలు
విశ్రాంతి కలిగించే నేతలు. కంప్యూటర్‌పై మేచ్ చేయబడిన
ఆహ్లాదకరమైన రంగులు. తరగని నాణ్యతకోసం యూరప్ మరియు
జపాన్ దేశాల ఫినిషింగ్ టెక్నాలజీ.
విమల్ సూటింగ్స్. రోజు ధరించండి.
మీకెంతో నప్పుతయి.
VIMAL®
A RELIANCE PRODUCT
సూటింగ్స్
వర్‌స్టెడ్ • పాలిరిచ్ • లోక్‌ప్రియ
From India's most modern textile plant
ONLY VIMAL



సినిమా

క్షాత్ముడు"గా కృష్ణంరాజు

ఇది శ్రీ భ్రమరాంబిక ఫిలింస్ పతాకం పై ...ఖ చలనచిత్ర పంపిణీదారుడు 'శాయికృష్ణ' ...రావు నిర్మిస్తున్న తాజా చిత్రం పేరు. ...కంలో, అభినయంలో తనదంటూ ఒక ప్రత్యేక ...న బాణీని ఏర్పరచుకున్న కథానాయకుడు ...ష్ణంరాజు ఇప్పటి వరకూ పోషించిన విభిన్నమైన క్లిష్టతరమైన పాత్రను ఈ చిత్రంలో పోషిస్తున్నారు.

"ఉత్తమ నటుడు"గా అవార్డులందుకున్న ప్రభాకరరెడ్డి, ప్రజల నాడి – పరిశ్రమ వేడి తెలిసిన రచయిత కూడా! నాటి "పచ్చని సంసారం," "పండంటి కాపురం," చిత్రాల నుంచి నేటి "కార్తీకదీపం," "గృహప్రవేశం," "కుంకుమ తిలకం" వరకు ఆయన రూపొందించిన చిత్రాలన్నీ దాదాపుగా ప్రజాదరణను – చిత్ర ప్రముఖుల ప్రశంసలను అందుకున్నవే. ప్రేక్షకుల నాడి తెలిసిన ఈ సినీ డాక్టరు పరిశ్రమలోని వేడి కనుగుణంగా కథలు వ్రాయడమో, పరభాషా చిత్రాల కథలు ఎన్నుకోవడమో జరుగుతుంది. ఈ చిత్రానికి డాక్టర్ ప్రభాకరరెడ్డి కథకుడు కావడం మరో విశేషం.

ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న బి. భాస్కరరావు అటు పరిశ్రమకు, ఇటు ప్రేక్షకులకు కొత్తవాడు కాదు. ఈ దర్శకుడు, గతంలో మనుషులు – మట్టిబొమ్మలు, చల్ మోహనరంగ, రాధా మై డార్లింగ్, గృహప్రవేశం, కుంకుమ తిలకం తదితర చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఆయనకు ఏడవది – కాని కృష్ణంరాజుతో మాత్రం తొలి చిత్రమే!



'అడవి సింహాలు'లో కృష్ణంరాజు, కృష్ణ



'రంగుల కల'లో రూప, నరసింగరావు

'డార్లింగ్–డార్లింగ్'లో భాగ్యరాజా, పూర్ణిమాజయరాం

శ్రీ భ్రమరాంబిక ఫిలింస్ పతాకం పై జంధ్యాల దర్శకత్వంలో కేశవరావు నిర్మించిన "రెండుజెళ్ల సీత" డబ్బింగ్, రీ–రికార్డింగ్ తదితర కార్యక్రమాలు పూర్తి చేసుకొని ఒక ప్రక్క విడుదలకు ముస్తాబవుతుండగా మరొక ప్రక్క ఈ చిత్రం ప్రారంభమయింది

జనవరి 26వ తేదీన గోపీ రాసిన "దమ్ముంటే కాచుకోండి, దిల్లుంటే లేచి రండి" అనే పాట రికార్డు చేయడంతో ఈ చిత్రం తాలూకు నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి 27వ తేదీన షూటింగ్ ప్రారంభమయింది ముహూర్తపు షాట్‌కు హీరో కృష్ణంరాజుపై కృష్ణంరాజు సోదరుడు– ప్రముఖ నిర్మాత యు సూర్యనారాయణ రాజు క్లాప్ ఇవ్వగా, శాయికృష్ణ కేశవరావు కెమెరా స్విచ్చాన్ చేశారు

మార్చి 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు రెండవ షెడ్యూలు, ఏప్రిల్ 20 నుంచి 30వ తేదీ వరకు మూడవ షెడ్యూలు, మే 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే షూటింగ్‌తో చిత్రం పూర్తవుతుందని దర్శకుడు భాస్కరరావు చెప్పారు.

కృష్ణంరాజు, జయసుధ, విజయశాంతి, ప్రభాకరరెడ్డి ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కథకుడు డాక్టర్ ప్రభాకరరెడ్డి, సంభాషణల రచయిత ముద్దిపట్ల సూరి, గేయ రచయిత: గోపి, సంగీత దర్శకుడు సత్యం, ఛాయాగ్రాహకుడు: సత్తిబాబు, ఎడిటింగ్ మార్తాండ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం భాస్కరరావు, నిర్మాత కోగంటి కేశవరావు, హాస్యనట సారథి ఈ చిత్ర నిర్మాణ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు సమర్పణ : డాక్టర్ ప్రభాకరరెడ్డి









హిందీ చిత్ర విశేషాలు!

★ కిశోర్‌కుమార్ ఇటీవల బొంబాయిలోని ఒక రికార్డింగ్ థియేటర్‌లో ఒక గీతాన్ని పాడబోయే ముందు తనకు అర్జంట్‌గా ఓ గాంధీ టోపీ కావాలని పట్టుబట్టి తెప్పించుకున్నాడట అది ధరించాక ఆ గీతాన్ని మేనులు పులకరించేలా మహాద్భుతంగా గానం చేశాడట అప్పుడు ఆయన గానం చేసింది ఒక దేశభక్తి ప్రబోధాత్మకమైన గీతం!

★ నవీన్ నిశ్చల్ నటించే బి ఆర్ ఇషారా చిత్రం "దూస్రా రూప్"లో ఒక్క పాటైనా ఉండదట

★ జనవరి 9న "దూరదర్శన్" కేంద్రాల ద్వారా తొలిసారిగా ఒక "పెద్దలకు మాత్రమే చిత్రం ప్రసారం చేయబడింది అది బాసు భట్టాచార్య హిందీ చిత్రం "గృహప్రవేశ్" (సర్టిఫికేట్ నెంబర్ 4547 – ఎ 28 7 79 తారీఖు)

★ బొంబాయి యూనివర్శిటీ 'కాలినా కాంపస్'లో ఈ మధ్య ఎస్ సి మెహ్రా చిత్రం "ఏక్ జాన్ హైన్ హమ్" షూటింగ్ జరిగింది ఆ మర్నాడు ఆ కాలేజ్ విద్యార్థులు కొందరు యూనివర్శిటీ వైస్ ఛాన్స్‌లర్‌కు ఓ లేఖ రాస్తూ, "కళాశాల పవిత్రమైన స్థలం సినిమా షూటింగ్‌లతో ఇది అపవిత్రమవడం మాకు బాధగా ఉంది," అని తెలియజేశారట చివరికి తేలిందేమిటంటే – అక్కడ షూటింగ్ చూడ్డానికి జనం ఎగబడకుండా చేసిన పోలీసు బందోబస్తుకు ఆగ్రహం చెందిన వారట ఆ విద్యార్థులు!

★ మిథున్‌చక్రవర్తిని బుక్ చేయదలచిన ఓ నిర్మాత "మీ పారితోషికం ఎంతో చెప్పారు కాదు?" అని జంకుతూ అడిగితే, ఆ నటుడు "హీరో కొడుకులు పుచ్చుకుంటున్న మొత్తంలో నాకు సగం ఇస్తేచాలు," అన్నాడట

★ డిసెంబర్ 29న ఆర్ డి బర్మన్ – ఆశాభోంస్లేల మధ్య మనస్పర్థలు తొలగిపోయి, మళ్ళీ ఇద్దరూ ఒకటయ్యారు ఆనాడే అతని సంగీత దర్శకత్వంలో ఆమె "అగర్ తుమ్ నా హోతే" (కాని, నువ్వె లేకపోతే) అనే చిత్రంలో ఓ పాట పాడింది

★ "ఇంతెహా" తర్వాత రాజీవ్ చౌదరి నిర్మించే "కసాయ్" చిత్రంలో ఏడుగురు ప్రముఖ నటీమణులు పాల్గొంటారు ఇది "సెవెన్ మేగ్నిఫిసెంట్ మెన్" ఆంగ్ల చిత్రానికి ఫీమేల్ వెర్షన్!

★ ఆర్ కె ఫిలిమ్స్ తాజా చిత్రం "రామ్ తేరీ గంగా మైలీ"లో తన మరో కుమారుడు రాజీవ్‌కపూర్ సరసన ఒక నవ తారను దర్శక నిర్మాత రాజ్‌కపూర్ పరిచయం చేస్తున్నాడు దీనికి రవీంద్రజైన్ సంగీత దర్శకుడు

★ సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 26 వరకు హైద్రాబాద్‌లో ఒకే షెడ్యూల్లో శ్యాం బెనెగల్ పూర్తి చేసిన "మండి" చిత్రంలో స్మితాపాటిల్ తను ధరించే ఓ వేశ్యపాత్ర కోసం తన శిరోజాలను 'బ్లీచ్' చేయించుకుంది "అవి యథాప్రకారం నల్లబడడానికి ఇంకో నాలుగు మాసాలు పట్టొచ్చేమో!" అందామె ఈ చిత్రం ఏప్రిల్‌లో విడుదలవుతుంది

సినిమా

“ఆకలీ నీకు జోహార్లు !”

“ఈ చిత్రం బహుపాత్రాభినయం చేసింది— వివిధ రూపాలలో మన దేశంలో విలయ తాండవం చేస్తూ సామాజిక ప్రగతిని నిరోధిస్తున్న శక్తిగా విజృంభించిన ‘ఆకలి !’ ఈ చిత్రాన్ని డిసెంబర్ 12న నెల్లూరులో మొదలెట్టాం అక్కడే వరుసగా 35 రోజులపాటు దాదాపు 36 లొకేషన్స్‌లో పూర్తి చేశాం ఫిబ్రవరి 6న మద్రాసులో డబ్బింగ్ ప్రారంభించాం. మూడవవారం నుంచి రీరికార్డింగ్” అన్నారు బిందు ఎంటర్‌ప్రైసెస్ వారి పై చిత్రం డైరెక్టర్ ఎస్. రామచంద్రరావు. ఈయన మరి కొన్ని విశేషాలను కూడా తెలిపారు : “దోపిడీదారుల అన్యాయాలను తెలియజెప్పి— ప్రజల్ని చైతన్య వంతుల్ని చేసి తిరుగుబాటుచేయించే అభ్యుదయగామి పాత్రను సుమన్ నిర్వహించారు ఈ దేశంలో పేదరికానికి, ఆకలికి సృష్టికర్తగా ప్రజావళిని పెడ త్రోవ పట్టించే దేశనాయకుని పాత్రలో నూతన్ ప్రసాద్ విజృంభించారు వృద్ధాప్యంలో ఆదుకుంటా డనుకున్న కొడుకు గుండెలపై సమ్మెటపోటువేస్తే నలిగిపోయిన తండ్రి పాత్రలో ప్రభాకరరెడ్డి మహాద్భుతంగా నటించారు గుడ్డివాడుగా అపురూపమైన పాత్రలో పి. ఎల్. నారాయణ నటన హృదయాలను ద్రవింపచేస్తుంది నిజ జీవితంలో నిత్యం ఎదురయే భజనపరుల పాత్రల్లో ‘సుత్తి’ జంట వీరభద్రరావు వేలు కడుపుబ్బ నవ్విస్తారు ఆవేశం, సంఘర్షణాత్ మూర్తీభవించిన విశిష్టమైన పాత్రలో వర్థమాన నటుడు రాజేంద్రప్రసాద్, ఒక కీలకమైన గెస్ట్ పాత్రలో గిరిబాబు, ఇంకా కృష్ణవేణి, అదో లక్ష్మి, శ్రీలక్ష్మి, జయనిర్మల, విజయ బాల మోదుకూరి సత్యం, గరగ, రాజా, గంగాధర్ శేషాద్రి పాల్గొన్నారు మరి కొందర్ని గురించి కూడా చెప్పాలి ‘స్వప్న’ చిత్రంలో నటించిన రాగిణి ఈ చిత్రంలో హీరోయిన్ ఈ చిత్రానికి సంభాషణలు రాసిన విప్లవ రచయిత ఎం వి ఎస్ హరనాథరావుతో పాటు, ఈ చిత్రానికి అసోసియేట్ డైరెక్టర్ అయిన వెంకట్రావ్ కూడా రెండు విలక్షణమైన పాత్రల్లో కనిపిస్తారు ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ఫస్ట్ బాచ్‌లో ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణుడయిన రాజేష్‌బాబు ఈ చిత్రం ద్వారా రాజ్‌కమల్‌గా పరిచయం గావింపబడుతున్నాడు ఎందరో ఆంధ్రేతర నటీమణులకు కంఠదానంచేసిన కుమారి లక్ష్మి ఈ చిత్రంలో గుడ్డి పిల్లగా తెరమీద కనిపిస్తుంది తొలిసారిగా ”

మూల కథను అరవేటి శ్రీనివాసులు రాశారు శ్రీ శ్రీ, అదృష్టదీపక్ గేయాలను చంద్రశేఖర్ స్వరబద్ధం చేశారు మోహన్ కృష్ణ ఛాయ, డి రాజగోపాల్ కూర్పు నిర్వహించారు ఈ ప్రయోజనాత్మక చిత్రానికి శ్రీమతి యు త్రినాథ్ కుమారి, బి కాం, డాక్టర్ యు జయశ్రీ, ఎం బి బి ఎస్ నిర్మాతలు

‘ఆనంద భైరవి’లో గిరీష్ కర్నాడ్





‘మానవులారా మన్నించండి’లో నూతన్ ప్రసాద్



"బందిపోటు రుద్రమ్మ"లో పారిపోయిన మూగోడు

సుజాత (విజయలలిత) ఇంట్లోకి ఎస్ ఐ. (నరసింహరాజు), హెడ్‌కానిస్టేబుల్ పద్మనాభం (వీరభద్రరావు) హడావిడిగా ప్రవేశించారు "సుజాత ! ఏం జరిగింది ?" ఎస్ ఐ ఆత్రుతతో అడిగాడు

సుజాత తండ్రి జవాబిచ్చాడు "ఇన్‌స్పెక్టర్ గారూ ! వయసులో ఉన్న ఆడపిల్లలు వీధిలో కెళ్తే, అనుక్షణం ప్రమాదంగానే ఉంది"

ఎస్ ఐ తల పంకిస్తూ, సుజాత దగ్గరగా వెళ్ళాడు "సుజాతా ! వాళ్ళెవరో, ఎలా ఉంటారో చెప్పు ! కనీసం నా ళ్ళేసుకున్న డ్రస్సులైనా చెప్పు!"

"చూడ్డానికి వీల్లేకుండా వాళ్ళు నా కళ్ళకు గంతలు కట్టారు," అంది సుజాత

సుజాత తల్లి తల వంచుకుని, "ఆ దేవుని దయవల్ల నా బిడ్డ వాళ్ళ చేతుల్లోంచి తప్పించుకొని తిరిగొచ్చింది అంతే చాలు," అంది

హెడ్ కానిస్టేబుల్ ఒకసారి గొంతు సవరించుకుని, "అది కాదమ్మా ప్రాబ్లమ్ ! పెళ్ళికావాల్సిన ఈ పిల్ల, రౌడీల చేత బలాత్కరించిబడిందని తెలిస్తే— ఏ వెధవైనా పెళ్ళి చేసుకుంటాడాని ! నేమా ఆడపిల్లల తండ్రినే ఆ బాధ నాకు తెలుసు," అన్నాడు

పక్కనే ఉన్న సుజాత తండ్రి "అంటే, మీ అమ్మాయి కూ్కడా " అని చెప్పేలోగానే హెడ్ కానిస్టేబుల్ "జరిగింది" అని, వెంటనే నాలిక కొరుక్కుని, "నో జరగలేదు," అంటూ గుడ్లు తేలేశాడు

దీర్ఘాలోచనలో ఉన్న ఎస్ ఐ కి కోపం ఆగింది కాదు. "షటప్ ! నువ్విక వెళ్తావా ?" అని గర్జించాడు


ఇంతలో 208 కానిస్టేబుల్ గాభరాగా వచ్చి, "సార్ ! సార్ ! రిమాండ్‌లో ఉన్న మూగోడు తప్పించుకొని పారిపోయాడు, సార్ ! స్టేషన్ ముందున్న మోటార్‌బైక్ వేసుకొని పారిపోయాడు, సార్ !" అన్నాడు

"వ్యాట్ ?" ఎస్ ఐ నొసలు చిట్లించి, వెంటనే బయలుదేరాడు

గీతా ఆర్ట్ పిక్చర్స్ "బందిపోటు రుద్రమ్మ" చిత్రాన్ని కె ఎస్ రెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె మహేంద్ర నిర్మించారు మార్చి మొదటివారంలో విడుదల

"ఈ జన్మకిది చాలు"

"ఫిబ్రవరి రెండవ వారంలో సాంగ్స్ రికార్డింగ్ పూర్తిచేసి, మూడవ వారం నుంచి షూటింగ్ ప్లాన్ చేశాం ఫిబ్రవరి 23 నుంచి ఒంగోలులో ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు డైరెక్టర్ విజయరత్నం "తల్లి దీవెన" అనంతరం ఈయన రచన, దర్శకత్వంలో తయారయ్యే తాజ్ ఫిలిమ్స్ వారి పై చిత్రంలో నరసింహరాజు, వినోద్, రవికిరణ్, సుకుమార్, చంద్రరాజు, లక్ష్మీకళ, శ్రీలక్ష్మి, సుభీజా, పద్మ పాత్రధారులు శివారెడ్డి సంగీతం, ఎన్ ఆర్ కె మూర్తి ఛాయ, అంకిరెడ్డి కూర్పు, భాషె నిర్వహణ, పప్పులబాబు సహకార దర్శకత్వంతో ఒంగోలు వాణిజ్యవేత్త ఎస్ ఎం యూసఫ్ ఈ చిత్ర నిర్మాత. ★



daCunha/GCM/83/TL/83

సీరియల్

అందానికి అవతలివైపు

కేవీఎస్

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ—3 సుందరి చాలా అందంగా వుంటుంది ఆ పిల్ల కళ్లు ఇంకా బావుంటాయని చూసినవాళ్లంతా అనుకొంటుంటారు సుందరికి ఇంట్లో జరిగే తతంగం, బయటి వాతావరణం తెలిసీతెలియనట్లుగా వుండి ఎన్నో ప్రశ్నలకు దారితీస్తాయి ఇంట్లో ఏవో గొడవలు జరుగుతాయి ఆ తర్వాత తల్లిదండ్రులతోపాటు గుంటూరు నుంచి ఆ వూరుకు వచ్చేస్తుంది సుందరి అక్కడ తండ్రి ఎలిమెంటరీ స్కూల్లో చేరుస్తాడు. ఆ స్కూల్ నుంచి హైస్కూల్లో, అక్కడ్నుంచి కాలేజీలోకి వస్తుంది సుందరి చాలా పట్టుదలతో చదువుతుంటుంది సుందరిని ఆమె స్నేహితురాలు అన్న సుమంత్ ఆరాధిస్తుంటాడు కానీ ఆ ఇద్దరికీ పొత్తు కుదరక విడిపోతారు

19

హైసెకెండ్ క్లాసుతో సుందరి బియెస్సీ పాసయింది

తమ్ముడు సురేష్ ఇంటర్ రిజల్ట్సు కూడా వచ్చాయి అత్తెసరు మార్కులతో ఎలాగో గట్టెక్కాడుగాని వాడికి డిగ్రీలో సీటు దొరకటం కష్టం

''మరేం చేస్తావు నువ్వు ? '' అన్నాడు కామేశ్వరరావు

''పాలిటెక్నిక్‌లో చేరతాను నాన్నా—'' అన్నాడు సురేష్

''అమ్మొ(టా అంత రెడీగా చెప్తున్నావు.. ఉద్యోగం కూడా ఏదన్నా రెడీగా ఉందా ?'' అంది సుందరి

''పోవే అక్కాయ్ ఆ డిగ్రీ చదువులు యమబోరు — పాలిటెక్నిక్ అయితే చక్కగా డాములు కట్టొచ్చు — మిషన్లు ఆపరేట్ చెయ్యొచ్చు '' ఆరిందాలాగా మాట్లాట్టం బాగా అలవాటయిపోయింది సురేష్‌కి.

''అలా అయితే — మంచి మార్కులతో పాసయి, ఇంజినీరింగ్‌లో చేరుండొచ్చుగా ''

బుర్ర గోక్కున్నాడు సురేష్ — ''మరీ అంత సీరియస్‌గా చదవటం మనకి పడదు నీకేం — నువ్వు యూనివర్శిటీలో చేరుతున్నావుగా ''

''అంతేగా మరి —'' అంది కౌసల్య, అదెప్పుడో నిర్ధారణ అయిపోయినట్టు

''సరే — సురేష్ — నువ్వు పాలిటెక్నిక్‌లోనే చేరు . కాని అదయినా కొంచెం తెలివిగా గట్టెక్కు — మరి, సుందరీ — నువ్వు ఎమ్మెస్సీ ఏ సబ్జెక్టు చేద్దామనుకుంటున్నావు ?''

కెమిస్ట్రీకీ ఫిజిక్సుకీ అప్లయి చేసింది సుందరి రెండిటికీ ఇంటర్వ్యూ వచ్చింది సుందరి కెమిస్ట్రీలో చేరిపోయింది

అనుకున్నట్టుగానే సురేష్‌కి పాలిటెక్నిక్‌లో సీటు దొరికింది

*   *   *

డిగ్రీ ముగిశాక కూడా వీణ సుందరికి రెండు మూడుసార్లు కలిసింది సుందరిని వదలి వెళ్ళిపోవలసి వస్తున్నందుకు కళ్ళనీళ్ళ పర్యంతం అయిపోయింది

''ఏం వీణా— పైకి చదవటం లేదా నువ్వు?''

''లేదు — మా వాళ్ళు పెళ్ళి చేస్తామంటున్నారు నాకూ పెద్దగా చదవాలని లేదు అలాగని పెళ్ళికూడా పెద్దగా ఇష్టం లేదు అయినా, వాళ్ళు బలవంతం చేస్తే తప్పదు గదా ! సుందరీ — నువ్వు మరచిపోతావా ? నేను ఉత్తరాలు రాస్తాను—జవాబు రాస్తావా ?''

''రాసి చూడు — రాస్తానో లేదో —''

వీణ వెళ్ళిపోయింది.

వీణలాంటి అమాయకమైన ఆరాధకులు తన కున్నందుకు చెప్పలేనంత గర్వంగా ఉంటుంది సుందరికి.

పల్లవి అప్పుడప్పుడూ కలుస్తూనే ఉందిగాని సుమంత్ ప్రసక్తిని సుందరి దగ్గర తీసుకురావటం లేదు

''నువ్వు చదువాపెయ్యటం ఎందుకే ?'' అంది సుందరి

''నాకయితే చదవాలని వుంది అమ్మ ఒప్పుకోవటం లేదు నాన్న సంబంధాలు చూసేస్తున్నాడు నాకేం తోచటం లేదు ''

''సుమంత్ ఏమిటి — కనిపించటం లేదు ?'' యథాలాపంగా అడిగింది సుందరి

''తెగ తిరుగుబోతైపోయాడు వాడు కెమిరా వొకటి తగిలించుకుని వూళ్ళు తిరుగుతున్నాడు ఖజరహో మీద పరిశోధన చేస్తాట్ట వొక పక్క అయ్యేయస్ చేస్తాను చేస్తానంటూనే ఉన్నాడు ఏం చేస్తాడో . అవునూ నీకు కనిపించలేదా ఎప్పుడూ?''

''లేదు— ఏదైనా ఉద్యోగంలో స్థిరపడితే బాగుణ్ను సుమంత్— కదూ ?''

''అవును, కాని వాడెవరి మాటా వినే రకం కాదు పూనుకుని ఏదీ చెయ్యడు —మొండి మనిషి—''

పల్లవి కలిసినప్పుడల్లా సుమంత్ జ్ఞాపకాలు ఒక్కుమ్మడిగా చుట్టుముట్టుతాయి సుందరిని

20

యూనివర్సిటీ మెట్లు ఎక్కీ ఎక్కడం తోటే సుందరికి అతి ప్రత్యేకమైన గుర్తింపు లభించింది

ఆమె వెంట రెండు మూడు బ్యాచీలుగా అబ్బాయిలు ఫాలో అయారు

చెట్ల కిందనుంచి, వరండా స్తంభాల నుంచి — ''బ్యూటిఫుల్ !'' ''ఫెంటాస్టిక్ !'' ''డ్రీమ్ గర్ల్ !'' ''బ్యూటీక్వీన్ !'' లాంటి కాంప్లిమెంట్లూ ''నవ్వుతూ నడవాలి'' ''సెలెక్ట్ సమ్‌వన్'' వంటి కామెంట్లూ వినిపించాయి

మొదటి రోజు క్లాసు రూములోనే— పాఠం చెప్పే లెక్చరర్లని కూడా సుందరి ఆకర్షించిందని తేలిపోయింది

సుందరికి లోపల్లోపల ఎంతో సంతృప్తి లభించింది విమెన్స్ కాలేజీలో చదవటం మూలాన తన అందానికి బైట ప్రపంచంలో ఎంత విలువ ఉంటుందో సరిగా తెలిసి రాలేదు

యూనివర్శిటీలో తొలి సన్నివేశాల వల్ల సుందరికి ఎంతో ఆత్మవిశ్వాసం కలుగుతోంది

క్లాసు నుంచి సాయంత్రం వస్తోంటే ''హలో !'' అని వినిపించింది వెనకనుంచి ఒకస్వరం

ఆగి చూసింది సుందరి

ఎత్తుగా లావుగా హిప్పీ స్టయిల్‌లో ఉన్న ఒక అబ్బాయి— నవ్వుతున్నాడు

''అయామ్ మురళి .ఫైనల్ ఫిజిక్స్ ! మే ఐ నో యువర్ నేమ్ ? ''

సీనియర్ల పట్ల కొంచెం మర్యాదగా ఉండాలని తెలుసు సుందరికి

''సుందరి —''

''ఛార్మింగ్ నేమ్ —''

''కెమిస్ట్రీ ప్రీవియస్ —''

''గూడ్ —''

''నైస్ మీటింగ్ యూ ఐ షుడ్బీ గోయింగ్. సీయూ '' అంటూ చకచక నడిచి వచ్చేసింది సుందరి

''ఎలా ఉందే సుందరి, యూనివర్సిటీ ?'' — అంది ఆ రాత్రి కౌసల్య

''తమాషాగా ఉంది—'' అంది సుందరి, అనాలోచితంగానే

''తమాషా ఏముంటుంది ?''

''ఐ మీన్— ఆ వాతావరణమూ, అబ్బాయిల గోలా— అంతా ఎదో విచిత్రంగా ఉంది—''

''కెమిస్ట్రీ కాబట్టి — లేబరేటరీలో పనుంటుందా ?''

''ఇప్పుడప్పుడే పనుండదులే— ఏం అలా అడిగావ్ ?''

''ఈ తమాషాల్లో అక్కడ పరధ్యానంగా ఉంటే ప్రమాదాలు జరుగుతాయేమో ''

తల్లితో మాట్లాడటం ఒక స్నేహితురాలితో మాట్లాడినట్లుంటుంది సుందరికి

ఒక రోజు వీణ నుంచి వెడ్డింగ్ కార్డు, దాంతోబాటు పొడుగుపాటి ఉత్తరమూ వచ్చాయి

''నువ్వు తప్పకుండా రావాలే సుందరీ లేకుంటే ఈ హడావుడిలో నాకేమీ తోచదు గుంటూరనగా ఎంత– దూరమా భారమా ? రానని సాకులు చెప్తే మాత్రం ఊరుకునేది లేదు–''

ఉత్తరం చదవటం ముగిస్తూ ఉండేసరికి ''సుందరి వుందా?–'' అంటూ ప్రవేశించింది పల్లవి

''ఉంది'' అంది సుందరి

''భలేదానివే– ఏం? యూనివర్సిటీలో చేరితే ఇహ పాత స్నేహితురాళ్ళెవరూ కనిపించరా ? మా ఇంటివేపు ఒక్కసారైనా రాలేదు–''

''అదేం కాదు పల్లవీ తీరటం లేదు— అన్నట్టు– ఇదుగో– వీణ వెడ్డింగ్ పంపింది–''

''నాకూ వచ్చింది అందుకే వచ్చాను వెళ్తున్నామా మనం ?''

''అదే ఆలోచిస్తున్నా – రావటం కష్టమౌతుందే ''

''నువ్వు రాకుంటే నేనూ వెళ్ళను–ఇంకెవరూ తోడులేరు–''

''పోనీ–ఆలోచించి రేపెల్లుండిలోగా చెప్తా–''

కాసేపు కబుర్లు చెప్పి వెళ్ళిపోయింది పల్లవి

స్నేహితురాలు అటు వెళ్ళగానే కొంత దీర్ఘాలోచనలో పడి, నానా రకాల ఊహలతో సతమతమయింది సుందరి

అంతో ఇంతో జరుగుబాటు వున్న కుటుంబాల నుంచివచ్చిన వీణా,పల్లవీ చదువులుమానెయ్యటమూ, తను మాత్రం పట్టుదలగా యూనివర్సిటీ మెట్లెక్కటమూ, పల్లవి అన్నట్టు – పాత స్నేహితురాళ్ళ పట్ల ప్రీతి తనకు క్రమక్రమంగా తగ్గిపోతూ ఉండటమూ – వింతగా అనిపించింది

పల్లవితో మాట్లాడిన ఆ మాటలలో సుమంత్ ప్రసక్తి కూడా రాకపోవటం గుర్తొచ్చింది

పల్లవిని మళ్ళీ కలిసి వీణ పెళ్ళికి రానని చెప్పటం ఇష్టంలేక, ప్రొద్దున్నే పల్లవి పేర ఒక ఉత్తరం రాసి పోస్టు చేసింది ''సారీ పల్లవీ – వీణ పెళ్ళికి నేను రాలేను కాని, వీలయితే నువ్వెలాగయినా వెళ్ళొస్తే మంచిది'' అని రాసింది అందులో

21

క్లాసు రూములో మామూలుగా తన ప్రక్కన కూచునే జలజ అనే అమ్మాయితో క్రమక్రమంగా పరిచయం ఎక్కువ అయింది సుందరికి

ఈ పరిచయం 'ఎక్కువ అవటం'లో సుందరి ప్రమేయం కన్న జలజ ప్రమేయమే ఎక్కువ అనటం సబబు

ఏమాత్రమూ బాగుండదు జలజ చూట్టానికి చామనచాయ కన్న ఒక పిసరు తక్కువ చాయే, ముక్కు కూడా కొంచెం పొట్టిగా ఉంటుంది ఏమాత్రమూ ఆకర్షణీయంగా ఉండని ఆకారం ఆ అమ్మాయిది

తనపట్ల జలజ కనబరిచే ప్రత్యేకమైన అభిమానం చూస్తుంటే, వీణ గుర్తొస్తుంది సుందరికి

''నిన్ను చూస్తుంటే ఐ మీన్ మన ఫ్రెండ్‌షిప్ చూస్తుంటే బియస్సీలో నేనుండగా నాతో బాగా చనువుగా ఉండే వీణ గుర్తొస్తోంది ఆ అమ్మాయికి మొన్ననే పెళ్ళయిందిలే ''

''అయితే – అంత ఆప్తురాలి పెళ్ళికి – నువ్వు వెళ్ళలేదూ ?''

''వెళ్ళాల్సిందే – కాని – వెళ్ళలేదు గ్రీటింగ్స్ టెలిగ్రాం పంపానంతే ''

''రేపు నా పెళ్ళికి పిలిచినా అంతేనన్న మాట ''

''అలాగనేం లేదు అన్నట్టు – రేపేనా నీ పెళ్ళి ?''

సున్నితమైన ప్రశ్నల్ని తెలివిగా తప్పించుకోవటం అలవాటవుతోంది సుందరికి

కేంపస్‌లో ఎక్కడున్నా, ఎక్కడ తిరిగినా – సుందరిని అంటిపెట్టుకునే ఉంటుంది జలజ

ఈ ఇద్దరినీ జతగా చూసిన అబ్బాయిలు ''వెలుగునీడలు'' అనే పేరు రెండోనాటికే తగిలించేశారు

''నువ్వు ఫీల్ కాకూడదు –'' అంది సుందరి





సిని

"చట్టానికి వేయికళ్లు"లో కఠినతరమైన క్రమశిక్షణ

కామారి రంజిత్‌కుమార్ నిర్మించే "చట్టానికి వేయికళ్ళు" చిత్రం కోసం డైరెక్టర్ విజయనిర్మల ఆ రోజు ఒక మాస్క్ షాట్‌ను ప్రతాప్, ఆనంద్ పాత్రలను నిర్వహించే కృష్ణమీద చిత్రీకరిస్తున్నారు

ప్రతాప్ ఆగ్రహంతో "బాహాటంగా ఎది మందిలో ఆడి, పాడి— పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెడ్డ పేరు తేవడంలో ఏమిటి నీ ఉద్దేశ్యం ?" అన్నాడు

"సర్ అక్కడ చాలా మంది ఆడుతున్నారు, పాడుతున్నారు అక్కడికి నేనొక మామూలు మనిషిగా వెళ్లాను సార్, అప్పుడు నేను డ్యూటీలో లేను యూనిఫారమ్ కూడా వేసుకోలేదు" సవినయంగా సంజాయిషీ చెప్పుకున్నాడు ఆనంద్

"ఓహో ! డ్యూటీలో లేకపోతే, యూనిఫామ్ వేసుకోక పోతే— నువ్వు ఏ పని చేయటానికైనా సిద్ధమేనన్నమాట ? గతరాత్రి నువ్వు అందరితో కలిసి ఆడావు, పాడావు వాళ్ళల్లో దుర్మార్గులు, గౌరవస్థులు ఉండి ఉంటే, వాళ్ళ దృష్టిలో నీ ఇమేజ్ ఏమవుతుంది ? మర్యాదస్థులు నీ గురించి ఏమనుకుంటారు ? మిస్టర్ ఆనందకుమార్! పోలీసాఫీసర్ యూనిఫామ్‌ను శరీరానికే కాదు, మనసుకు కూడా ధరిస్తాడు అందుకే అతను ఎప్పుడూ డ్యూటీలో ఉంటాడు డోన్ట్ బికమ్ ఎ పోలీసాఫీసర్ బీ ఎ పోలీసాఫీసర్"

"అయామ్ సారీ, సార్ ! పోలీసాఫీసర్ల క్రమశిక్షణ గురించి కొన్ని రూల్సు ఉన్న మాట నిజమే కానీ, విశ్రాంతి సమయంలో కూడా ఆనందంగా గడపటానికి వీల్లేదని మీరనుకుంటే, వెంటనే ఆ రూల్స్ మార్పించడం అవసరం"

"బిహేవ్ యువర్ సెల్ఫ్, మిస్టర్ ఆనంద కుమార్ ! నువ్వు సాధారణ వ్యక్తివి కావు క్రమశిక్షణలో ఉంటూ అంచెలంచెలుగా గొప్పవాడివి కావాలి నిదంటూ ఒక ఇమేజ్ ఏర్పరచుకోవాలి ఆ ఇమేజ్ ప్రభుత్వం ఇచ్చే యూనిఫామ్ వేసుకున్నందు వల్లరాదు ప్రతి ఆఫీసర్ ధైర్య సాహసాలతో, దేశ భక్తితో, త్యాగంతో నిరంతరం కృషి చేస్తూ, తన దంటూ ఒక ఇమేజ్ ఏర్పరచుకోవాలి ప్రభుత్వం మారినా — మనం పట్టించుకోనవసరం లేదు రాముడో, రావణుడో — ఏ నాయకుడైనా మనకు ఒక్కటే మనకు కావలసింది ప్రజలు — వారి శ్రేయస్సు ఎగిరే జెండా ఏదైనా గాలి ఎటువైపు వీచినా — ఆ జెండా సవ్యంగా ఎగిరేలా చూడ్డమే మన కర్తవ్యం, మన బాధ్యత"

"బ్రదర్ ! ఐయామ్ ప్రౌడ్ ఆఫ్ యూ" అంటూ ఆనంద్ సగర్వంగా నిష్క్రమించాడు

చెత్తనుంచి డబ్బు!

నేడు 100 చిత్రాలు తయారైతే 80 ఫ్లాఫ్ అవుతున్నాయి మిగిలిన 20 చిత్రాలలో 10కి పెట్టుబడి సొమ్ము తిరిగి వస్తే, 8 చిత్రాలకు కొంత ఓవర్ ఫ్లో రావచ్చు పోతే— రెండే రెండు చిత్రాలు హిట్లు ఇలాంటి పరిస్థితిలో చిత్రాలు తీయడమా, మానడమా? తీస్తే, ఒక చిన్న ప్రయోగం లాంటిది ఎందుకు చేయకూడదు? చేస్తే ఎలా? తక్కువ బడ్జెట్‌తో మరి, లాభదాయకంగా ఉంటుందా? ఈ విషయమై బొంబాయిలోని బాబా ఫిల్మ్ ఎక్స్‌ఛేంజ్ అధినేత లక్ష్మణ్ బాబా బుర్ర వేడెక్కేలా ఆలోచించాడు చివరికి ఆయనెలా చెత్తనుంచి బాగా డబ్బు చేసుకున్నాడో ఆయనే వివరించాడిలా 'ఎందుకైనా మంచిదని



'కిరాయికోటిగాడు'లో కృష్ణ

పాత చిత్రంతో ఓ చిన్న ప్రయోగం చేయాలనిపించింది. కిశోర్‌కుమార్ ఎన్నడో నటించిన 'హాఫ్ టికెట్' అనే (నలుపు—తెలుపు) చిత్రానికి నేను నెగెటివ్ హోల్డర్‌ను. యావత్ప్రపంచ హక్కులు కూడా నావే నా గోడౌన్‌లో ఓ మూల మూలుగుతూన్న ఆ చిత్రం నెగెటివ్‌ను ఒక శుభదినాన బయటకు తీశాను దుమ్ముదులిపి, క్రొత్త ప్రింట్‌ను తీయించాను అందుకయిన ఖర్చు రూ 8,500లు బొంబాయి 'మెట్రో' థియేటర్‌లో 'మేట్నీ షో'లుగా ఆడించాను నాతోపాటు నా మిత్రులందరికీ ఆశ్చర్యం కలిగించేలా ఆరు వారాలకు నాకు వాటా 32వేలు వచ్చింది అదే ప్రింట్‌ను బొంబాయి చుట్టుపక్కలకూడా ఆడించాను పునే లోని శ్రీనాథ్ థియేటర్ మూలంగా నాకు రూ 6,700వచ్చింది అదే ఊళ్ళో 'సోనా మార్గ్' థియేటర్‌లో ఉదయపు ఆటలుగా 5 వారాలకు 10 వేల రూపాయలు నాకు ముట్టింది ఆతర్వాత ఆ చిత్రాన్ని నాలుగు ప్రింట్లు తీయించాను ఇప్పటి వరకు నాకు ఆ చిత్రంమీద రాబడి రెండు లక్షలు దాటింది ఒకప్పుడు గోడౌన్‌లో పడి మూలుగుతూన్న ఆ నెగెటివ్ నుంచి నాకింకా ఆదాయం వస్తూనే ఉంది"

'ముగ్గురు మొనగాళ్లు'లో శోభన్‌బాబు, విజయలలిత



విశేషాలు

-జి. వి. జి.



'ఆంధ్రకేసరి'లో విజయచందర్

"కిరాయి కోటిగాడు"లో చావు ఖరీదు

కోటిగాడు (కృష్ణ) హఠాత్తుగా రావడం చూచి, ఆదిశేషయ్య (రావుగోపాలరావు), గరుడాచలం (అల్లురామలింగయ్య) తెల్లబోయారు

"నేనెందుకొచ్చానా—అని అనుకుంటున్నారా? మీతో ఓ మహత్తరమైన విషయం చెప్పాలని వచ్చాను!" అన్నాడు కోటిగాడు

"చెప్పేయ్, బాబూ!" అన్నాడు ఆదిశేషయ్య తాపీగా

"ఇయ్యాల మిమ్మల్నిద్దర్నీ సంపేయాలను కుంటున్నాను"

"ఇదేంట్రా — ఫుల్‌గా నాటుగాని కొట్టేసి వచ్చావేంటి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నావ్?" అన్న ఆదిశేషయ్య నవ్వుతో శ్రుతి కలిపి, "కొట్టినే వుందీ—బెదిరిస్తున్నాడు," అన్నాడు గరుడాచలం.

"బెదిరింపని నా మాట పట్టించుకోకుండా మీరూరుకుంటే, రేపీ పాటికి మీ ఇద్దరి శవాలూ ఊర్లో పేరున్న ఏర్లో తేల్తాయ్ అలా జరక్కుండా, గేదె పెయ్యిలా మీరిద్దరూ బ్రతికుండాలంటే, పాతిక వేలు నాకిచ్చెయ్యాలి," అన్నాడు కోటిగాడు.

ఆదిశేషయ్య క్వశ్చిన్ మార్క్ ముఖం పెట్టాడు "మేమెందుకివ్వాలి?"

"మీరు తగలబెట్టించినందుకు పార్వతమ్మగారు ఇల్లు కట్టించాలి దానికి కనీసం పాతికవేలు అవసరం"

"మాకేంటయ్య సంబంధం?"

"నోర్ముయ్! నోటికొచ్చినట్లు అబద్ధాలాడితే, నోర్మూసుకుని ఊరుకుంటాననుకున్నావా? ఈ ఊళ్ళో ఏ ఇల్లు బూడిదైనా, ఏ పొలం నుసైనా, ఏ తాళిబొట్టు తెగినా—అందుకు మీరే కారణం ఆ సంగతి నాకు తెలుసు మీకుతెలుసు ఊళ్ళో అందరికీ తెలుసు మర్యాదగా పాతికవేలిచ్చుకుంటారా, నా చేతిలో చస్తారా?" అంటూ కత్తి తీశాడు

ఆదిశేషయ్య వణుకుతూ, "ఓరినీ ఇస్తాంరా, బాబూ! చూస్తూ చూస్తూ చస్తామా?" అన్నాడు గరుడాచలం ఏడ్పుముఖం పెట్టేశాడు

రాంప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ "కిరాయికోటిగాడు" చిత్రం మార్చి 4న విడుదల ఎ కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నందిగం దేవీప్రసాద్ సమర్పించే ఈ చిత్రానికి ఎస్ రామలింగేశ్వరరావు నిర్మాత

విశ్వశాంతి పిక్చర్స్ రజతోత్సవ చిత్రం "గూడెంలో ఏం జరిగింది?"

యు విశ్వేశ్వరరావు రూపొందించే ప్రతి చిత్రంలోనూ సామాజికాభ్యున్నతికి తోడ్పడే ఎన్నో విశిష్టమైన అంశాలుంటాయి ఈయన విశ్వశాంతి సంస్థను స్థాపించి 24 ఏళ్ళు పూర్తయ్యాయి ఈ సంస్థ రజతోత్సవ చిత్రం "గూడెంలో ఏం జరిగింది?"కి ఫిబ్రవరి 8న తొలి గీతం ధ్వని ముద్రితమైంది. ఈ చిత్రం కూడా సంచలనం కలిగించే ఇతివృత్తం గలది. ఎన్నికల సమయంలో కుహనా రాజకీయ పక్షాలు — అణచివేయబడిన బలహీన వర్గాలను ఏ విధంగా అన్యాయానికి, ఘోర దోపిడీకి గురి చేస్తాయి— అన్నది కథాంశం కొండవీటి వెంకటకవి సంభాషణలు, ఆయనతోపాటు యు విశ్వేశ్వరరావు పాటలు రాశారు టి చలపతిరావు సంగీతం, మోహన కృష్ణ ఛాయ, ఆర్ హనుమంతరావు కూర్పు, కె ఎల్ ధర్ శిల్పం, శేషు నృత్యాలు, కె రాధాకృష్ణ సహకార దర్శకత్వం, భగత్— వెంకటస్వామి నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు "మురళీకృష్ణ అనే యువకుడితోపాటు మరి కొందరిని కూడా ఈ చిత్రం ద్వారా పరిచయం చేస్తాను మా ఇదివరకటి విశ్వశాంతి చిత్రాలలో నటించినవారు కూడా కొందరిందులో నటిస్తారు మార్చిలో షూటింగ్ ప్రారంభించి, ఒకే షెడ్యూల్‌లో పూర్తి చేస్తాను," అన్నారు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే నిర్మాత యు విశ్వేశ్వరరావు

మళ్ళీ నటిస్తూన్న అమెరికన్ తొలి మహిళ

★ అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రేగాన్ సతీమణి నాన్సీ రేగాన్ "డిఫరెంట్ స్ట్రోక్స్" అనే టి వి సీరియల్ కార్యక్రమంలో పాల్గొంటోంది అంతకుముందు ఈమె చివరిసారిగా తన భర్త సరసన "హెల్ కాట్స్ టు ది నేవీ" అనే చిత్రంలో నాయికగా నటించింది

★ మన రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ మనుమడు నటనలో ఆశాచంద్ర వద్ద శిక్షణ పొందుతున్నాడు ఈమె గతంలో పలువురు హిందీ నటీ నటులకు తర్ఫీదు ఇచ్చింది.

'అభిలాష'లో చిరంజీవి, రాధిక





'పెళ్లిచేసి చూపిస్తాం'లో చంద్రమోహన్, విజయశాంతి

సినిమా

"ఖేల్ ఖేల్ మె"
తెలుగు పరివర్తనంలో శోభన్‌బాబు

పై హిందీచిత్రం ఆధారంగా శోభన్‌బాబుతో తయారయ్యే చిత్రానికి తాను దర్శకత్వం వహించనున్నట్లు, ఎస్. పి. చిట్టిబాబు తెలియజేశారు. ఈయన "ప్రేమ తరంగాలు, ప్రియ' చిత్ర దర్శకుడుగా సుపరిచితుడు.

రోషగాడు

"చిరంజీవి హీరో. అంబిక హీరోయిన్. స్మిత, ప్రభాకర్‌తోపాటు మరి కొందర్ని సెలెక్ట్ చేయాలి," అన్నారు పింజల నాగేశ్వరరావు. ఈయన నిర్మించే పి. ఎస్. ఆర్. పిక్చర్స్ "రోషగాడు" చిత్రానికి సత్యం సంగీత దర్శకుడు. ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రాహకుడు. "మార్చి 10, 11 తేదీలలో సాంగ్స్ రికార్డ్ చేస్తాం. 16 నుంచి 31, ఏప్రిల్ 26 నుంచి మే 15— రెండు షెడ్యూల్స్‌లో షూటింగ్ ఫినిషవుతుంది," అన్నారు ఈ చిత్ర దర్శకుడు కె. ఎస్. ఆర్. దాస్.

నామకరణాలు

★ జి. రామినీడు దర్శకత్వంలో ఆలపాటి రంగారావు నిర్మించే శ్రీనాథ్ మూవీస్ ద్వితీయ చిత్రానికి "రాజకుమార్" అనే పేరెట్టారు. శోభన్‌బాబు, జయసుధ, అంబిక, రావుగోపాలరావు ముఖ్య పాత్రధారులు.

★ కొమ్మినేని శేషగిరిరావు దర్శకత్వంలో జి. సత్యనారాయణరాజు నిర్మి చే రాధాకృష్ణా మూవీస్ తాజా చిత్రం పేరు "కోటికొక్కడు" ఈ చిత్రాన్ని సమర్పించే కృష్ణంరాజుతో పాటు మురళీమోహన్, జయసుధ, జమున, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, సారథి, త్యాగరాజు, భానుప్రియ, జయమాలిని ప్రధాన నటవర్గం.

★ కోడి రామకృష్ణ దర్శకత్వంలో ఎన్. గోపాల్‌రెడ్డి నిర్మించే భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ చిత్రం పేరు "ముక్కుపుడక"

"ముగ్గురు మొనగాళ్ళు"గా "అఖండుడు" చిత్రం పేరుమార్పు

శోభన్‌బాబుతో తాతినేని రామారావు దర్శకత్వంలో అట్లూరి పూర్ణచంద్రరావు నిర్మించే లక్ష్మి ప్రొడక్షన్స్ వారి తాజా చిత్రానికి "ముగ్గురు మొనగాళ్ళు" అనే పేరును స్థిరపరిచారు

డైరెక్టర్ తాతినేని ప్రసాద్ చిత్రాలు

★ సత్యశక్తి పిక్చర్స్ "శుభముహూర్తం" చిత్రం మార్చి నెలాఖరులో మొదలవుతుంది చంద్రమోహన్, సుహాసిని, గొల్లపూడి మారుతీరావుతో పాటు ఒక జంటను పరిచయం చేస్తారు గణేశ్‌పాత్రో సంభాషణలు, చక్రవర్తి సంగీతం, దేవరాజ్ ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, కె సత్యం కూర్పుతో సి ఆర్ ఆర్ ప్రసాద్, సి వి ఆర్ ప్రసాద్ ఈ చిత్ర నిర్మాతలు

★ స్వంతచిత్ర నిర్మాణ సంస్థ అనిల్ ప్రొడక్షన్స్ జూలైలో మొదలెట్టే చిత్రంలో ఎ ఎన్ ఆర్, నందమూరి బాలకృష్ణ నాయకులు

★ "మనిషికో చరిత్ర" చిత్రనిర్మాత చింతపల్లి ప్రసాద్ సెప్టెంబర్‌లో ప్రారంభించే చిత్రంలో నందమూరి బాలకృష్ణ హీరో

"కలెక్టర్ కృష్ణ"

ఎడిటర్‌గా, నిర్మాణ సారథిగా వి జగదీశ్ చిత్ర పరిశ్రమలో చిర పరిచితుడు ఈయన తొలిసారిగా దర్శకత్వం నెఱపే భవానీ ఇంటర్నేషనల్ వారి "కలెక్టర్ కృష్ణ" చిత్రంలో కృష్ణ, జయప్రద, సత్యనారాయణ, రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య ఆదిగాగల వారుంటారు సత్యానంద్ సంభాషణలు, సత్యం సంగీతం, వి ఎస్ ఆర్ స్వామి ఛాయతో ఈ చిత్రాన్ని తాళ్ళూరి కృష్ణవేణి నిర్మిస్తారు

"అర్జంటుగా నీ చిత్రంలో ఒక వేషం ఇప్పించండి - ఆదాయంపన్ను కట్టడానికి డబ్బుల్లేవు!"



సరిచేసి తాళాలు వేసుకొని నైట్ వాచమన్‌కి జాగ్రత్త చెప్పి యింటికి నడిచాడు.

స్వామివారికి ఈ రోజున భక్తులు సమర్పించిన కానుకలతో నెల రోజులు తన కుటుంబానికి యిబ్బంది లేకుండా జరిగిపోతుంది. సారధి తుండుగుడ్డలోని డబ్బుని ఆప్యాయంగా తడుముకున్నాడు.

* * *

తెలతెలవారవస్తోంది. జయ లేచి బద్ధకంగా వళ్ళు విరుచుకుంది. కళ్ళు నులుముకొని గదంతా కలయజూసింది.

ఎక్కడ చూసినా త్రాగి పారేసిన సిగరెట్ పీకలు, ఖాళీ చేసిన బ్రాందీ సీసాలు, మాంసం తిని చీకి పారేసిన ఎముకలతో నిండిన ఖాళీ ప్లేట్లు.

చెమట కంపుతో నిండిన దుప్పట్ల వాసన చూస్తుంటే జయకు వాంతి అయేటట్టుంది వచ్చి పోయే ప్యాసింజర్లు. వళ్ళంతా పచ్చి పుండులా ఉంది. జయకు ఆ క్షణంలో బ్రతుకుమీద రోత పుట్టింది. ఎవరికోసం బ్రతకాలి ? ఎందుకోసం బ్రతకాలి ?

కట్టుకున్న మొగుడే కాల యముడిలా తనని విటులకు అప్పగిస్తుంటే తను జీవచ్ఛవంలా మిగిలి పోయింది కాదంటే ఎముకలు విరిగేలా తంతాడు. నానా బండబూతులు తిడతాడు వాటికన్నా ఇదే నయమనిపిస్తోంది

జయ లేచి ఓపిగ్గా గదిని శుభ్రం జేసుకో సాగింది. తప్పేదేముంది? పక్క దుప్పట్లు తీసి శుభ్రం చేస్తున్న జయకు రాత్రి తాను సంపాదించిన డబ్బు కనిపించింది తాను వచ్చిన విటుల్ని సంతృప్తి పరచి సంపాదించిన ఈ పాపిష్టి డబ్బు తన భర్తకు ఒక్కరోజు జల్సాగా గడపటానికి చాలదు పైగా జులగల్లా పట్టి పీడించే పోలీసులకు, రౌడీ వెధవలకు వాటాలు పంచాలి. అవసరమైతే తన శరీరాన్నికూడా అప్పగించాలి తను మానాన్ని, అభిమానాన్ని పణంగా పెట్టి సంపాదించిన ఈ పాపిష్ఠ డబ్బు అతనికి అమృతప్రాయం అసహ్యంగా ఆ డబ్బుని ప్రక్కకు నెట్టింది జయ

* * *

కళ్యాణమంటపంలోకి తరలి వస్తున్న పెళ్ళి వారిని చూడగానే గుండె గుభిల్లుమంది సారధికి అతను గర్భగుడి వదిలి పోవటానికి వీలుండదు దేవాలయంలోకి వచ్చిన జంటల్ని చూడాల్సిందేకాని తానుగా అక్కడికి పోవటానికి వీలుండదు తాను కళ్యాణాలు చూస్తూ కూర్చుంటే ఇక్కడ భక్తులకు తీర్థమిచ్చేదెవరు? తాను లేకపోతే వచ్చే కానుకలన్నీ హుండీలోకి పోతయ్

పెళ్ళయిపోయింది జంట దేవాలయంలోకి ప్రవేశించింది సెజ్జ అందుకుంటున్న సారధి యథాలాపంగా ఆ నూతన వధూవరుల వంక చూసాడు.

తీరిపోయింది తన భ్రమ సాంతం తీరి పోయింది. ఏమూలో రాధిక తనదవుతుందేమోనన్న ఆశ నేటితో సంపూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది.

మండుతున్న గుండెలను హారతిగా చేసి స్వామి వారికి మంగళాశసనం చెబుతున్నాడు.

"అసమర్థుడికి ఆశలేల ? అదృష్టహీనుణ్ణి నేను." ఆక్రోశిస్తున్నాడు సారధి సారధి అంతరాత్మ రాధిక చుట్టూ పరిభ్రమిస్తోంది చేతిలోని



విదేశ చిత్ర వార్తలు

★ మూవీ కెమెరా, మూవీ ప్రొజెక్టర్‌లను కనిపెట్టిన థామస్ ఆల్వా ఎడిసన్‌ను — వాటి నమూనాలను ఎందుకు పేటెంట్ చేయలేదని ఒకరడిగితే, అందుకు ఆయనిచ్చిన సమాధానం : "వాటివల్ల ప్రజలకు అంతగా ప్రయోజనమేమీ ఉండదు," అని.

★ 'క్యూ'లో పడిగాపులుపడి "గాంధీ" చిత్రాన్ని చూసిన లండన్‌లోని ఆంగ్లేయులు పలువురు ఖద్దరు దుస్తులు ధరించడం మొదలెట్టారట.

★ "గాంధీ" చిత్రం అనంతరం రిచర్డ్ అటెన్‌బరో ప్రముఖ ఫ్రెంచ్ విప్లవనాయకుడు పైనీ జీవితగాథను తెరకెక్కించడానికి నిశ్చయించాడు.

★ "లైఫ్ ఇన్ సినిమా" అనే సత్యజిత్ రాయ్ మీద రచింపబడిన పుస్తకం రష్యాలో పాతికవేల కాపీలకు పైగా అమ్ముడు పోయింది.

★ జపాన్‌లోని మోరియాకాలో కేవలం వికలాంగుల కోసం ఓ థియేటర్ నిర్మించబడింది. ఇందులో 184 సీట్లు ఉన్నాయట.

★ ఇటీవల సూపర్ హిట్ అయిన ఆంగ్ల చిత్రాల్లో ట్వెంటీయత్ సెంచరీ వారి "పోర్కీ" చిత్ర మొకటి. నాలుగున్నర మిలియన్ డాలర్ల వ్యయంతో తయారైన ఈ చిత్రం రాబడి ఇది వరకే 100 మిలియన్ డాలర్లను మించి పోయింది. ఈ విజయోత్సాహంతో అప్పుడే దీని తరువాయి భాగంగా "పోర్కీస్ ది నెక్స్ట్ డే" చిత్రం షూటింగ్ ప్రారంభమైంది.

★ ప్రస్తుతం ప్రదర్శింపబడుతూన్న ఏడు హాలీవుడ్ హిట్ చిత్రాలలో మూడింటిని కొలంబియా సంస్థ విడుదల చేసింది. అవి : "గాంధీ, టూట్సీ, ది టాయ్." అమెరికాలో ఈ మూడు చిత్రాల ద్వారా ఒక్క వారంలో 28 మిలియన్ డాలర్ల గ్రాస్ మొత్తాన్ని కొలంబియా సంస్థ వసూలు చేసింది.

★ ప్రముఖ హాస్యనటుడు జెర్రీలాయిస్ [56] హృద్రోగంతో ఇటీవల హాస్పిటల్‌లో చేర్పించబడ్డాడు. ధమనులకు శస్త్ర చికిత్స జరిగాక క్రమక్రమంగా కోలుకుంటున్నాడు.

★ "మై ఫేర్ లేడీ" చిత్ర దర్శకుడు, ఆస్కార్ అవార్డ్ గ్రహీత జార్జ్ క్యూకర్ జనవరి 24న హాలీవుడ్‌లో గుండెపోటుతో మరణించాడు. వయసు 83.

★ అసంఖ్యాక రసజ్ఞులను రంజింపజేసి అస్తమించిన ఎల్విస్‌ప్రెస్లీ అభిమాని విన్స్‌ఎవరెట్ అనే వ్యక్తి, ఎల్విస్ అవసాన దశలో ఉపయోగించిన టూత్‌పేస్ట్, సబ్బుబిళ్ళ, జోళ్ళ జత, సాక్స్‌లతో ఒక చిన్న మ్యూజియమ్‌ను ఏర్పాటు చేసి, తన అభిమానాన్ని చాటుకున్నాడు.



'రెండు జెళ్ల సీత'లో సుధాకర్, మహాలక్ష్మి

"రెండు జెళ్ల సీత"లో మొదటి పాఠం

నలుగురు బ్రహ్మచారులు ... పైపెచ్చు కాలేజీ విద్యార్థులు ... అందునా వారుంటున్న ఇంట్లో పైగా పక్క పోర్షనులో ఓ ఫ్యామిలీ అద్దెకుంటు న్నారు. వారికి ఒకే అమ్మాయి. అసలే వయసులో వున్న ఆడపిల్ల ... అదీగాక అందమైన ఆడపిల్ల కావడంతో ఆ నలుగురి హృదయాలలోను కార్చిచ్చు బయలుదేరింది. అది గమనించాడు; మంగలి అప్పలకొండ. గమనించినవాడు గమ్మున ఉండి పోకుండా క్లాసులు ఎగ్గొట్టి ఇంట్లోకొచ్చిన ఆ నల్గురిని ఓ క్లాసు తీసుకున్నాడు. ఎలాగంటే —

"బాబో ... ఇదివరకు రామ లక్ష్మణ భరత శత్రుఘ్నుల్లా ఎంత ముచ్చటగా వుండేవారు బాబూ మీరు నలుగురూ ... ఓ ఆడదాని మూలంగా మీలో ఎంత మార్పొంచ్చిందో చూసుకున్నారా ? అంటే బాబూ ... దాన్నిగ్గోరి ఓ ఆడది నవ్విందని కురుక్షేత్రంలో అన్నదమ్ములు కొట్టుకు సచ్చారు. మా నాయన సెప్పినట్టు ఆడది గొప్ప డేంజరు బాబూ ... మొగుణ్ణి మూతిగట్టుమీద కూకోబెట్టి ఆడికి తలంటు పోత్తున్నట్టు పోత్తూ ఆడి కళ్లల్లో కుంకుడు పులుసుకొట్టి, మొండిగోడమీద నుండి పక్కింటోణ్ణి ముద్దెట్టుసుకోగలదు. అసలు మొగాడి బతుకు ఇస్తరాకు ... ఆడది ముల్లు బాబూ ... ముల్లొచ్చి ఆకుమీద పడ్డా, ఆకెళ్లి ముల్లుమీద పడ్డా ఆకుకే నష్టం. అంటే మగాడికే నష్టమన్న మాట."

అప్పటివరకు అప్పలకొండ చెప్తుందంతా ప్రశాంతంగా విన్న గోపీ, "సెట్లో కత్తుందా ?" అనడిగాడు.

"సెట్టె కింద ఉంది బాబూ, గడ్డం సెయ్యమంటారా" ఎంతో సిన్సియర్‌గా అడిగాడు అప్పలకొండ.

"లేదురా ... ఓసారి పట్రా ... అదిచ్చుకొని నీ పీక తెగ్గొయ్యాలి" కసిరాడు గోపీ.

"నీ సుత్తి ముక్తావళి ఆపి పాయింటుకి రాదా" అసహనంగా అన్నాడు మోహన్.

"మా ప్రాబ్లమ్ నీకు తెలుసు కదరా ?" అంటూ అసలు విషయానికొచ్చాడు మూర్తి.

"మా ప్రాణాలు తీయక నీకేదైనా సలహా తోస్తే చెప్పరా ?" బతిమలాడాడు కృష్ణ.

"తెల్సు బాబో ... సీతమ్మోరి సమస్యేగదా, అసలు ఆడదాని మనసు ఆకట్టుకోవాలి అంటే ఆ పిల్లకి నచ్చేట్టు, ఆమె మెచ్చేట్టు నడుసుకోవాల. ఇది మా నాయన నాకు గడ్డం గీయడానికంటే ముందు నేర్పిన పాఠం. ఆ ... అసలు ముందా పిల్లకి ఏపేం ఇష్టమో తెల్సుకోండి. ఆ రూట్లో ఎళ్లిపోండి ..." అంటూ చిదంబర రహస్యం వివరించాడు.

మంగలి అప్పలకొండగా రాళ్లపల్లి, కృష్ణగా ప్రదీప్, మోహన్‌గా రాజేష్, మూర్తిగా ప్రభాకర్, గోపీగా నరేష్ నటించిన పై సన్నివేశం శ్రీ భ్రమరాంబిక ఫిలింస్‌వారి "రెండు జెళ్ల సీత" వర్ణచిత్రంలోనిది. అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, సుధాకర్, పొట్టి ప్రసాదు, సుత్తి వీరభద్రరావు, సుత్తివేలు, పుష్పలత, మహాలక్ష్మి మిగిలిన ముఖ్య పాత్రధారులు.

రచన, దర్శకత్వం : జంధ్యాల, నిర్మాత : కోగంటి కేశవరావు, ఛాయాగ్రాహకుడు : గోపాలరెడ్డి, సంగీత దర్శకుడు : రమేష్‌నాయుడు, నిర్మాణ నిర్వాహకుడు : జయకృష్ణ.





పెద్దమనిషిని "ఒక్క గంట ఉంటారా లేక రాత్రల్లా ఉంటారా ?" అని

*   *   *

అర్ధరాత్రయింది దేవాలయం చుట్టూ కారుచీకటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారితో మాట్లాడి వచ్చిన సారథి యింటికి వెళ్ళకుండా దేవాలయంలోనే కూర్చుండి పోయాడు అతని మెదడులో ఆఫీసర్‌గారి మాటలే ఎదేపదే ప్రతిధ్వనిస్తున్నై

"నీ తండ్రి మరణానికి నేను చాలా విచార పడుతున్నాను

కాని ఆయన అంత్యక్రియలకుగాని, నీ కుటుంబ ఖర్చులకుగాని ఆఫీసర్‌గా దేవాలయ ఆదాయం నుండి ఏ విధంగాను సహాయం చేయలేను అందుకు రూల్స్ ఒప్పుకోవు పైగా నీవు అదే పోస్ట్‌లో కొనసాగాలంటే నీ తండ్రి సర్వీస్ ఏ మాత్రం సాయం చేయదు దేవాలయంలో అర్చక స్వామిగా నీవు పర్మనెంట్ కావాలంటే నీవు త్వరలోనే అర్చక పరీక్ష ప్యాసైనట్లు సర్టిఫికెట్ సంపాదించాలి దానిగ్గా నీకు కొంతకాలం గడువు యిస్తున్నాను"

మంటపంలో కూర్చొని తాను వెంట తెచ్చుకున్న వివటి 69 ఓపెన్‌చేసి నెమ్మదిగా త్రాగసాగాడు సారథి

మబ్బులు దట్టంగా పట్టి ఉన్నై ఇంకా కొద్దిసేపట్లో వర్షం కురిసే సూచన ఉంది మంటపానికి చుట్టూ ఆచ్ఛాదన ఏమీలేదు

ఎన్నాళ్ళు తనకీ బందిఖానా ? సినిమాకు వెళితే తప్పు "ఏం స్వామీ నువ్వుకూడా సినిమాకు వచ్చావా ?" అని విడ్డూరంగా ప్రశ్నిస్తారు

బస్సులో కూర్చుంటే పిలకలాగి ఆనందించే కాలేజీ గర్ల్స్

హోటల్లో టీ త్రాగితే కులభ్రష్టుడయ్యాడని కళ్ళెఱజేసే పెద్దలు, దేశం గురించి మాట్లాడితే పూజారికి పాలిటిక్స్ అని ఎద్దేవా చేసే ప్రబుద్ధులు

వెనక చేరి యజ్ఞోపవీతాన్ని బ్లేడుతో కోసే ఆకతాయి వెధవలు, సెలవులు, స్వేచ్ఛ, పండుగలు, సమ్మెలులేని ఉద్యోగం

చాలీ చాలని జీతం నోరు తెరచి మాట్లాడటానికి వీలులేకుండా అధికారుల జులుం

సారంలేని బ్రతుకు సరదాలేని జీవితం ఉంటేనేం ? పోతేనేం ? దేవాలయాలు ఎందుకు ? అందరూ తాము చేసిన నేరాలు ప్రక్షాళనం చేసికొని శుద్ధిపొందేది యిక్కడ మనసుకు శాంతి పొందేది యిక్కడ మరి అందులో పనిచేసే అర్చకుణ్ణి గురించి ఆలోచించేదెవరు ?

రిక్షాలో కూర్చున్నంతసేపు రిక్షాతొక్కే వాడితో మంచిగా మాట్లాడతారు కొందరు ఎందుకని ? వాడింకెక్కడికైనా తీసుకువెళ్ళి దౌర్జన్యం చేస్తాడేమోనని భయం

సెలూన్‌కి వెళ్ళి క్షురకుడికి షేవ్ చేయమని వినయంగా మాట్లాడుతారు ఆ కొద్దిసేపు కొందరు ఎందుకని ? వాడు కత్తిగాట్లు పెడతాడేమోనని భయం

తమ అవసరాలు తీరేవరకూ ప్రతిఒక్కరూ మరొకరికి తలవంచుతారు

దయతలచి భక్తులు సమర్పించే కానుకలతో బ్రతకాలా ? ఎంత నీచం ?

అర్చకుడు హఠాత్తుగా మరణిస్తే అతన్ని గురించి ఎవరాలోచిస్తారు ? ఈ గానుగెద్దు బ్రతుకు తనకొద్దు ఈ జీవితానికి మార్పు కావాలి విసుగెత్తిన సారథి చేతిలోకి క్రొత్తగా చేరిందా సీసా

తూలుకుంటూ లేచాడు సారథి బుడ్డి చేతిలో ఉంది ఇక బుడతే కొఱత ఆడది కావాలి అనుకుంటూ చీకట్లోకి నడవసాగాడు

*   *   *

వర్షం మొదలైంది జయ తాను కట్టుకున్న వాయిల్ చీరె తీసివేసి పెరట్లోంచి పెళ్ళినాటి పట్టు చీరె కట్టుకుంది ఈనాటికి తన పాపం పండింది తన తండ్రే తన కామదాహం తీర్చమని తనని తెలియక వచ్చాడు తననీ స్థితిలో చూసి గుండెలు పగిలేలా ఏడ్చి వెళ్ళిపోయాడు ఈ మురికి బ్రతుకు యిక తనకు వద్దు యిక్కడను డి వెళ్ళిపోవాలి

పోలీసులతో బాధ వెక్కిరించే సంఘంతో బాధ భర్తతో బాధ వీరందరూ తమ అవసరాన్ని అతినీచంగా తనదగ్గర తీర్చుకునేవారే తరువాత తనను అపహాస్యం చేసేవారే ? ఒక్కరికి తనమీద సానుభూతి లేదు

నడిబజార్లో పబ్లిగ్గా వెకిలిచేష్టలు చేసే దొకడైతే, కారుకూతలు కూసేదొకడు

శరీరానికి విశ్రాంతి లేదు మనసుకు ఈ మలినం అంటకముందే యిక్కడ్నించీ తప్పుకోవాలి వర్షంలో తూలుకుంటూ బయలుదేరింది జయ

ముందుగా తన భావిజీవితానికి వెలుగు ప్రసాదించమని ప్రార్థించటానికి వేణుగోపాలుని సన్నిధికి వెళ్ళాలి అనుకుంది

తూలుతూ వర్షంలో తడుస్తూ నడుస్తున్న సారథి హఠాత్తుగా జారి రోడ్డుమీద పడిపోయేవాడే అటునించి వస్తున్న జయ పట్టుకోకపోతే భద్రంగా అతన్ని పొదివి పట్టుకొని వర్షం కురవనిచోటు చూచుకొని అతన్ని పడుకోబెట్టి తాను అతని ప్రక్కనే కూర్చుంది జయ

సారథి జయను పోల్చుకోగలిగాడు అతనికి జయ ఎవరో బాగా తెలుసు అతడు బయలుదేరింది కూడా ఆమె దగ్గరకే అందుకే మత్తులో అడిగాడు సారథి ఆమెని "జయా నీ రేటెంత ?" అని.

ఒక్క క్షణం బిత్తరపోయింది జయ జయకు తెలుసు సారథి వేణుగోపాలస్వామివారి దేవస్థానంలో అర్చక స్వామి అని "ఆఖరికి ఈయనకూడా నన్ను కోరుతున్నాడా భగవాన్" ఆమె పిచ్చిగా నవ్వింది ఆ నవ్వు తెరలు తెరలుగా సాగింది హఠాత్తుగా నవ్వటం ఆపేసి ఏడ్వసాగింది

సారథికి ఆమె ప్రవర్తన వింతగా తోచింది ఈమెకు పిచ్చెక్కిందేమోననుకున్నాడు త్రాగిన మైకంలో అందుకనే లేచి నుంచొని "నేను ఇంకొకళ్ళ దగ్గరకు పోతాను నువ్వు కాకపోతే ఇంకొకరు" అని గొణుక్కుంటు ముందుకుసాగాడు

వెళుతున్న అతన్ని ఆపి అడిగింది జయ

"స్వామీ మీరు కూడా త్రాగారా ? పైగా యిలా రోడ్డుపట్టుకు తిరుగుతూ బజారు మనిషిని నన్ను కోరుతున్నారా ? అర్చక స్వాములు మీరే యింతకు దిగజారారా ?"

మరుక్షణంలో ఆమె చెంప పగిలేలా కొట్టాడు సారథి ఆమెను వెనక్కితోసి బట్టలు దులుపుకుంటూ సాగిపోయాడు సారథి దెబ్బతగిలినందుకు ఆమె ఏడ్వలేదు కాని కొట్టిన సారథి బిగ్గరగా ఏడుస్తున్నాడు క్రమేణా అతని ఏడుపు నవ్వుగా మారింది వికటంగా యింకా నవ్వుతూనే ఉన్నాడు సారథి

అతనికి పిచ్చి ఎక్కిందేమోనని మనం అనుకుందామా ?

★

సీరియల్

జీవన్మృతులు

ఇంగ్లీషు మూలం: బ్రామ్ స్టోకర్
స్వేచ్ఛానువాదం: కొలను వెంకట దుర్గాప్రసాద్



(గత సంచిక తరువాయి)

మినా హార్కర్ డైరీ

సెప్టెంబర్, 22 ఎగ్జిటర్‌కు వెళ్లే రైల్లో వున్నాం జోనాథన్ నిద్రపోతున్నాడు

నిన్ననే డైరీ రాసినట్టుగా అనిపించింది కానీ ఎన్ని రోజులయింది? ఇన్ని రోజుల్లో ఎన్ని మార్పులు! విట్‌బీలో నేను వుండటం, ప్రపంచంలోని సంగతులు కొన్ని తెలుసుకోవటం, జోనాథన్ దగ్గర్నుంచి ఉత్తరాలు లేక బాధపడటం, మరి ఇప్పుడు లతనితో పెళ్ళికూడా జరిగిపోవటం, అతను పెద్ద సొలిసిటర్, వ్యాపారంలో భాగస్వామి గావటం, ధనవంతుడవటం, మిస్టర్ హాకిన్స్ పోవటం, దాన్ని మరో దెబ్బగా జోనాథన్ భావించటం అబ్బ! మళ్ళీ అటువంటి చెడ్డరోజులు రాకూడదు అభ్యాసం లేక షార్టుహాండు సరిగా రాయలేకపోతున్నాను నడమంత్రపుసిరి వస్తే అంతే మళ్ళీ షార్టుహాండ్ అభ్యాసం చేసినట్టు వుంటుందని డైరీ రాయటం మొదలెట్టాను

అంత్యక్రియలు మామూలుగా జరిగిపోయాయి అక్కడ మేము, కొంతమంది సేవకులు మాత్రం వున్నాం ఒకళ్ళిద్దరు స్నేహితులు కూడా వున్నారు వాళ్ళు ఎగ్జిటర్ నుంచి వచ్చినవాళ్ళే ఒకతను అతని (హాకిన్స్) లండన్ ఏజంటు, మరొకతను సర్ జాన్ పాక్స్టన్ (ది ఇన్‌కార్పొరేటెడ్ లా సొసైటీ ప్రెసిడెంట్) తరఫున వచ్చిన ప్రతినిధి జోనాథన్ నేనూ ఒకరి చేతిలో ఒకరు చెయ్యివేసి నిలబడ్డాం ఒక ఆత్మీయుడు మానుంచి దూరం అయినట్టుగా బాధపడ్డాం

ఇద్దరం మళ్ళీ టౌన్‌కి తిరిగివచ్చేశాం హైడ్ పార్క్ కార్నర్‌కు బస్సులో వచ్చాం పార్కు ప్రదేశంలో కూర్చుంటే నాకు సంతోషంగా వుంటుందని భావించి జోనాథన్ నన్ను అక్కడికి తీసుకెళ్లాడు అక్కడ ఒకచోట కూర్చున్నాం అక్కడ ఎక్కువ మంది జనం లేరు ఏవిటో విషాదం అలుముకున్న ప్రదేశంలా, అక్కడి కుర్చీలన్నీ ఖాళీగా కనిపించాయి అవి చూస్తుంటే, మిస్టర్ హాకిన్స్ ఖాళీ చేసిన కుర్చీ గుర్తుకొచ్చింది మాకు ఇక అక్కడ కూర్చోబుద్ధివేయలేదు ఇద్దరం 'పికడిల్లీ' వరకు నడిచాం జోనాథన్ నామీద చెయ్యివేసి పట్టుకున్నాడు చిన్నప్పుడు కూడా అతను నన్ను అలాగే పట్టుకునడిచేవాడు అయ్యో నడిరోడ్డుమీద అతను నన్ను పట్టుకోడం మంచిది కాదనిపించింది టీచరు నయివుండి రేపు మిగతా అమ్మాయిలకు, మంచి ప్రవర్తన గురించి ఎట్లా చెప్పగలను? కానీ జోనాథన్ నా భర్త మా ఇద్దర్నీ ఎవరూ గమనించినట్టు కూడా లేదు అందుకనే వూరుకున్నాను ఇద్దరం అట్లాగే కలిసి నడిచాం ఒకచోట ఓ అందమైన అమ్మాయిని చూసాను వెడల్పుగా వున్న టోపీ పెట్టుకుని గిలియానో ప్రాంతంలో కూర్చుని వుంది అదే సమయంలో జోనాథన్ నా చెయ్యిని బలంగా నొక్కాడు నాకు ఒళ్లే నెప్పిపుట్టింది అతను ఎంతో మెల్లగా 'ఓ దేవుడా!' అన్నాడు జోనాథన్‌ను నేను ఎప్పుడూ కనిపెట్టుకునే వుంటాను ఎందుకంటే, ఇదివరకటి నరాల బలహీనత వచ్చి మళ్ళీ ఎక్కడైన ఎడిపోతాడేమోనని అందుకని వెంటనే అతని వైపుకు తిరిగాను ఎందుకలా అయ్యావు అని అడిగాను

అతని మొహం పాలిపోయింది అతని కళ్ళు కొంత భయంతోనూ, కొంత ఆశ్చర్యంతోనూ, బయటికొచ్చినట్టుగా కనిపించాయి అతను ఒక వ్యక్తి వంక తదేకంగా చూస్తున్నాడు ఆ వ్యక్తి సన్నగా పొడుగ్గా వున్నాడు పొడుగ్గా ముందుకు పొడుచుకు వచ్చిన ముక్కు, నల్లటి మీసం, కొనదేలిన గడ్డం, అతని అవతారం ఆ వ్యక్తి కూడా ఆ అమ్మాయి వంక చూస్తున్నాడు అతని మొహం చూస్తుంటే చెడ్డవాడిలా కనిపించాడు కరినాత్ముడిలా, క్రూరుడిలా, కాముకుడిలా కనిపించాడు పళ్ళు పెద్దగా జంతువు కోరల్లా వుండి, అతని ఎర్రటి పెదాల మధ్య ఎంతో తెల్లగా కనిపించాయి అతన్ని క్రూరత్వాన్ని వికారమైన అవతారాన్ని చూస్తే మంచం ఎక్కాల్సివస్తుందని భయం వేసింది ఎందుకలా ఆందోళన చెందుతావు అని జోనాథన్ని అడిగాను అతనికి తెలిసిందంతా నాకు తెలుసు అన్నట్టుగా "అతనెవరో చూసావా?" అన్నాడు

"లేదు డియర్, అతనెవరో నాకు తెలీదు ఎవరతను?" అడిగాను

"ఇంకెవరూ, వాడే!" అన్నాడు అతని జవాబు విని నాకు మతిపోయింది అతనెవరో నాకేం తెలుసు? జోనాథన్ నాతో కాక మరెవరితోనో మాట్లాడుతున్నట్టుగా అన్నాడనుకుంటాను

జోనాథన్‌ని చూసి జాలివేసింది అతను దేన్నో చూసి భయపడుతున్నాడు బాగా భయపడుతున్నాడు ఆసరాగా నన్ను పట్టుకుని అతను నాతోపాటు నడుస్తూ వుండటం చేత సరిపోయింది గాని, లేకపోతే కుప్పకూలిపోయి వుండేవాడను కుంటాను అతను అట్లా చూస్తూనే వున్నాడు ఒకాయన పక్క షాపులోంచి ఒక పార్సెలు తీసుకువచ్చి ఆ అమ్మాయి కిచ్చాడు వాళ్ల బండి బయలుదేరింది అప్పటివరకు ఆ భయంకర వ్యక్తి ఆమెను తదేకంగా చూస్తూనే వున్నాడు వాళ్ల బండి పికడిల్లీ వైపు వెళ్లగానే, తను కూడా అదే దిక్కుకు మరో బండిలో వెళ్లాడు జోనాథన్ వాళ్లవేపే చూస్తూ, స్వగతంలా అన్నాడు

"ఇతనే డ్రాకులా అని నా నమ్మకం కానీ బాగా యువకుడిలా కనిపిస్తున్నాడు ఓ దేవుడా, అదే నిజమయితే ఇంకేమన్నావుందా? ఓ దేవుడా, అయ్యోదేవుడా! అది నా ఒక్కడికే తెలుసు ఆ సంగతి నా ఒక్కడికే తెలుసు"

అతను విపరీతంగా బాధ పడిపోతున్నాడు ప్రశ్నలేసి అతన్ని మరింత భయపెట్టడం అవుతుందని నేను మౌనంగా వున్నాను అతన్ని కాస్త దూరంగా వుంచాను వెంటనే అతను నా చెయ్యి పుచ్చుకుని మళ్ళీ దగ్గరికొచ్చాడు ఇద్దరం కలిసి కాస్త దూరం నడిచాం గ్రీన్ పార్క్‌లో పలికెళ్ళి కాసేపు కూర్చున్నాం ఆ రోజు బాగా ఎండగా వుంది

జరిగిన కథ — 18 : లూసీ ఆరోగ్యం గురించి జాన్ సెవార్డు ఆర్థర్ హామ్‌వుడ్‌కి తెలియజేస్తుంటాడు లూసీ పరిస్థితి దయనీయంగా వుంది ఆమె వంట్లో రక్తం చాలా తక్కువగా వుంది అందువల్ల ఆమెకు రక్తం ఎక్కించటానికి ప్రయత్నాలు చేస్తుంటాడు ప్రొఫెసర్ వాన్‌హెల్సింగ్ డాక్టర్ సెవార్డు లూసీకి తన వంట్లోని రక్తం ఇస్తాడు ఆమె పరిస్థితి ఇప్పుడు కొంచెం మెరుగ్గా వుంటుంది పారిపోయిన తోడేలు కథనం గురించి జులాజికల్ గార్డెన్స్ రక్షకుడిని "ది పాల్‌మాల్ గెజిట్" పత్రికా విలేఖరి ఇంటర్వ్యూ చేస్తుంటాడు పారిపోయిన తోడేలు దానంతటదే వచ్చేస్తుంది లూసీ పరిస్థితి ఎప్పటిలానే వుంటుంది ఆఖరి క్షణాల్లో వున్న తన ప్రేయసి లూసీని ముద్దు పెట్టుకోబోతున్న ఆర్థర్‌ను మెడ పట్టుకొని లాగిపారేస్తాడు వాన్ హెల్సింగ్ లూసీ చనిపోతుంది కానీ ఆమె ముఖం చాలా అందంగా మారిపోయి చనిపోయినట్లుకాక నిద్రిస్తున్నట్లుగానే వుంటుంది మిగతా వ్యవహారాలనీ వాన్ హెల్సింగ్, డాక్టర్ సెవార్ చూస్తుంటారు

నీడగా వున్నచోట కూర్చున్నాం కొన్ని నిముషాల వరకు శూన్యంలోకి సూటిగా చూస్తూ వుండి పోయాడు జోనాథన్ తర్వాత కళ్ళు మూసుకుని, తల నామీద వాల్చి నిద్రలోకి ఒరిగిపోయాడు అతను అలా నిద్ర పోవటమే మంచిదని, నేనుకూడా అతని నిద్ర చెడగొట్టలేదు ఇరవై నిముషాల తర్వాత అతను నిద్రలేచాడు మొహంలో నవ్వు కనపడింది

"ఏమిటి మినా, నెను నిద్రపోయానా ? క్షమించు, నిన్ను ఇబ్బంది పెట్టాను ఎక్కడైనా ఓ కప్పు టీ తాగుదాం" అన్నాడు అతన్ని చూస్తుంటే, ఇందాకటి విషయం పూర్తిగా మర్చిపోయినట్టు కనిపించాడు జబ్బులో వున్నప్పుడు గతాన్నంతా మర్చిపోగలిగావా, ఇందాకటి విషయం ఏదో కాస్త గుర్తుచేసి వుంటుంది ఇట్లావిషయాల్ని మర్చిపోవడం నాకు యిష్టం వుండదు ఈ రకం జబ్బు ఇలాగే సాగితే మెదడుకు పెద్ద దెబ్బ అయినా నేను ఏ విషయమూ అతన్ని అడగదల్చుకోలేదు దాని వలన అతనికి కీడు చేసినదాన్ని కావచ్చు కానీ, అతను విదేశాల్లో వున్నప్పుడు జరిగిన విషయాలేమిటో తెలుసుకోవాలి అతనిచ్చిన నోట్ బుక్‌ను పార్శిల్‌చేసి పెట్టాను కదా ఇప్పుడు దాన్ని తెరిచి ఏం రాసివుందో చూసే సమయం వచ్చిందా అన్న భయం వేస్తోంది ఓ జోనాథన్, ఒకవేళ నేను తప్పు చేశాననుకుంటే నన్ను క్షమించు నువ్వు క్షమిస్తావని నాకు తెలుసు నీ కోసం ఇట్లా చెయ్యాల్సి వస్తోంది


తర్వాత అన్నీ విషాద వార్తలే మిస్టర్ హాకిన్స్ లేకపోవడంతో ఇల్లంతా బోసిగా వుంది జోనాథన్‌కు నలతగా వుండి మగతగా పడుకున్నాడు ఇప్పుడు ఈయనెవరో వాన్ హెల్సింగ్‌ట, ఆయన దగ్గర్నుండి ఓ టెలిగ్రాం

"మీకు విచారం కలిగించే వార్త మిసెస్ వెస్‌టెన్‌రా (లూసీ తల్లి) అయిదు రోజుల క్రితం చనిపోయింది లూసీ మొన్న చనిపోయింది ఇద్దర్నీ ఈరోజే సమాధి చేసారు "

అయ్యో ! కొద్ది మాటల్లో ఎంత విషాదం ! పాపం, మిసెస్ వెస్‌టెన్‌రా ! పాపం లూసీ ! వెళ్ళిపోయారు పావం, ఆర్థర్ ! ఎంత మధురమైన జీవితాన్ని కోల్పోయాడు ఓ దేవుడా, ఈ బాధలన్నీ దిగమింగే శక్తిని ప్రసాదించు

డాక్టర్ సెవార్డు డైరీ :

సెప్టెంబర్, 22 అంతా అయిపోయింది ఆర్థర్ 'రింగ్'కి తిరిగి వెళ్లిపోయాడు, క్విన్సీ మోరిస్‌ను తన వెంట తీసుకుని క్విన్సీ ఎంత మంచివాడు ! మా అందరికన్నా లూసీ మరణం గురించి అతనే ఎక్కువ బాధపడ్డాడని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను అతను తన బాధనంతా దిగమింగి పర్వతంలా నిలబడ్డాడు అమెరికా గనక ఇట్లాంటి వ్యక్తుల్ని ప్రసాదించగలిగితే, నిజంగా ప్రపంచంలో అది శక్తివంతమైన దేశంగా తయారవుతుంది వాన్ హెల్సింగ్ మళ్ళీ ప్రయాణం చెయ్యాల్సిన అవసరం వుంది గనుక, విశ్రాంతి తీసుకుంటున్నాడు అతను ఈ రాత్రే ఆంస్టర్‌డామ్ వెళిపోతాడు మళ్ళీ రేపు రాత్రికి తిరిగి వస్తానంటున్నాడు ఆయన స్వయంగా చేయవలసిన పనులు ఏవో వున్నాయట లండన్‌లో అతనికి పని వుందట వీలైతే అతను నాతోపాటు వుంటాడు ఇక్కడ పాపం, ఈ వారంరోజులూ అతను విరామం లేకుండా గడపటంవల్ల, కాస్త చిక్కిపోయాడు ఖననం జరుగుతున్న సమయంలో, అతనిలోని బాధ ఎంతో బలవంతగా అణిచిపెట్టుకున్నట్టు తోచింది అంతా అయిపోయాక మేం ఇద్దరం ఆర్థర్ పక్క నిలబడ్డాం ఆర్థర్ తన రక్తాన్ని లూసీ నరాల్లోకి ఎక్కించిన విషయం మాట్లాడుతున్నాడు అతనలా మాట్లాడుతుంటే, వాన్ హెల్సింగ్ మొహం వివర్ణ



అవి - ఇవి

★ మనదేశంలో అత్యధిక ప్రవేశరుసుము గల థియేటర్ ఇండోర్‌లోని 'అజంతా' మినీ సినిమా. ఇక్కడ ఒక టిక్కెట్టు ఖరీదు రూ. 10. (ఇందులో వినోదపు పన్ను 6 రూపాయలు).

★ "హిమ్మత్‌వాలా" చిత్రంలో శ్రీదేవికి హిందీ సంభాషణలను నేపథ్యంలో రజనీశర్మ పలికింది.

★ పబ్లిసిటీ కోసం ప్రాకులాడే ఐ. ఎస్. జోహర్ ఇటీవల కొత్త స్టంటు వేశాడు. ఈమధ్య పాకిస్తాన్ వెళ్లిన మన క్రికెట్ క్రీడాకారుల జట్టుకు "ఛండాలంగా ఆడుతున్నారు. మరో టెస్ట్‌లో పాల్గొనకుండా వెంటనే తిరిగి వచ్చేస్తే, మన పరువును నిలబెట్టినట్లవుతుంది," అంటూ టెలిగ్రామ్ ఇచ్చాడట!

★ ప్రముఖ హొయ్సాలా వర్తకీమణి "శాంతల" జీవితగాథను కన్నడంలో ప్రముఖ దర్శకుడు పుట్టన్న రూపొందిస్తున్నారు. శాంతలగా మంజుభార్గవి నటిస్తోంది.

★ "ఆనందభైరవి" చిత్రంలో ప్రధాన పాత్ర నిర్వహిస్తున్న గిరీష్‌కర్నాడ్ దర్శకత్వం వహించే "ఉత్సవ్" హిందీ చిత్రానికి శూద్రకుని మృచ్ఛకటిక మాతృక. ఈ చిత్రాన్ని సమర్పించే శశికపూర్‌తోపాటు రేఖ, కునాల్ కపూర్, అనూరాధ పాత్రధారులు. లక్ష్మీకాంత్ – ప్యారేలాల్ సంగీత దర్శకులు. మే విడుదల.

★ లోగడ కొన్ని కత్తిరింపులతో 'ఎ' సర్టిఫికేట్ ఇవ్వబడిన "అపరాధ్, దో రహా" చిత్రాలకు మళ్ళీ రీసర్టిఫికేట్ ఇచ్చేటప్పుడు అదనంగా మరికొన్ని కత్తిరింపులు సూచించబడ్డాయట.

★ "వాలిబమే వా వా" (యౌవనమే రా రా) అనే తమిళ చిత్రం వెయ్యి అడుగుల మేరకు కత్తెరకు బలి అయ్యాక సెన్సార్‌వారి పాస్ ముద్ర పొందిందట.

★ దాదాపు పాతికేళ్ళుగా హిందీ, తదితర భాషా చిత్రాల్లో పాడిన నేపథ్య గాయకుడు మహేంద్రకపూర్ తొలిసారిగా ఒక పంజాబీ చిత్రంలో నటిస్తున్నాడు.

★ నటుడు ప్రతాప్‌పోతన్ తమిళంలో ఒక చిత్రాన్ని నిర్మించదలిచాడు. అందులో సిల్క్ స్మితకు పోటీగా 'నైలెక్స్ నళిని' అనే నటిని పరిచయం చేయబోతున్నాడట.

★ "బాబు" అని టైటిల్స్ గల కొన్ని హిందీ చిత్రాలు ఫ్లాప్ అయ్యాయి. అవి: "బొంబాయ్‌కా బాబు, బనారసి బాబు, ఛైల్లా బాబు, వకీల్ బాబు, డాక్టర్ బాబు." అంచేత "షెహ్రా బాబు" అనే చిత్రాన్ని తయారుచేసే నిర్మాత ఎందుకైనా మంచిదని ఆ చిత్రం పేరును "ఆన్ ఔర్ షాన్"గా మార్చేశాడు!

★ ప్రైవేట్ వయర్లెస్ రేడియో సెట్‌కుగాను తనకో పర్మిట్ కావాలని ఇటీవల అమితాబ్ బచ్చన్ కేంద్ర ప్రభుత్వ కమ్యూనికేషన్స్ శాఖకు దరఖాస్తు పెట్టుకున్నాడు. సాధారణంగా అత్యవసరంగా మాట్లాడదలచినవారికే ఆ పర్మిట్ ఇస్తారు. తాను ఎవరితో మాట్లాడదలచినదీ కూడా దరఖాస్తులో పేర్కొనాలి. అమితాబ్ పేర్కొన్న ముగ్గురు వ్యక్తులు: ప్రకాశ్‌మెహ్రా, మన్‌మోహన్‌దేశాయ్, రాజీవ్ గాంధీ. (మొదటి ఇద్దరూ చిత్ర నిర్మాతలు)

"సూక్ష్మంలో మోక్షం'

"ఏప్రిల్, మే నెల్లో 15–30 తేదీలమధ్య జరిగే రెండు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ అధినేత దగ్గుబాటి భాస్కరరావు. వీరి పై చిత్రానికి మార్చి 3, 4, 5 తేదీలలో పాటలు రికార్డయ్యాయి. సుమన్, విజయశాంతి, గొల్లపూడి మారుతీరావు, పి. ఎల్. నారాయణ, రాళ్ళపల్లి, అత్తిలి లక్ష్మి, అన్నపూర్ణ, వహీదా తారాగణం. కాశీ విశ్వనాథ్ కథ, సంభాషణలు రాశారు. బాలమురుగన్ స్క్రీన్‌ప్లే సమకూర్చారు.

సత్యం స్వరకల్పనలో ఆత్రేయ, కొసరాజు గీతాలు రాశారు. చెంగయ్య ఛాయ, రంగారావు శిల్పంతో రాజాచంద్ర దర్శకుడు.



'మాయింటి ప్రేమాయణం'లో చంద్రమోహన్, సులక్షణ

'పల్లెటూరి పిడుగు'లో మోహన్‌బాబు, కవిత

సినిమా



కృష్ణంరాజు హీరోగా సత్యనారాయణరాజు చిత్రం

"ఫిబ్రవరి 2 నుంచి 23 వరకు మొదటి షెడ్యూల్ జరుగుతుంది," అన్నారు జి. సత్యనారాయణరాజు. ఈయన కృష్ణంరాజు సమర్పణలో నిర్మించే రాధాకృష్ణా మూవీస్ ద్వితీయ చిత్రానికి జనవరి చివరి వారంలో పాటలు రికార్డయ్యాయి. కృష్ణంరాజు, మురళీమోహన్, జయసుధ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజా, త్యాగరాజు, సారథి పాత్రధారులు. కాశీ విశ్వనాథ్ సంభాషణలు, వేటూరి గీతాలు, రాజన్ – నాగేంద్ర సంగీతం, దేవరాజ్ ఛాయ, భాస్కరరాజు శిల్పంతో కొమ్మినేని దర్శకుడు. ★

తవ సమాధిలో పడుకుని వుంటుంది, లండన్‌కి దూరంగా

ఇక నేను ఈ డైరీని ముగించేయవచ్చు మళ్ళీ దీన్ని తీసి రాయటం అంటూ జరిగితే, కొత్త మనుషుల గురించి, కొత్త విషయాల గురించి రాస్తాను నా జీవితంలో ప్రేమకు సంబంధించిన విషయానికి ఇక్కడ ముగింపు చెప్పేస్తున్నాను, ఎంతో విచారంతో, చిగురించని ఆశతో

"ది వెస్ట్ మినిస్టర్ గెజిట"

సెప్టెంబర్, 25:

హాంప్‌స్టెడ్‌లో జరిగిన అంతుపట్టని విషయం

హాంప్‌స్టెడ్ పరిసర ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న సంగతులు పత్రికల్లో ప్రముఖంగా చోటు చేసుకుంటున్నాయి, "కెన్‌సింగ్‌టన్‌లో జరిగిన దారుణం" లేక "కత్తిపోట్ల స్త్రీ" లేక "నల్లటి స్త్రీ" ఇట్లాంటి శీర్షికలతో గత రెండు మూడు రోజులు, పిల్లలు ఇల్లు వదలి తిరగటాలు, ఇంటికి తిరిగి రాకపోవటాలు లాంటి వార్తలు అందు తున్నాయి ఇటువంటి సంఘటనల్లో వున్న పిల్లలు చాలా చిన్నవాళ్ళు వాళ్ళకు ఏం జరిగిందో సరిగా చెప్పలేని వయసులో వున్నారు ఒకటి మాత్రం వాళ్ళు ఖచ్చితంగా చెప్పగలుగుతున్నారు అదేమిటంటే వాళ్ళు ఒక ఆవిడ వెంటపడి పోవటం ఇట్లా పిల్లలు మాయమవడం, సాయంత్రం బాగా చీకటిపడ్డాక జరుగుతోంది రెండు సంఘటనల్లో మాత్రం పిల్లలు మరునాడు తెల్లవారింతర్వాతగానీ కనపడ లేదు మొట్టమొదట కనపడని బాలుడ్ని అడిగితే ఎవరో ఒక 'అందమైన ఆమె' తనను షికారుకు రమ్మన్నదనీ, అట్లా ఆమెవెంట వెళ్ళాననీ చెప్పాడు తర్వాత అట్లా కనపడకుండాపోయి దొరికిన వాళ్ళను అడిగినా, వాళ్ళూ అదే ధోరణిలో చెప్పారు పిల్లలకు కూడా ఇప్పుడు ఇది ఒక ఆట అయిపోయింది ఒకళ్ళు 'అందమైన ఆమె'లా నటిస్తూ, పిల్లల్ని ఎత్తుకు పోతున్నట్టు, పిల్లలు దొంగాట చాలా తమాషాగా ఆడు తున్నారు ఓ ప్రక్క పిల్లల్ని నిజంగా ఎత్తుకునిపోయి మళ్ళీ వదిలిపెడుతుంటే, ఇక్కడ పిల్లలు ఆ ఆట ఆడటం, గొప్ప వింతగా వుంది, చూసేవాళ్ళకి ప్రముఖ నటీమణులకన్నా, కొన్నిచోట్ల ఈ పిల్లల నటన (ఆ అమ్మాయి వేషంలో) చక్కగా వుంటోందని మా విలేఖరి రాస్తున్నాడు

ఈ విషయాలు చాలా తమాషాగా వున్నా, చాలా జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయం ఒకటుంది ఇట్లా సాయంత్రం వేళల్లో కనపడ కుండాపోయి మళ్ళా దొరికిన పిల్లల్ని ఎరిశీలించగా, వాళ్ళ గొంతు దగ్గర చర్మం చిరిగినట్టుగా, గాట్లు కనిపించాయి ఆ గాయాలు ఎట్లా వున్నాయంటే, ఏదో ఎలుకగానీ, చిన్న కుక్కపిల్లగానీ కొరికినట్టుగా వున్నాయి అందరి గాయాలు ఒకేరకంగా వున్నాయి, ఏదో ఒకరకం జంతువు కొరికినట్టుగా బయట వూరికే తిరుగాడుతున్న పిల్లల్ని జాగ్రత్తగా కనిపెట్టి వుండమని పోలీసువాళ్ళకి ఆదేశాలు జారీచేసారు ముఖ్యంగా హాంప్‌స్టెడ్ ప్రాంతంలో తిరుగుతూ కనిపించిన చిన్నపిల్లల్ని, లేక ఏదైనా వూరకుక్కగానీ కనపడితే, జాగ్రత్తగా పరిశీలించమన్నారు

"ది వెస్ట్ మినిస్టర్ గెజిట"

సెప్టెంబర్, 25

ప్రత్యేక అనుబంధం

"హాంప్‌స్టెడ్ దారుణ సంఘటనల్లో మరో బాలునికి గాయాలు"


'అమ్మాయి బలే బాంది' ఉదంతం.

నేటి ఉదయం హాంప్‌స్టెండ్ ప్రాంతానికి దగ్గరగా, షూటర్స్ హిల్ చేరువలో ఒక బాలుని అక్కడి పొదలో కనుగొనటం జరిగింది ఆ బాలుడు గత రాత్రి నుంచి తప్పిపోయాడు ఇటువంటి సంఘటనలు ఈ ప్రాంతంలో చాలా తక్కువగా జరిగాయి ఆ బాలుని పరీక్షించగా, అతని గొంతు దగ్గర, మునుపటి కేసుల్లోలాగే, కొరికినట్టు గాట్లు కనిపించాయి ఆ బాలుడు చాలా బలహీనంగా, బాగా చిక్కిపోయి కండలు లేకుండా కనిపించాడు ఆ బాలుడ్ని అడగ్గా, తనుకూడా 'అందమైన ఆమె' పిలువగా వెళ్ళానని చెప్పాడు ఈ విషయాలు మా ప్రత్యేక విలేఖరి రాస్తున్నారు

మినా హార్కర్ డైరీ

సెప్టెంబర్, 23 పీడలాంటి రాత్రి గడచిన తర్వాత జోనాథన్ బాగానే వున్నాడు అతను చెయ్య వలసిన పని బోళ్ళంత వుండటం నాకు సంతోషంగా వుంది అతను పనిలో పడితే, ఈ భయంకర ఆలోచనలు అతని బుర్రలోకి వెళ్ళవు కొత్తగా వచ్చిన బాధ్యతలు అతను చక్కగా నిర్వర్తించగలుగుతు న్నందుకు నాకు చాలా ఆనందంగా వుంది నాకు తెలుసు, అతనికి అతనే సాటి అని జోనాథన్ ఎప్పుడూ ఎంతో ఎత్తుకు ఎదిగి, తన వృత్తిపరంగా బాధ్యతలు గొప్పగా చేస్తుంటే, నాకెంతో గర్వంగా వుంటుంది భోజనానికి రాలేనని బయట పనులున్నాయని వెళ్ళి పోయాడు నాకు ఇప్పుడు ఇంట్లో పని అయి పోయింది కనుక జోనాథన్ నోట్‌బుక్ తీసి, నా గది తలుపులు వేసుకుని చదవాలి

సెప్టెంబర్, 24 గత రాత్రి నాకు ఏ మాత్రం రాయాలని అనిపించలేదు జోనాథన్ నోట్‌బుక్ చదివాక నా మనసు వికలమైంది పాపం, అతను ఎంత బాధకు లోనయ్యాడో, అది నిజంగానీ అతని భ్రమగానీ అసలు అందులో ఏమైనా నిజం వుందా అన్న ఆశ్చర్యం కలుగుతోంది అతని మెదడుకు జ్వరం వచ్చి ఇవన్ని రాసివుండాలి, లేక ఇవన్నీ రాయ టానికి మరేదైనా కారణం వుందా? బహుశా వీటికి జవాబులు నాకు దొరక్క పోవచ్చు, ఎందు కంటే, ఈ విషయాలు మళ్ళీ జోనాథన్ ముందుకు తీసుకువచ్చే ధైర్యం లేదు గాబట్టి. మరి నిన్న ఒక వ్యక్తిని చూసాం! అతను అచ్చు ఇట్లాగే వర్ణించ బడ్డాడు పాపం, ఆ వ్యక్తిని చూసే జోనాథన్ మళ్ళీ బుర్ర పాడుచేసుకుని వుంటాడు పెళ్ళిరోజున జోనాథన్ నాతో ఏమన్నాడో ఇంకా గుర్తుంది "తర్వాత దాని గురించి నాకు చెప్పకు, ఎప్పుడైనా నేను నిద్రలో వుండిగానీ, మేల్కొనిగానీ, మతి స్థిమితంగా వుండిగానీ, లేనప్పుడుగానీ, ఎంతో బాధ్యతతో ఆ ప్రసక్తి తీసుకునివస్తే తప్ప" అన్నాడు మళ్ళీ కథ మొదలవుతోంది డ్రాకులా లండన్ వస్తున్నట్టున్నాడు ఒకవేళ అదే నిజమయితే, అతను తన బలగంతో లండన్ వచ్చేసి వుంటాడు ఇప్పుడు జోనాథన్ డైరీ మంచి సమయంలోనే చూసాను ఇప్పుడు మేం ఎంతో



బొంబాయి బైస్కోప్



శ్రీమతి దుర్గ

తలాక్.. తలాక్.. తలాక్..

దిలీప్‌కుమార్ చాలా కాలం క్రిందట తన కంటే వయసులో ఎంతో చిన్నదైన సైరాబానుని పెళ్లి చేసుకున్నాడు. సైరాబాను సినిమాల్లో నటించడం మానేసి గృహిణిగా స్థిరపడిపోయింది. పెళ్లై ఎన్నేళ్లయినా పిల్లలు లేకపోవడం దిలీప్—సైరాల మధ్య ఒక అడ్డుగోడగా అయింది. కారణం ఏమైతేనేం, ఆ మధ్యనే దిలీప్‌కుమార్ అస్మా అనే ఆవిడ్ని రెండో పెళ్లి చేసుకున్నాడు. సంతానం కోసం అన్నారు కొందరు. పబ్లిసిటీ స్టంట్ అన్నారు మరికొందరు. ముందు గొడవ పడినా తర్వాత రాజీపడిపోయింది సైరాబాను. అయితే ఈ మధ్యనే కొన్ని రోజుల క్రిందట తన రెండో భార్య అస్మాకి 'తలాక్' అంటే విడాకులు ఇచ్చేశాడు దిలీప్‌కుమార్. బొంబాయి నుంచి తన సోదరుడితో తిరిగి కలకత్తా వెళ్లిపోయింది అస్మా.

వ్యక్తిగత జీవితంలో ఎలా ఉన్నా నట జీవితంలో మహానటుడన్న పేరు దిలీప్‌కుమార్‌కి నేటికీ అలాగే ఉంది.





కదిలించిన గానం ...

లతామంగేష్కర్ పాట అంటే మాధుర్యానికి మరో పేరు అంటారు కదా.

ఇటీవల లతామంగేష్కర్ దుబాయిలో ఒక ప్రోగ్రాం ఇచ్చిందిట. లతా పాడుతోంది. శ్రోత లందరూ మంత్ర ముగ్ధులై వింటున్నారు. ఆ శ్రోతలలో ఒక డాక్టర్ తన్మయత్వంతో ఊగిపోతూ ఉంటే ఆ తన్మయతలో అతనికి హార్ట్ ఎటాక్ వచ్చిందట. అదృష్టవశాత్తూ ఆ శ్రోతలలో మరో డాక్టర్ కూడా ఉన్నాడట. రెండో డాక్టర్ మొదటి - డాక్టర్‌కి అవసరమైన చికిత్స చేసి రక్షించాడట.

హృదయాలను కదిలించే గానం అంటే ఇదేనేమో...

ఎందుకని... ?

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో భారత ప్రభుత్వం చాలామందికి పద్మశ్రీ, పద్మభూషణ్ మొదలైన గౌరవ బిరుదులు ఇచ్చింది. అయితే అంతమందికి ఇచ్చి అమితాబ్‌బచ్చన్‌కి పద్మశ్రీ ఎందుకని ఇవ్వలేదు ? అంటూ బొంబాయి చిత్ర రంగంలో చాలామంది వాపోతున్నారట.

కన్నడ రాజ్‌కుమార్‌కి, మళయాళ ప్రేమ్‌నజీర్‌కి పద్మభూషణ్ ఇచ్చారు. మరి అమితాబ్‌కి పద్మశ్రీ మాత్రం ఇస్తే అంత బావుండదనుకున్నారేమో — పోనీ పద్మభూషణ్ ఇచ్చేద్దామనుకుంటే అమితాబ్ ఇంకా అంత స్థాయిని అందుకోలేదన్న అనుమానం వచ్చిందేమో...

అయినా అమితాబ్‌కి బిరుదులూ, సన్మానాలూ అవసరమా... ప్రజాభిమానాన్ని మించిన అవార్డు ఏముంది...



ఆమె చెప్పిన మాట...

నటుడు, నిర్మాత, దర్శకుడు సునీల్‌దత్ భార్య, ఆనాటి మహానటి నర్గిస్ కేన్సర్ వ్యాధితో ఆమధ్య మరణించింది. నర్గిస్‌ని కాపాడాలని సునీల్‌దత్ ఎన్నో ప్రయత్నాలు చేశాడు. న్యూయార్క్‌లోని స్లోన్ కేటరింగ్ ఆస్పత్రిలో ఆమెని చేర్పించాడు. అక్కడ ఒకరోజు ఎంతో సీరియస్ స్థితిలో ఉన్న నర్గిస్ భర్తతో ఇలా అన్నది.

"ఇక్కడ ఈ ఆస్పత్రిలో నాకు అన్ని సౌకర్యాలూ ఉన్నాయి. కేన్సర్ రోగికి అత్యంత ఆధునిక చికిత్స చెయ్యడానికి అన్ని ఏర్పాట్లూ ఇక్కడ ఉన్నాయి. కానీ, మన దేశంలో కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న పిల్లలూ, పెద్దలూ, స్త్రీలూ ఎందరో ఉన్నారు. ఇంత ఖరీదైన చికిత్స మాట అలా వుంచి అసలు కనీస చికిత్సకి కూడా అవసరమైన డబ్బు లేక ఇబ్బంది పడుతున్న కేన్సర్ రోగులు ఎందరో ఉన్నారు. వాళ్లకి సహాయపడటం కోసం మనం ఏదైనా చెయ్యాలి."



ఎంతో ఖర్చు చేసినా, కేన్సర్‌కి బలి అయిపోయింది నర్గిస్. కానీ ఆమె అన్న మాటలు సునీల్‌దత్ మర్చిపోలేదు.

తాను స్వయంగా దర్శకత్వం వహించి, ఒక చిత్రం నిర్మించి, ఆ చిత్రం ద్వారా వచ్చే ఆదాయం మొత్తం కేన్సర్ రోగుల చికిత్సకు సహాయపడే ఒక ట్రస్ట్‌కి ఇవ్వాలని ఆనాడే నిర్ణయించుకున్నాడు సునీల్‌దత్. దాని ఫలితమే సునీల్‌దత్ నిర్మించి, నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'దర్ద్‌కారిశ్తా'.

'దర్ద్‌కారిశ్తా' కథ కూడా కేన్సర్‌కి సంబంధించినదే. ఈ చిత్రంలో కేన్సర్ సర్జన్‌గా సునీల్‌దత్, కేన్సర్‌పై రిసెర్చి చేస్తున్న మరొక డాక్టర్‌గా స్మితాపాటిల్, సునీల్‌దత్ భార్యగా రీనారాయ్ నటిస్తున్నారు.

ఒక మంచి ప్రయోజనం కోసం శ్రమ పడుతున్న సునీల్‌దత్‌ని మనసారా అభినందించక తప్పదు.

కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతి కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగావుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు ఐదారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు – బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులంటించిన కవరు జతవేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

– సం॥

ఏజాతి నాగరికతో?



ఎ.రేవతి

చల్లగాలి రివ్వుమని వీస్తోంది ఆకులు, కొమ్మలు వూగిపోతున్నాయి అంతకంతకూ తుఫానుగాలి విజృంభిస్తోంది. ఆకాశం మేఘావృతమై వుంది. కనుచూపు మేరలో ఆకాశం కనిపించడంలేదు మెల్లగా సన్నని తుంపర కిటికీలోనుండి గదిలోకి పడుతోంది. లేచి కిటికీ ముయ్యాలంటే బద్ధకంగా వుంది

చేతిలోని సైన్సు ఫిక్షను సోఫాలో పక్కన పెడుతూ, ఒళ్ళు విరుచుకుంటూ లేచాను బద్ధకంగా. నా కెందుకో మొదటినుండీ సైన్సు ఫిక్షన్లంటే వల్లమాలిన అభిమానం లేనిది వున్నట్లు ఊహించి కళ్ళకు కట్టినట్లు అభూత కల్పనలు చేసి చూపడం కూడా ఒక ఆర్టేకదా! ఈ సమస్యల్లోంచి, బాధ ల్లోంచి కాస్సేపైనా తప్పించుకుని ఆ కల్పనా జగత్తులో విహరించడానికి ఇది ఒక సోపానమేమో అనిపిస్తుంది అప్పుడప్పుడు

ఎవరూ లేనివారికి పుస్తకాలే మంచి నేస్తం తల్లిలా తన ఒడిలోకి తీసుకుని, సేదదీర్చి, లాలించి, బుజ్జగిస్తాయి మంచిపుస్తకం చదువుతున్నంత సేపూ ఎంత ఆనందమో! ఒక్కోసారి ఆ ఆనందం ఇట్లే మాయమైపోతున్నట్లు అనిపిస్తుంది అలాం టప్పుడు బాధ కలిగినా బ్రతుకులో అదొక మరపు రాని అనుభూతిగా మిగిలిపోతుంది

అయ్యో, వర్షం పెద్దదైంది గదంతా జల్లు పడుతోంది నాదంతా ఊహాజగత్తని మా వాళ్ళు హేళన చేస్తారు ఏంచెయ్యను మరి నాకు నిజ జీవితంకంటె ఫిక్షన్ ఎక్కువ ఇష్టం అని ముందే చెప్పానుగా.

కిటికీ మూస్తూంటే యధాలాపంగా నా కళ్ళు ఎదురింటివైపు చూసాయి ఒక్కసారి జుగుప్స అసహ్యం చోటుచేసుకున్నాయి ఎదురింటి గేటు ముందు ఫారెనుకారు ఆగింది అందులోనుండి సుతారంగా దిగింది ఇంగ్లీషు దొరసాని బొద్దుగా గులాబిరంగు ఒళ్ళు, బాబ్డ్ హెయిర్, గులాబిరంగు ఫ్రిల్‌ఫ్రాక్, చెవులకి పూసలస్టడ్సు, చేతిలో వేనిటీ బేగ్, హైహీల్స్.

మొత్తానికి అప్పుడే విరబూసిన గులాబిలా వుందావిడ ఇది ఏరకం అందమో నాకు అంతు చిక్కదు కానీ పాశ్చాత్యుల దృష్టిలో మాత్రం ఖచ్చితంగా ఆవిడ వీనస్ అయివుంటుంది అంత వరకూ గ్యారంటీ ఇవ్వగలను

ఆవిడ ఎప్పటిలాగే చిరునవ్వుతో మా కిటికీ వైపు చూసింది అంతే కట్టలు తెంచుకున్న కోపంతో — కాదు బలంతో కిటికీ తలుపులు మూసేసాను సోఫా ఒడిలో తల దాచుకున్నాను

భర్త ఉద్యోగ రీత్యా విశాఖపట్నం వదిలిపెట్టి మద్రాసు మహానగరంలో ఎనిమిదేళ్ల క్రితం కాలు పెట్టాను అదంతా అరవ సామ్రాజ్యం కావడం తోనూ, మొదటి నుండీ నా కంతగా స్నేహాలంటే ఇష్టం లేకపోవడంతోనూ నా ఒంటరితనం మరింత ఒంటరితనమైంది

విశాఖపట్నంలో ఉన్నప్పుడు తరచుగా బీచి కెళుతూ వుండేదాన్ని అలా ఒంటరిగా సముద్రపు ఒడ్డున కూర్చున్నప్పుడు ఎన్ని ఊహాలని? సముద్ర మెంత అగాధమైనదో నా ఊహలు అంతటి విశాల మైనవి అలా సముద్రతీరంలో కూర్చుని చూస్తే ఏదో మనస్సుకి తెలియని, కనిపించని అనిర్వచనీయ మైన సౌందర్యం ఆ కడలి కెరటాలలో కనిపించేది అటువంటి సౌందర్యం ప్రకృతి వరప్రసాదం కాదూ అనిపించేది

అసలు ఈ ప్రకృతి అంటే ఏమిటి? అది ఎలా ఏర్పడింది? నాకన్నీ ప్రశ్నలే జవాబు తెలిసినా, తెలియక పోయినా మనస్సు మాత్రం వీటి చుట్టూ పరుగులు తీయకమానదు ఇదొక చిత్రమైన మెంటాలిటీ ఏమో! అవునూ నేనే ఇలా ఆలోచిస్తానా లేక నాలాగ ఇంకా ఎవరైనా

అవునూ ప్రకృతి అంటే మొక్కలూ, మహావృక్షాలు, కొండలూ, కోనలూ, నదులూ, లోయలూ, సముద్రాలు, పశుపక్ష్యాదులు ఇవన్నీ కలిపితే ప్రకృతే కదూ! అయితే ఇవన్నీ ఎలా ఉద్భ వించాయి అబ్బ! ఒక ప్రశ్నకి జవాబు దొరికితే మరో ప్రశ్న

వసంతాలు గడిచిపోతున్నాయి ఋతువులు మారిపోతున్నాయి ఎన్ని మారుతున్నా కాలగమనం ఆగదు కదా! ఏమిటిదంతా? ఏదో మాయ అంతే కదూ!

నేనే కనుక చిత్రకారిణినైతే ప్రకృతిని ఎనలైజ్ చేస్తూ వాటిని అనేక కోణాల్లో, అనేక రకాలుగా కాన్వాసు మీద బంధించి — నా ప్రకృతి ఆరాధనని, అభిమానాన్ని, అభిరుచుల్ని బహిర్గత మయ్యేలాగ చిత్రించి నా కళ్లకెదురుగా వుంచుకుని తన్మయావస్థలో లీనమైపోనా? నా పేరు చిత్ర అని పెట్టారే — మరి పేరుకు తగ్గట్టు చిత్ర కారిణిగా నన్నెందుకు దీవించలేదు భగవాన్

అయినా ఇప్పుడేమయిందని అవన్నీ నా గుండె గోడలపై చెరగని ముద్రలుగా చిత్రించుకున్నాను అంతకంటే నాలాంటి సామాన్యురాలు చేయగలిగిందే ముంది కనుక

తలుపు చప్పుడవడంతో ఉలిక్కిపడి లేచాను వాచీ చూస్తే సమయం ఆరు అవస్తోంది అరే శ్రీ వారొచ్చే వేళైందే! ఏమిటో పిచ్చివూహాలూ నేనూ తలుపు తీసాను — ఎదురుగా శ్రీవారు, వారి కఠినమైన చూపులు

"మా ఫ్రెండు ఇంట్లో రాత్రి మేరేజ్ రిసెప్షన్ త్వరగా రెడీ అవ్వు సంగిలా తయారవ్వక మొన్న నేను ఢిల్లీనుండి తెచ్చిన గ్రీన్ బెనారస్ ఆర్గంజా చీర కట్టుకుని, పచ్చలసెట్టు పెట్టుకో"

ఆర్డర్సు జారీ అవుతున్నాయి

మనస్సు ఉడికిపోతోంది

తలుపు తీయగానే సరదాగా నవ్వడం, బుగ్గ మీద చిటికేస్తూ గుసగుసలాడడం, ఓరచూపులు చూస్తూ కౌగిలిలో బంధించడం, కొంగుపట్టుకు లాగడం — ఛీ ఒక్కటీలేదు పోలీసు చూపులు, మిలటరీ ఆర్డర్సు అవునూ నేనే ఇలాగా — లేక నాలాగి ఇంకా

అవును ఆయన చెప్పినట్లు తయారవ్వాలి గ్రీన్ బెనారస్ ఆర్గంజావే కట్టుకోవాలి పచ్చల సెట్టే పెట్టుకోవాలి ఇందుకు ఏ మాత్రం విరుద్ధంగా జరిగినా మాటల వాక్బాణాలు వాటిని విని తట్టుకునేశక్తి ఈ చిన్న గుండెకి ఏనాడో పోయింది

గుండె పొరల్లో గతం కదలాడింది మద్రాసులో కాపురం అనగానే మనస్సు పరవశించింది విశాఖ పట్నం సముద్రం వదులుతున్నందుకు బాధ కలిగినా, మద్రాసులోకూడా బీచ్ వుందని ఆశపడ్డాను మైలాపూర్‌లో ఇల్లు అనేసరికి బీచ్‌దగ్గరని సంబర పడ్డాను

ఒకరోజు ఆయన ఇంటికి లేటుగా వస్తానసే సరికి బీచ్ గుర్తుకొచ్చింది ఏమీతోచక ఆ సాయంత్రం క్రీంకలర్ పిషన్‌జార్జెట్ చీర కట్టుకొని, శృతిమించని మేకప్ చేసుకుని సముద్రం చూడాలనే ఉబలాటాన్ని అణుచుకుంటూ బీచికి బయలుదేరాను

తాళం వేస్తూంటే ఆయన స్కూటరు గేటు ముందు ఆగింది సరే ఇద్దరం కలిసే వెళ్ళచ్చు అనుకున్నాను మిలిటరీ కళ్లతో ఎక్కడికన్నట్లు ప్రశ్నించి లోపలికి రమ్మన్నారు

చూడ్డానికి నా కంటె ఎంతో పెద్దవారిలా వుండరు కానీ ఆయన ప్రతి కదలిక ఎంతో పెద్ద మనిషిలా వుంటుంది

కొత్తగా పెళ్ళైన జంటలో వుండవలసిన చిలిపితనం, సరదాలు అవీ ఏం లేనట్లే అనిపిస్తుంది ఆయనని చూస్తే

ఈ లోకంలో మేమిద్దరం మాకిద్దరు — ఇంక ఎవరూ లేరు అన్నట్లుగా మాకూ అంటూ ఒక చిన్న ప్రపంచాన్ని సృష్టించుకుని సరదాగా జాలీగా లైఫ్ ఎంజాయ్ చెయ్యాలనిపిస్తుంది కానీ వారికి ఆ ధ్యాసే లేదు బయటి ప్రపంచం ఎక్కువ నా ఆశయానికి గొడ్డలిపెట్టు అని సరిపెట్టుకోవడం కంటే చేయగలిగిందేముంది గనుక

"ఎక్కడికి వయ్యారంగా బయలుదేరావు" కటువుగా వినిపించింది మిలటరీ ఘర్జన

ఉలిక్కిపడ్డాను

"అలా చల్లగాలికి బీచ్ కెళదామని" మెల్లగా చెప్పాను

"ఏం చల్లగాలి డాబా మీదకి రావంటోందా?" హేళన ధ్వనించింది

"నాకు మొదటి నుంచి సముద్రమంటే ఇష్టం మా వైజాగ్‌లో "

"మీ వైజాగ్‌లో వూరేగేవని — ఇక్కడ కూడా ఇలా వళ్లంతా కన్పించే షిఫాన్లు అవీ కట్టుకుని రోజూ సాయింత్రాలు బీచిలో వయ్యారాలు ఒలక బోయడం కుర్రకారుని ఆకర్షించాలనా, గూండాలని రెచ్చగొట్టాలనా, నడు ఇంట్లోకి"


ఛీ! ఎంత మానర్‌లెస్‌గా మాట్లాడుతున్నారు


శరీరం కంపిస్తూంటే, పెదవులు వణుకు తూంటే, అవమాన భారంతో, నిస్సహాయంగా కిచెన్ లోకి పరుగుతీసాను

రోజూ కొంచెం కొంచెంగా చాలా అర్థ మయ్యేరు ప్రతి రోజూ ఏదో ఒక అవమానం మనస్సుకి కత్తికోత ఆశయాలకి గొడ్డలిపెట్టు మనస్సు ఏనాడో చచ్చిపోయింది కేవలం కట్టె మాత్రం బ్రతుకుతోంది

మానసికంగా ఎంతో కృంగిపోయి, కుమిలి పోతున్నాను

ఇదిగో — సరిగ్గా ఇలాంటి పరిస్థితిలోనే ఆవిడ అదే ఆ ఇంగ్లీషు లేడీ మా ఎదురింట్లో నాకు





కన్పించింది. ఎప్పటి నుండి వుందో నాకు తెలియదు. కానీ నేను గమనించింది ఈ మధ్యనే.

అందమైన చిన్ని భవనం, చుటూ పెద్ద గార్డెను. అందులో రకరకాల మొక్కలు. రోజూ ఆ చెట్ల చుట్టూ చెత్తాచెదారం క్లీన్ చేయించేది మాలిచేత.

ప్రతిరోజూ పొద్దున సాయంత్రం స్వయంగా ఆవిడ ఆ చెట్లకి సంరక్షణ చేసేది. రోజూ వాటిని కత్తెరతో, కత్తితో కట్ చేస్తూండేది. ప్రతి ఆకూ కొమ్మా పెరగడంతోనే బలైపోయేవి. ఒక్కొక్కసారి మొక్కని బయటకి తీసి వేళ్లని కత్తిరించి మళ్లీ పాతిపెట్టేసేది.

ఏమిటో పిచ్చిమనిషి. ఎప్పుడూ పిచ్చికి చెట్లగోలే. అవునూ. అంత శ్రద్ధగా సంరక్షణ చేసినా ఆ మొక్కలు మొక్కలుగానే వున్నాయి తప్పించి ఎదగవేమిటి? మిస్టరీ అర్థం కావడంలేదు.

ఒకరోజు మా కజిన్ వచ్చేడు. బాల్కనిలో నించొని అవీ ఇవీ మాట్లాడుకుంటూ నవ్వుకుంటు న్నాం. అదే సమయానికి శ్రీవారు వచ్చేరు.

''ఏమిటి ఆ విరగబడి నవ్వడం. బాడీ ఎక్స్‌పోజ్ చెయ్యడమే నా ధ్యేయం అనుకుంటే అంతలా నవ్వకుండానే చెయ్యొచ్చుగా'' నన్నుద్దేశించి అంటూ విసురుగా గదిలోకి వెళ్ళిపోయేరు.

మా కజిన్ మొహంలో కత్తివేటుకి నెత్తురు చుక్కలేనట్లు అయింది. నేను ఈ అవమానాలకి అలవాటు పడ్డదాన్ని కదా! నిమిషంలో తేరుకున్నాను.

ఇంతలో ఇంట్లోంచి వస్తోంది మా కసాయిది. ఇంగ్లీషు దొరసానికి ఈ మధ్య కసాయి అని పేరు పెట్టుకున్నాను ముద్దుగా. చేతిలో కత్తులూ, కటార్లు, నీళ్ల జగ్గులు, టబ్‌లూ ఒకటేమిటి అన్ని పరంజామాలతో హంగామాగా బయటకి వచ్చింది. ఎన్నాళ్లనుండో తెలుసుకోవాలనుకున్న ప్రశ్నకి జవాబు తెలుసుకోవాలి పరిస్థితి అంత బాగులే నప్పటికీ.

''శరత్'' మృదువుగా పిలిచేను.

''ఊ'' భారంగా తలెత్తాడు. ఇంకా అవమానపు ఛాయలు పోలేదు.

''ఇదిగో ఆ ఎదురింటి దొరసానిని నాలుగేళ్ల నుంచీ గమనిస్తున్నాను. ఆవిడ ప్రతిరోజు పొద్దున్న

ఏజాతి నాగరికతో ?

సాయంత్రం ఆ చెట్లని చిత్ర హింసలు చేస్తుంది. పెరిగిన ప్రతి ఆకు, కొమ్మని కత్తిరించడం ప్రతి రోజూ ద్విగుణీకృతమైన ఉత్సాహంతో ముక్కలు ముక్కలుగా చెయ్యడమే కాకుండా ఏదో పైశాచికానందం అనుభవిస్తున్నట్లు తనలో తను నవ్వుకుంటూ వచ్చిన వారికి ఆ మొండి చెట్లను గురించి ఉత్సాహంగా ఏదో చెప్పడం, ఈ కసాయిదానికి తగ్గట్టు వచ్చినవాళ్ళు కూడా ఆవిడని మెచ్చుకోవడం, కిలకిలా నవ్వులు తర్వాత షేక్‌హాండ్లు, వీడ్కోళ్ళు. ఆ మొక్కలు మాత్రం ఎప్పటికీ అంతే! అవి పెరగవు. అసలీపాటికి ఆ మొక్కలు ఎంత పెద్దవవ్వాలి. ఏమిటీ మిస్టరీ? ఏమిటీ ఆనందం? నీకు ఏమైనా తెలుసా ?''

ఉండబట్టలేక సమయం, సందర్భం కానప్పటికీ అతని మనస్సు బాగులేనప్పటికీ ఆవేశం పట్టలేక అడిగేసాను.

అతను తల పంకించి ఓసారి కసాయి గార్డెను పరిశీలించాడు. అర్థమైనట్లు నన్ను చూసేడు. ఏమిటన్నట్లు కళ్ళతో ప్రశ్నించాను.

''దానిని బోన్‌సాయి అంటారు.

''ఏమిటి నేను కసాయి అంటే నువ్వు బోన్‌సాయి అంటావు. ఆటపట్టిస్తున్నావా ?''

''అవునవును ఆట పట్టించినట్లే వుంది నా పరిస్థితి. నేను రేపు హౌరా మెయిల్‌కి వైజాగ్ వెళ్ళిపోతున్నాను. ఆఁ, అడిగేవుకాబట్టి చెప్తున్నాను. ఆ చెట్లని పెంచే పద్ధతిని బోన్‌సాయి అంటారు. అది జపానువారి ఆర్టు. వెయ్యి సంవత్సరాల క్రితం ఉద్భవించింది. మొక్కలని పెరగనీయకుండా వచ్చిన ప్రతి ఆకుని, కొమ్మని నరికివేస్తూంటే ఎన్నాళ్ళైనా అది గుబురుగా అంతే వుంటుంది. పెరగదు'' అని చెప్పి ఇంట్లోకి వెళ్ళిపోయేడు.

హు, ఎంత కఠినమైన ఆర్టు. ఆర్టుపేరుతో ఆ చెట్లను నిర్దాక్షిణ్యంగా చిత్రహింసలపాలు చేస్తూంటే... ఒహ్, ఎంతటి నరకయాతన. నరకం అంటే ప్రత్యక్షంగా కనిపిస్తోంది. అన్ని చెట్ల లాగా ఏపుగా ఎదిగి మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లవలసిన చెట్టు ఎదగని మోడై నాశనమవడానికి కారణం ఆ చెట్ల తలరాతా లేక అవి కసాయి చేతిలో పడ్డ నేరమా ?

అన్నట్లు ఈ బోన్‌సాయి వృక్షాల్లాగే మనలో ఎంతమంది ఆడపిల్లలు ఈ రంపపుకోతని భరించడంలేదు. భర్తల, అత్తమామల, ఆడబిడ్డల చిత్రహింసల్ని ప్రత్యక్ష నరకంగా అనుభవిస్తూ ఎంతమంది ఆడపిల్లలు కుమిలిపోవడం లేదు. అంతులేని వేదనను మనస్సులో భరించి మానసికంగా కృంగిపోవడంలేదు.

ఒకసారి పెళ్ళైతే కష్టమైనా నష్టమైనా అతని దగ్గరే పడివుండాలన్నది మన సమాజ సాంప్రదాయం కదూ ! గడిచిన ప్రతి క్షణాన్ని, చవిచూసిన ప్రతి అవమానపు అనుభవాల్ని గుర్తుచేసుకుంటూ, సున్నితమైన గుండెను ముక్కలు ముక్కలుగా నరుకుతూంటే ఇంక ఆ జీవితానికి మిగిల్చేదేమిటి?

వెన్నెల చల్లదనం– మల్లెల సౌరభం– ప్రతి కదలికలో అందాన్నిచ్చే అందమైన రూపం ఇవన్నీ కలిసి మూడు పువ్వులూ ఆరు కాయలుగా వుండ వలసిన జీవితం గుండెకోతకు గురై,అవమానాలపాలై, ఆశలు బలైతె మిగిలేది మోడుకాక మరేమిటి ?

అవునూ, ఇది ఏ రకం ఆర్టుకి సంబంధించినది. ఏ జాతి నాగరికతలో ఉద్భవించింది? ఎన్ని సంవత్సరాల క్రితం ఆవిర్భవింపబడినది. ఎవరిద్వారా అవతరించింది? ఎన్ని ప్రశ్నలు?

భగవంతుడా ! బహుశా నువ్వు కూడా జవాబు చెప్పలేవేమో !

ఒక విధంగా దీన్ని కసాయి ఆర్టు అనవచ్చు కదూ ! మగవాడిజాత్యహంకారంలో ఉద్భవించింది. ఒక జాతి, ఒక నాగరికత, ఒక దేశం, ఒక ప్రాంతం, ఒక నిర్ణీత కాలం అని లేకుండా అనాది నుండి తరతరాలుగా పురుషునితో పాటే వారసత్వం లాగ సంక్రమించే కసాయి ఆర్టు ఇది.

ఈ సంఘర్షణలో నిర్లిప్తంగా చదరంగంలో పావులా వుండడం తప్పించీ, బాధ్యత తెలిసిన ఒక గృహిణి చేయదగింది ఏముంది గనుక ?

ఆకాశంలో దట్టమైన మబ్బులు ముసురు తున్నాయి. మెరుపులు మెరిసి మాయమవుతున్నాయి. కుండపోతగా వర్షం ప్రారంభమైంది.

దారితెన్నూలేని, అంతులేని ఆలోచనలకి, వైవిధ్యమైన ఊహలకి కళ్ళెం వేసి సగం చదివి వదిలిన శిక్షను తీసుకున్నాను సోఫాలో కూర్చుంటూ... ★

వింత ప్రసారం !

స్పెయిను దేశంలో ప్రతి గురువారం రాత్రి పదీ నలభయి-అయిదు గంటలకు "యూ వండ్రఫుల్ పీపుల్" అని వో ప్రసారం చేస్తారట. ఈ ప్రసారంలో వారు శ్రోతలను కొంత మందీ బీదవారికి సహాయం చేయమని అడుగుతారట. ఆ బీదవాని స్థితిగతులు, ఆర్థికసహాయం ఎందుకు కావాలి అన్న విషయాలు కూడా చెప్తారట. ఈ కార్యక్రమం వల్ల ఆ రేడియో స్టేషనుకు వారానికి డెబ్బయ్యయిదు లక్షల రూపాయలు సహాయ ధనంగా వస్తుందట ఈ డబ్బును వారు ఆ సహాయం కోరిన వ్యక్తికి పంపుతారట. ఈ ప్రసారం 1960 నుంచి అమలులో వున్నదట

వజ్రాలలో లింగభేదం !

వజ్రాలలో లింగబేధాలున్నాయట. పురుష వజ్రాలు అనీ, స్త్రీ వజ్రాలనీ వుంటాయట వజ్రాలు అన్నీ మంచి వుండవట. కొన్ని వజ్రాలు ధరించడం వల్ల వాటి దోషం ఆ ధరించినవానిని చుట్టుకుంటుందట బూడిద రంగు కలిగిన వజ్రాలు ధరిస్తే రోగాలు చుట్టుకుంటాయట వజ్రాలు ధరించకపోతే వచ్చిన నష్టమేమీ లేక పోయినా దోషం వున్నవాటిని ధరిస్తే చాలా అరిష్టాలు వస్తాయట మనకు వజ్రాలొద్దు బాబూ.

నమ్మక ద్రోహం !

ఢిల్లీలో బాదర్ పూర్ థర్మల్ పవర్ స్టేషనులో ఇంజనీరుగా పని చేస్తున్న చునీలాల్ శర్మ అనే ఆయనకు వో కవరు వచ్చిందట. 'అందులో వో నగ్న సుందరి బొమ్మ వుండి, ఆ బొమ్మ క్రింద వో నా కామదేవతా, ఆశారాణి అని రాసుందట. దాంతో పాటు కొన్ని కామ సూత్రపు పద్యాలు కూడా వున్నాయట. తన భార్యను గురించి ఇలాటి వుత్తరం చూసి ఆయన గతుక్కుమన్నాడట. ఆ రాత్రి భార్యతో వివరించాడట. ఆమె తనకు ఏ పాపమూ తెలీదంది. ఇదే రకపు వుత్తరాలు మరి కొన్ని వచ్చాయట. చివరికాయన యీ విషయం నిత్యానంద్ అనే తన మిత్రునికి చెప్పాడట. అతడీ వుత్తరాలు చూసి మీకు అరిష్టం పట్టింది. నేను పూజ చేసి మీకు మంచి కలిగేలా చేస్తాను అన్నాడట. పూజా విధాన ప్రకారం కావల్సిన సరుకులన్నీ కొని పెట్టారట. నిత్యానంద్ వీబూది కుంకుమా నుదుట ధరించి గదిలో వంటరిగా హెూమం చేసి, ఇంట్లో ఒక్కొక్కరిని పిలిచి వారిచేత పూజ చేయించి, ఇక పర్లేదన్నాడట. ఆ తరువాత వుత్తరాలు రావడం మానేశాయట ఆహా యీ నిత్యానందెంత మంచి వాడూ అని ఆ కుటుంబ సభ్యులంతా అతన్ని చాలా మెచ్చుకున్నారట

వో ఏడాడు నెలలపాటు అతను ప్రతిరోజూ వారింటికి వచ్చి పోతూండేవాడట. వున్నట్టుండి మళ్ళీ వో రోజనిలాంటి వుత్తరం మరోటి వచ్చిందట. చునీలాల్ శర్మ నిత్యానంద్ లోహనీని కలిసి యీసారి మరింత గట్టిగా పూజచేసి నా పీడ విరిగేలా చేయమని బ్రతిమాలాడట. మళ్ళీ వో సుముహూర్తాన్న పూజారంభమైయ్యిందట. తతంగ మంతా అయ్యాకా నిత్యానంద్ ఆ గదిలోకి ఒక్కొక్కళ్ళ వచ్చి పూజ చేసి, వెళ్ళమన్నాడట. అందరిలాగే ఆశ కూడ లోపలకు వెళ్ళి వో అరగంట దాటి బయటికి వచ్చిందట. ఆనక నిత్యానంద్ వెళ్ళి పోయాడట. ఆశా తన భర్త గుండె మీద పడుకుని వెక్కి వెక్కి ఏడ్చిందట మూడో నాటి రాత్రి.

ఏడుపు మధ్యలో ఎగిసిపడుతూ ఆమె చెప్పిన విషయం విన్నాతడు ఎగిరి పడ్డాడట. పూజ వంకతో మీ అత్యంత ప్రాణ మిత్రుడు నన్ను చెరచాడు. నన్ను హెూమం ఎదురుగా నిలబడి నమస్కరించి, ఒంగోమన్నాడు. నేను ఎదురు తిరిగేసరికి నువ్వెదురు తిరిగితే నీ పిల్లలు, భర్త రక్తం కక్కుకు చస్తారు. నేనేది చేసినా నీ కుటుంబం కోసమే. మాట్లాడకుండా అలా చేసి ఏం జరిగినా చూస్తూ ఒప్పుకో అని బెదిరించి నన్ను అనుభవించాడు. మూణ్రోజుల వరకూ ఎవరితోనైనా నువ్వు మాట్లాడావో మీ కుటుంబమంతా నాశనమవుతుంది. ఈ విషయం చెప్తే కూడా అంతే అన్నాడు" అన్నదట. దాంతో ఆ చునీలాల్ చివాలున లేచి పరుగున వెళ్ళి ఆ నిత్యానంద్‌ను కసితీరా పొడిచి చంపేశాడట.

అత్యద్భుతమైన గ్రామం !

అమెరికాకు చెందిన ఫ్రాంకెన్‌మత్ అనే గ్రామం చాలా అత్యద్భుతమైనదట. ఇక్కడ దొమ్మీలు, దోపిడీలు లేవట. బిచ్చగాళ్ళులేరట. పని లేనివాడూ, ఆదాయం లేని వాడూ లేడట. ఆ వూరికి దగ్గర్లో వున్న హస్ నది మీద ఆనకట్ట ప్రభుత్వం కట్టకపోతే ఆ ఊరి వారే కట్టేశారట.

అతి పెద్ద భూగర్భ సముద్రం !


ప్రపంచంలో కల్లా "లాస్ట్ సీ" అతిపెద్దదైన భూగర్భ సముద్రమట. ఇది భూమికి 300అడుగుల క్రింద నాలుగున్నర ఎకరాల విస్తీర్ణంలో యు. ఎస్. ఎ లో ఉన్నదట.

గర్భిణీ స్త్రీ మానభంగం !

ప్రకాశంజిల్లా చీమకుర్తికు చెందిన బూసరి పల్లి గ్రామానికి చెందిన మస్తాన్‌బీ అనే గర్భవతి పొలం నుంచి తన చెల్లెళ్ళతో యింటికివెళ్తుండగా అదేవూరుకు చెందిన మున్నంగి సింగయ్య అనే వో కామాంధు డామెను బలాత్కరించాడట. ఈ విషయం తలిదండ్రులతో చెప్పి, వారిని తీసుకురాడానికామె చెల్లెళ్ళు పరుగునవెళ్ళివచ్చేసరికి మస్తాన్‌బీ నూతిలో దూకి ఆత్మహత్య చేసుకున్నదట.

మచ్చికతో బలత్కారం !

విజయనగరం జిల్లాపరిషత్‌లో డివిజనల్ అక్కవుంట్స్ ఆఫీసరుగా పనిచేస్తున్న 42 ఏళ్ళ ఆయన తనయింట్లో పనిచేస్తున్న పదకొండేళ్ళ పిల్లను మాయచేసి ఆమెకు రోల్డ్‌గోల్డు నగలుకొని, హెూటల్లో మంచి భోజనం పెట్టించి, ఆనక యింటికి తీసుకువెళ్ళి (జనవరి 30వ తేదీ) బలాత్కరించి, మానభంగం చేశాడట. రక్తం కారుతూ స్పృహతప్పిన ఆ పిల్లను ఆసుపత్రిలోను, యితగాణ్ణి పోలీసుస్టేషనులోనూ చేర్చారట — చదువరీ, రంకును, వ్యభిచారాన్నీ పట్టించుకునేకన్నా యీ మానభంగాల విషయాలకు ప్రభుత్వం కటినంగా చర్య తీసుకుంటే మంచిది. *



ఆస్తిని సమానంగా పంచండి. మీ అభిమానమే నాకు ఆస్తి'' భాస్కరం మాటలకు నోటంట మాటలు రాలేదు మాధవరావు, మాణిక్యంలకు.

* * *

ఆలోచనలకు స్వస్తిపలికి ఒక నిర్ణయానికి వచ్చాడు మాధవరావు మర్నాడు ఎంతమంది వద్దన్నా వినకుండా రిక్షాలో బయటకు వెళ్ళాడు. అంత నీరసంలో అలా బయటకు వెళుతున్న మాధవరావుగారిని వింతగా చూసారుగాని ఎందుకు, ఎక్కడకు వెళుతున్నారో ఎవరికీ అర్థంకాలేదు. తోడుగా భాస్కరంను తీసుకువెళ్ళారు.

ఉదయం అలా వెళ్లిన మాధవరావుగారు ఆ సాయంత్రం తిరిగొచ్చారు. అతని చేతిలోని కాగితాలను వింతగా చూసారుగాని ఏమిటని అడగలేదు ఎవరూ.

రామారావు, మధు ప్రయాణానికి పెట్టెలు సర్దుకుంటున్నారు.

కొడుకుల హడావిడి కనిపెట్టిన మాధవరావు ఇద్దరినీ పిలిచాడు.

కొడుకులను ఆస్థితిలో చూస్తున్నా మాధవరావుకు వచ్చే ఆవేశాన్ని ఆపుకోవడం కష్టమైంది.

గుండెలో చిన్నగా నొప్పి మొదలైంది.

తమాయించుకున్నాడు

మాధవరావు ఆస్తులు పంచిన కాగితాలను ఇద్దరికీ అందించాడు. భాస్కరంకు ఓ కవరు ఇచ్చాడు.

పెంపుడు కొడుకు

[10వ పేజీ తరువాయి]

ఆ కవరులోని కాగితాలను ప్రక్కింటి పరంధామయ్యగారు చదివి వినిపించగానే అందరూ కొయ్యబారిపోయారు.

భాస్కరంను చట్టప్రకారం దత్తత తీసుకున్నట్లు వ్రాయించిన కాగితాలవి. వాటి ప్రకారం అన్నింటిలోనూ భాస్కరం భాగస్వామి.


ఈ వింత చర్యకు రామారావు, మధు వింతగా చూసారు తండ్రి వైపు. భాస్కరంను గుర్రుగా చూసారు ఆస్తికోసం ఇప్పటికిప్పుడే ఈ తతంగమంతా భాస్కరమే జరిపించి ఉంటాడని తండ్రెదుటే భాస్కరంను చెడామడా తిట్టడం మొదలు పెట్టాడు రామారావు.

''పెంచి పెద్ద చేసినందుకు కృతజ్ఞత కూడా లేదు'' కసితీరా గట్టిగా అన్నాడు మధు.

అంతా అయోమయంగా ఉంది మాణిక్యంకు

భర్త చేసిన దాంట్లో తప్పు లేకపోయినా ఇంత అర్థాంతరంగా ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారో అర్థం కాలేదు. అయితే ఏదో బలమైన కారణం ఉండవచ్చునని గ్రహించిన మాణిక్యం రెట్టించి అడగలేదు.

అంతా చూస్తున్నాడే తప్ప నోటంట మాట రాలేదు భాస్కరంకు.



వద్దంటే డబ్బు!

పశ్చిమజర్మనీలో ఆల్ఫ్రెడ్ సీడెన్ అనే వ్యక్తికి వద్దనుకుంటున్నా డబ్బు లభిస్తున్నది. ఆల్ఫ్రెడ్ 25 సంవత్సరాల క్రితం తన31వ యేట ఉద్యోగం నుండి మానుకోవల్సి వచ్చింది. ఆ తరువాత వెంటనే మరో ప్రైవేటు కంపెనీలో రెట్టింపు జీతంతో మరో ఉద్యోగం లభించింది అయినా అంతకు మునుపు చేసిన ఉద్యోగానికి అప్పటి నుండి పెన్షన్ లభిస్తున్నది. ఈపెన్షన్ 199 మార్కులతో ప్రారంభమై 1650 మార్కులకు పెరిగింది. మరోచోట పని చేస్తున్నాడు కనుక ఈ పెన్షను అంగీకరించటం సబబు కాదని ఆయన ఎంతచెప్పినా అధికారులు ఒప్పుకోలేదు. ప్రభుత్వ నియమం ప్రకారం అతను పెన్షను తీసుకోవాల్సిందేనని వారు ఖచ్చితంగా తెలియచేశారట !

''రామారావ్... ఈ ఆస్తిమీది. దీనిపై మీకు సర్వహక్కులున్నాయి. నాకు ముగ్గురు కొడుకులనుకున్నాను గానీ మీరు గుర్తు చేసేవరకు తెలియదు ఇద్దరే కొడుకులని. చూసారా ఎంత చిత్రంగా ఉందో...భాస్కరం ఈ ఇంటికి పెంపుడు కొడుకుగా మీరు భావించారు. కానీ, నా దృష్టిలో పెద్ద కొడుకు. అన్ని విషయాలపై హక్కు భాస్కరంకు ఉందని నేననుకుంటున్నాను. అలా లేవని చట్టాల సాక్ష్యంతో మీరంటున్నారు. చిన్నప్పుడే దత్తత తీసుకున్నట్లు కాగితాలు వ్రాయించుకుంటె ఈనాడు మీకు ఇంత వివరణ ఇవ్వవలసిన అవసరం వచ్చేది కాదు.

ఆ అవసరం రాదనుకున్నాను. మీరు భాస్కరంను ఇంతగా వేరుచేస్తారని ఆలోచన నాకు ఆనాడు కలిగిఉంటె ఈ పని అప్పుడే చేసేవాడిని. అవసరం వచ్చింది కాబట్టి ఈరోజు ఈ పని చేయకతప్పలేదు.

ఇప్పుడు భాస్కరంకు అన్ని విషయాలపై హక్కులున్నాయి.

ఒక్కవిషయం... ఈ ఆస్తిలోని వాటా కోసం భాస్కరం నన్ను అడగలేదు. నన్ను



ధర్మపథం

బులుసు వేంకట రమణయ్య

పారితోషికాలు

ఆఫీసులలోను, విద్యాలయాలలోనూ, మరికొన్ని యితర సంస్థలలోనూ పని చేస్తూ వున్న – చివరి తరగతికి చెందిన స్వల్ప జీతగాళ్ళు ఏడాదికి ఒకసారో – రెండు సార్లో – దసరాకో, దీపావళికో, పెద్ద పండగకో ఒక చందా పట్టిక తెచ్చి తమ సంస్థలల్లో పని చేసే ఉద్యోగుల వద్ద ఇనాములు – మామూళ్ళు వసూలు చేసి పంచుకోవడం పరిపాటి. ఇది యాచన కాదనీ, హుందాగా ఉన్న సంప్రదాయమనీ వారు భావిస్తారు. చందా పట్టిక చూచిన వారందరూ తప్పకుండా కొంత డబ్బు ఇస్తూ వుంటారు. ఈ సంప్రదాయం ఎలా వాడుకలోకి వచ్చిందో ఊహించవచ్చు కొంత.

ఏదయినా పని తొందరగా జరగాలంటే– దానికి సంబంధించిన వారు సంతోషంతో దానికి పూనుకోవాలి. వారికి కొంత డబ్బిచ్చి సంతోష పెడితేనే ఆ పని జరుగుతుంది. పూర్వం ప్రభువుల దర్శనం దొరకాలంటే ద్వారపాలకుల దయను మొదట సంపాదించడానికి వారికి కొంత ముట్టజెప్పేవారవి తెలుస్తూ ఉన్నది. ఇలా ప్రారంభమైన ముడుపులు వసూళ్ళుగా మారి క్రమక్రమంగా అందరికీ ముట్టుతూ మామూళ్ళయినట్లు కానవస్తుంది.

ఏ పారిశ్రామిక సంస్థలలోనో, పని చేసే వారికి ప్రోత్సాహం ఉంటే ఆయా పనులు చక్కగా తయారవతాయి. పారితోషికాలు ఇస్తే పని చేసే వారికి ఉత్సాహం కలిగి చేసె పనిలోనూ, తయారయే వస్తువులోనూ నాణ్యత కనబడుతుంది. పారితోషికాల కయ్యే వ్యయం తక్కువ వాటి మూలంగా పని చేసే వారి వల్ల కలిగే ఫలం ఎక్కువ కార్మికులను సంతృప్తి పరిస్తేనే కర్మాగారాల యజమానులకు ఎక్కువ లాభం సంపాదించడానికి వీలు కలుగుతుంది. యజమానులకూ, పని చేసేవారికీ నడుమ తగాదాలు లేకుండా సామరస్యంతో ఆయా పనులు బాగా జరగడానికి ప్రోత్సాహకరాలైన పారితోషికాలు ఎంతో దోహదం చేస్తాయి. కార్మికులలో పోటీలు ఏర్పడి చురుకుగనం కలుగుతుంది. ధైర్య సాహసాలు పెంపొందడానికి పారితోషికాలను ఇవ్వడం, పతకాలను ప్రదానం చెయ్యడం ప్రతి సంవత్సరమూ జరుగుతూనే ఉంటుంది. వ్యవసాయ రంగంలో కూడా ప్రశంసా పత్రాలనూ, పతకాలను ఇచ్చి కర్షకులకు ప్రోత్సాహం కలిగిస్తే ఆహార ధాన్యాల ఉత్పత్తిలోనూ, ఇతర వస్తువుల తయారీలోనూ అభివృద్ధి కనబడుతుంది. దాని మూలంగా తాము బాగుపడడమే కాక– దేశం మొత్తానికే ఎంతో మేలు చేసిన వారు కాగలరు. పారితోషిక ప్రదాన పద్ధతి ఎంతో ప్రయోజన కారి అని చెప్పవలసి ఉన్నది.

మీ పెద్దకొడకుగా భావించండి చాలు అన్నాడు. అందుకే ఆస్తి అంతా మీ ఇద్దరికి ఇస్తున్నాను. కానీ ఒక్క హక్కు మాత్రం భాస్కరంకు ఇస్తున్నాను'' అని చెప్పడం ఆపి కొడుకులను చూసాడు మాధవరావు.

అప్రయత్నంగా అతని కళ్ళల్లోంచి రెండు కన్నీటి చుక్కలు రాలాయి.

''భాస్కరం పెంపుడు కొడుకు కాదు. ఈ ఇంటికి పెద్దకొడుకు. ఆస్తులు అవసరం లేదన్న భాస్కరంకు అంతకంటె విలువైన ఆస్తిని, మీరు పోగొట్టుకున్న హక్కును భాస్కరంకు ఇస్తున్నాను.

రక్తం పంచుకుని పుట్టిన మీరు డబ్బు వ్యామోహంలో ఏ ఏ స్థితులలో ఉన్నారో తలచుకుంటె ఆ హక్కు మీకిస్తే నాకు మనశ్శాంతి లభించదు.

నేను భాస్కరంకు ఇచ్చే హక్కును మీరు గాని, చట్టంగానీ కాదనే అధికారం లేదు ఎవరికీ. చట్టప్రకారం ఇప్పుడు భాస్కరం పెద్దకొడుకు.

ఆ హక్కు ఏమిటో చెప్పనా ... రేపో, నేడో నేను శాశ్వతంగా కన్ను మూసినరోజున నాకు తలకొరివి భాస్కరం పెట్టాలి. ఈ హక్కు, ఈ అవకాశం భాస్కరంకు మాత్రమే చెందాలి. అందుకే ఇంత అర్జంటుగా ఈ తతంగం అంతా జరిపించాను'' అని ఆగిపోయాడు మాధవరావు.

ఆవేశంలో గుండెనొప్పి ఎక్కువైంది.

రామారావు, మధుల ముఖంలో నెత్తురు చుక్కలేదు

భాస్కరం కన్నీటితో తండ్రి పాదాలను నమస్కరిస్తే, అతని తలను నిమిరిన మాధవరావు చేతులు అలాగే ఉండిపోయాయి ★

అంకితం

''కన్నకొడుకుగా భావించి నన్ను పెంచి, చదివించి, పెద్దవాణ్ణి చేసిన అన్నయ్య, వదినలైన లక్ష్మి, శ్రీ సత్యనారాయణలకు.''

— రచయిత

అవీ... ఇవీ... అన్నీ...

శ్రీ భక్త శబరి

సర్వస్వామ్య సంకలితము. రచయిత: శ్రీ డొంకాడ సత్యనారాయణమూర్తి. వెల : మూడు రూపాయలు. పేజీలు : 24. ప్రతులకు : శ్రీ డొంకాడ సత్యనారాయణ మూర్తి (మూర్తిశ్రీ) రిటైర్డ్ హెడ్మాస్టరు, సంస్థాపకుడు — విజ్ఞాన సమితి, మంగళవారపు పేట, పెద్దాపురం 533437.

శ్రీ లలితా స్తోత్ర మంజరి

ప్రకాశకుడు, ప్రచారకుడు : శ్రీ పురాణపండ రాధాకృష్ణమూర్తి పారాయణ నిమిత్తం ప్రచురించిన పుస్తకం. పేజీలు 40. 50 పైసలు. పోస్టు బిళ్ళలు శ్రీ పి. రాధాకృష్ణమూర్తి, జయశ్రీ టాకీస్ రోడ్, రాజమండ్రి —4 అన్న చిరునామాకు పంపి ప్రతులను పొందవచ్చును.

ప్రేమించిన మనిషి

నవల, రచన : శ్రీ ఇచ్ఛాపురపు జగన్నాథరావు. కథాసంవిధానంలో లాలిత్యం, ఉత్తమ సంస్కారం ప్రతి మాటలోనూ తొణికిసలాడుతాయి. వెల: పది రూపాయిలు. పేజీలు: 199. ప్రతులకు : నవ భారత్ బుక్ హవుస్, విజయవాడ —2 అన్న చిరునామాకు వ్రాయాలి.

ఊపిరి

కవితా సంకలనం, రచన : శ్రీ "కాట్రగడ్డ" పేజీలు : 24. ప్రతులకు : రచయిత పేర, 9—139, పెదపాడు — 534437 అన్న చిరునామాకు వ్రాయాలి.

స్వరాజ్యం నా జన్మహక్కు

భారత జాతీయ మహోద్యమ చరిత్రనుగూర్చి బాలబాలికలకు తెలియచెప్పు నుద్దేశ్యముతో వెలువరించిన పుస్తకం ఇది. వెల: పదిరూపాయలు, ప్రతులకు : ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమి, బర్కత్ పురా, హైదరాబాదు — 27.

(కం) కాళరాత్రి

కవితలు, రచన : డాక్టర్ అంతటి నరసింహం. వెల ఆరు రూపాయలు. పేజీలు : 44. ప్రతులకు :సమతా సాహితి, 3—4—7055, నారాయణగూడా, హైదరాబాదు —27.

సాహిత్య స్రవంతి

సంపాదకుడు : శ్రీ కుదిర మూర్తి ప్రకాష్ బాబు, సాలుచందా పది రూపాయలు. ప్రతులకు : సాహిత్య స్రవంతి, పెద్ద అగ్రహారం వీధి, గద్వాల 509125.

వర్ధమాన

(వర్ధమాన సాహిత్య బులెటిన్) సంపాదకుడు. శ్రీ పాతూరు రాజేంద్రప్రసాద్ వర్మ. పేజీలు 10. ప్రతులకు : రచయిత పేర, నెహ్రూస్కూలు వద్ద, భీమునిపట్నం—531163 అన్న చిరునామాకి వ్రాయాలి.

మహిళల కవితల ప్రత్యేక సంచిక

"న్యూ ఎక్స్‌రేస్"చే ప్రచురింపబడినది. ఈ పుస్తకం వెల: రెండురూపాయలు. పేజీలు : 32. ప్రతులకు : "ఎక్స్‌రే" కొల్లూరి హవుస్, అమలాపురం —2.

పార్ధసారధి కథలు

ఆర్ద్రత, సామాజిక స్పృహతో కూడినటువంటి శ్రీ ననగరం పార్ధసారధి కలం నుండి వెలువడిన కథల సంపుటి. వెల ఎనిమిది రూపాయలు పేజీలు: 124. ప్రతులకు : రచయిత పేర, 11—8—8ఏ, పోర్టు, హిందూపురం — 515201 అన్న చిరునామాకు వ్రాయాలి.

వెన్నెల వెలుగులు

"పద్మభూషణ్" వెన్నెలగంటి రాఘవయ్య గారి జీవిత చరిత్ర. సంకలనం, రచన : శ్రీ అడ్సుమిల్లి పూర్ణచంద్రరావు, పేజీలు : 155. ప్రతులకు: ఆంధ్ర రాష్ట్ర ఆదిమ జాతి సేవక్ సంగ్, కస్తూరిబాపేట, విజయవాడ—520010.

గాంధేయ సోషలిజం

భారతీయ జనతాపార్టీ తమ ఆర్థిక విధానంగా ప్రచురించిన గాంధేయ సోషలిజం సంబంధించిన వివరణ తెలిపే పుస్తకం. రచన : శ్రీ కందర్ప రామచంద్రరావు. వెల : 5 రూపాయలు. ప్రతులకు : సాహిత్య నికేతన్, 3—4—852, బరకత్‌పుర, హైదరాబాదు — 500027.

కాంతి ధార

(కవితా సంపుటి) రచన : శ్రీమతి సీతాశరచ్చంద్ర. వెల: పది రూపాయలు. పేజీలు 82. ప్రతులకు : రచయిత పేర, 1—10—87, అశోక్‌నగర్, హైదరాబాదు — 20 అన్న చిరునామాకు వ్రాయాలి.

ఢిల్లీలో తెలుగు సాహితి

ఇటీవల ఢిల్లీలో "తెలుగు సాహితి" ఆధ్వర్యంలో జరిగిన 174 వ సాహిత్య సభలో డాక్టర్ మహీధర నళినీ మోహన్ తమ వ్యంగ్య హాస్య అధిక్షేపణ ప్రధానమైన "లంబోదర శతకం" లోనుంచి కొన్నిపద్యాలు చదివేరు. నార్లవారి సాహిత్య అకాడమీ బహుమానం మీద రేగిన దుమారంమీద శ్రీ ఏల్చూరి మురళీధరరావుగారు ఉపన్యసించారు. సభ్యులంతా ఉత్సాహంగా చర్చలో పాల్గొన్నారు. (ఒ. వి) ★



వంటలు

గ మ ని క

పాఠకులు పడ్డ వంటలే పడితే "ఎప్పుడూ అవే" వంటలా? అంటారు. కనుక 'వంటలు' పంపే వారు ఓసారి పాత సంచికలు తిరగేసి అందులో లేనివి వ్రాసి పంపమని—సాధ్యమైనంత క్లుప్తంగా వ్రాయమని మనవి.

సం.

టొమేటో ఆవకాయ

కావలసినవి : 3 కిలోల దోరగా పండినవి టొమేటోలు(తాజావి), 2పావులు ఆవపిండి, ఒకటిన్నర పావు కారం, ఒకటిన్నర పావు ఉప్పు, 50 గ్రాముల మెంతులు అరకిలో మంచినూనె, అరటీస్పూను పసుపు.

చేయు విధము : ఆవపిండి, ఉప్పు, పసుపు, కారం, మెంతులు కాస్త నూనె వేసి కలిపి వుంచాలి. టొమేటోలు కడిగి తడి లేకుండా తుడిచి (పెద్దవయితే 8 ముక్కలు చిన్నవయితే 4 ముక్కలుగా) తరుక్కోవాలి. కలిపివుంచిన పిండిలో ముక్కలువేసి గుచ్చెత్తి, జాడీలో పెట్టి మిగిలిన నూనె వేసి మూత పెట్టి వుంచి 3 వ రోజు తిరగ కలపాలి ఇది టొమేటో రుచితో బాగుంటుంది 6 నెల్లు పాడవకుండా వుంటుంది.

— ఎమ్. పి. రావు

ఎగ్ బోండా

కావలసినవి : బంగాళదుంపలు 2, ఎగ్స్ 4, శెనగపిండి 2 కప్పులు, పసుపు, పచ్చిమిర్చి, నూనె.

చేయు పద్ధతి : మొదట బంగాళదుంపలను కడిగి ఉడకబెట్టవలయును. పిదప శుభ్రంచేసి నలిపి, పసుపు వేసి పోపు (తిరగమాత) వేయవలెను.

శెనగపిండిలో కాసింత సోడా వేసి, ఎగ్స్ కలిపి బాగా గిలకొట్టాలి.

బాణాలిలో నూనె పోసి బాగా కాగిన పిదప బంగాళదుంప తాలింపును ముద్దగా (గుండ్రంగా) చేసి శెనగపిండిలో ముంచి నూనెలో వేయవలెను. వేగిన పిదప తీసి వేయవలెను. ఎగ్ బొండా చాలా రుచికరంగా ఉంటుంది. అతిథులొచ్చినపుడు 'అల్పాహార విందు'గా తయారు చేసుకొన వచ్చును.

— డి. పద్మాకృష్ణ శ్రీ

హైదరాబాద్ నోట్‌బుక్

చాల మంచి పని !

రామేశ్వరానికి వెళ్ళినా శనేశ్వరం వదలదన్నట్టు దైవ దర్శనానికి వెళ్ళినా ఉత్తర దక్షిణాల బెడద వదిలేది కాదు. వెళ్ళ పొడుగు క్యూలలో భక్త గణం గోవింద నామ సంకీర్తనం చేసుకుంటూ విలువు జీతంలో ఉండగా ఏ వి.ఐ పి. లు ఉచితంగా, అందరికన్నా ముందు దర్శన ప్రసాదాలు పొంది తలలు ఎగరేసుకుంటూ వెళ్ళిపోతుంటే, దేవుని సన్నిధిలోనూ అన్యాయమేనా? అనే ఆర్తనాదం వెలువడడం సహజం. రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఉత్తర్వుల వల్ల ఇకమీద దేవుని ఎదుట అందరూ సమానులే అవుతారు. ప్రముఖులకు పూర్ణ కుంభాలతో స్వాగత సత్కారాలు, పక్క వాకిళ్ళ నుంచి గర్భాలయాలకు కొంచబోవడాలు ఇకమీద ఉండవు. ఇక మీద అధికారులకు గాని, ప్రముఖులకు గాని దేవాలయాధికారులు ఉచితంగా వసతి సౌకర్యం కలిగించడం, ఉచితంగా దర్శన భాగ్యం కలిగించడం, వారికి రవాణా సౌకర్యాలు కలిగించడం వంటి మర్యాదలేవీ జరుగవు. తిరుమల తిరుపతి, సింహాచలం, యాదగిరి గుట్ట, కదిరి మున్నగు దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు రూఢిగా తెలిసింది.

పార్ట్‌టైం లెక్చరర్ల ఊరేగింపు :


జూనియర్, డిగ్రీ కాలేజీలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువ కావడం వల్ల అదనపు తరగతులు పెట్టవలసి వస్తున్నది. రాష్ట్రంలోని పెక్కు కాలేజీలలో తగినంత మంది అధ్యాపకులు లేరు. కనుక పని భారం తగ్గించడానికి పార్ట్ టైం లెక్చరర్లను నియమించడం తప్పనిసరి అవుతున్నది. కొన్ని కాలేజీలు మాత్రం వీరికి నెలకు మొత్తంగా మూడు నాలుగు వందలు ముట్టచెబుతున్నాయి. కాని, పెక్కు కాలేజీలు గంటకు పది రూపాయల వంతున చెల్లిస్తాయి. దానివల్ల వారికి నెలకు వంద రూపాయలుకూడా గిట్టవు. లోయరు డివిజన్ టెంపరరీ గుమాస్తాలకు కూడా నెలకు ఏడు వందల రూపాయలు గిడుతూండగా, పార్ట్ టైం లెక్చరర్లకు దిన కూలీ కూడా గిట్టదు. ఈ పరిస్థితిని మార్చి పార్ట్ టైం లెకచరర్లను టెంపరరీ లెక్చరర్లుగా పరిగణించి, వారికిచ్చే జీతం ఇవ్వాలని, వారిని క్రమంగా పర్మనెంట్ చేయాలని కోరుతూ ఫిబ్రవరి 15 ఉదయం పార్ట్ టైం లెక్చరర్లు కింగ్‌కోటీ నుంచి సచివాలయం వరకు వూరేగింపు జరిపారు. ఈ వూరేగింపులో అన్ని జిల్లాల పార్ట్ టైం లెక్చరర్లు పాల్గొన్నారు. జనవరి 31న తమ సంఘం ముఖ్యమంత్రికి ఒక వినతి పత్రం సమర్పించామని, రాష్ట్ర విద్యా శాఖా మంత్రి శ్రీ ఆనంద గజపతిరాజును కలిశామని, తమ కోరికలపై మంత్రి వర్గ నిర్ణయం అవసరమని ఆయన అన్నారని సంఘ కార్యదర్శి శ్రీ ఇ. ఎస్. త్యాగరాజరెడ్డి, అధ్యక్షుడు శ్రీ ఎం.పి. కృష్ణయ్య తెలిపారు.

శాస్త్రవేత్తలకు విజ్ఞప్తి :

''సైన్స్ అండ్ టెక్నాలజీ'' రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి రామా రావు జనవరి 12న ప్రసంగిస్తూ, రాష్ట్రంలో దారిద్ర్య నిర్మూలనకు, సమగ్రాభివృద్ధికి దీర్ఘ కాలంగా జరుగుతున్న పోరాటంలో విజయసాధనకు శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు నాయకత్వం వహించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో లభిస్తున్న వనరులను సక్రమంగా వినియోగించి నిరుద్యోగాన్ని రూపుమాపడానికై సమగ్ర పారిశ్రామిక ప్రణాళికను రూపొందించాలని కూడా ఆయన శాస్త్రజ్ఞులను కోరారు. శాస్త్రజ్ఞుల పరిశోధనలు దారిద్ర్య రేఖకు దిగువన వున్న ప్రజలసంక్షేమానికి వినియోగపడాలని, శాస్త్రజ్ఞులు ప్రజా సామాన్యం సమస్యలను అవగాహన చేసుకొని, వారి జీవన ప్రమాణాన్ని హెచ్చించాలని ఆయన కోరారు. విదేశాలకు ముడిసరుకులు ఎగుమతి చేసి, తయారైన వస్తువులను దిగుమతి చేసుకోవడం వల్ల దేశాభివృద్ధి కుంటుపడుతుందని, స్వాతంత్ర్య సంసిద్ధి తర్వాత కూడా ఈ పద్ధతి ఎందుకు కొనసాగుతున్నదో తనకు అర్థం కావడంలేదని ఆయన విచారం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగావుంటేనే కేంద్రంపటిష్టంగా వుంటుందని, రాష్ట్రాన్నిపటిష్టం చేయడానికి అవసర మార్గాలు అన్వేషించడానికి శాస్త్రజ్ఞులు పూనుకోలనీ, ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుడాక్టర్ నాయుడమ్మ ప్రసంగిస్తూ, రాష్ట్రాభివృద్ధికి మేధావుల, విద్యావేత్తల, సాంకేతిక నిపుణుల సేవలను వినియోగించుకొనడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని హర్షించారు.

డాక్టర్ రావిప్రోలు షష్టిపూర్తి :

సుప్రసిద్ధ చరిత్రాచార్యులు, పురాతనత్వవేత్త నాగార్జున విశ్వ విద్యాలయం చరిత్ర శాఖాధ్యక్షులు కీర్తిశేషులు డాక్టర్ రావిప్రోలు సుబ్రహ్మణ్యం6వ జయంతినిరావిప్రోలు సుబ్రహ్మణ్యం పరిశోధన కేంద్రం జనవరి 8వ తేదీన రవీంద్రభారతి మినీ హాలులో జరిగింది. సచివాలయంలో అధికార భాష డైరెక్టర్ డాక్టర్ పి.ఎస్. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు అధ్యక్షులు, రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్ కృష్ణశాస్త్రి, తెలుగు భాషా సమితి విజ్ఞాన సర్వస్వం ప్రధాన సంపాదకుడు శ్రీ చీమకుర్తి శేషగిరిరావు, బిర్లా పరిశోధనకేంద్ర ప్రధానాధికారి డాక్టర్ గోపాలరావు డాక్టర్ సుబ్రహ్మణ్యం గుణగణాలను, పురావస్తు ప్రతిభను వివరించారు. ఆయన నాగార్జున కొండలో జరిపిన త్రవ్వకాల వివరాలు ఇంతవరకు దేశానికి తెలియలేదని, వాటిని వెంటనే ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పిదప శ్రీ తిరుమల రామచంద్ర ''తెలుగుదేశంలోని బౌద్ధాచార్యులు — భారతీయ తత్త్వ భావనకు వారి సేవ'' అనే విషయంపై పరిశోధన వ్యాసం చదివారు. తెలుగువారికి బుద్ధునితో సమకాలంలోనే సంబంధం వుందని, బుద్ధుని నిర్యాణానంతరం జరిగిన బౌద్ధ సంగీతుల కన్నిటికీ తెలుగువారు ప్రతినిధులుగా వెళ్ళారని, మాధ్యమిక వాదం ప్రతిపాదించిన నాగార్జునాచార్యుడు, విజ్ఞాన వాద వ్యాఖ్యాతఅయిన దిఙ్నాగాచార్యుడు, ఆర్యదేవుడు మున్నగు పలువురు బౌద్ధాచార్యులు తెలుగువారని రామచంద్ర తెలిపారు. పరిశోధన కేంద్రం ఉపాధ్యక్షులు డాక్టర్ పి. వి. పరబ్రహ్మశాస్త్రి రామచంద్రను జరీవస్త్రాలతోను, పూలు పదార్థాలతోను సత్కరించారు. ప్రారంభంలో కేంద్ర కార్యదర్శి ప్రముఖ పురావస్తువేత్త, డాక్టర్ ఐ. కార్తికేయ శర్మ పరిశోధన కేంద్రం లక్ష్యాలను, డాక్టర్ రావిప్రోలు సుబ్రహ్మణ్యం ప్రతిభను వివరించారు. కేంద్రం సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం కృష్ణమూర్తి కృతజ్ఞతలతో జయంతి సమాప్తమైంది.





హైదరాబాద్ నోట్‌బుక్

కుల నిర్మూలనంపై కవితల పోటీ :

దామోదరం సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్, అఖిల భారత తెలుగు రచయితల మహాసభ 'కుల నిర్మూలనం' అనే అంశంపై సంయుక్తంగా నిర్వహించిన తెలుగు కవితల పోటీలకి పలువురు యువకులు, యువతులు ఉత్సాహం చూపారు. 'సహజీవనం—సంజీవనం' అనే కవితకు (శ్రీమతి సి. వేదవతి) ప్రథమ బహుమతి, కుల నిర్మూలన, అనే కవితకు (కుమారి శ్రీలక్ష్మి) ద్వితీయ బహుమతి, 'ప్రగతి శత్రువు' అనే కవితకు (కుమారి అందలం శ్రీదేవి) తృతీయ బహుమతి, ప్రగతి వారి ఆలోచన, కుల నిర్మూలనం అనే కవితలకు (శ్రీ వెంకటరెడ్డి, శ్రీ టి. బాలయ్య) ప్రోత్సాహ బహుమతులు లభించాయి. పోటీలో న్యాయ నిర్ణేతలుగా శ్రీయుతులు పోతుకూచి సాంబశివరావు, నెమలికంటి రామచంద్రరావు, డాక్టర్ బి. జి. రవు వ్యవహరించారు.

బాలల నాటకోత్సవం :

ఆంధ్ర బాలానంద సంఘం27వ వార్షికోత్సవం ఫిబ్రవరి రెండవ వారంలో త్యాగరాజ గాన సభలో జరిగింది. సంఘ స్థాపకులు శ్రీ న్యాయపతి రాఘవరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎం. జగన్నాథరావు ముఖ్య అతిథిగా ఉన్నారు. ఈ సందర్భంలో జరిగిన బాల నాటకోత్సవంలో పెక్కు బాలానంద సంఘాలు పాల్గొన్నాయి. ఉత్తమ నాటక ప్రదర్శనం ప్రథమ బహుమతి ప్రగతి బాలానంద సంఘం ప్రదర్శించిన 'మేము ఏమి కావాలి?' అనే నాటకానికి, ద్వితీయ బహుమతి నవీన బాలానంద సంఘం ప్రదర్శించిన 'ఆడే పాడే వయస్సు' అనే నాటకానికి లభించాయి. ఉత్తమ దర్శకుడు : ఎన్. బద్రీనాథ్, ఉత్తమ నటుడు: శ్రీనివాస్. ఉత్తమ నటి: సూర్యప్రభ, ఉత్తమ విదూషకుడు: రాఘవేంద్రరావు, ఉత్తమ విదూషకి : బి. వేణి, ఉత్తమ సహాయనటుడు: డి. త్రివిక్రమ్.

ఉ ప శ్రు తి :

నేను అన్నం తినను — అన్నాడు నామిత్రుడు. సుబ్బారావు. ఎందుకు ?— అనడిగాను. నా కోరిక నెరవేరడానికి అన్నాడు మిత్రుడు. ఎంత కాలం ఈ నిరసన వ్రతం?— అనడిగాను. మధ్యాహ్నం పన్నెండు వరకు అన్నాడు మిత్రుడు. వోస్ ఇంతేనా! ఏమో అనుకున్నాను. ఇప్పుడు గంట వినిపించేదిగదా! అన్నాను. అవునోయ్. మన మాజీ ముఖ్యమంత్రి పన్నెండు గంటల పాటు, మద్రాసు ముఖ్యమంత్రి ఆరు గంటల పాటు నిరశనం చేయగా లేంది, నేను నాలుగు గంటలు చేస్తే తప్పా! అని ఉరిమి చూచాడు మిత్రుడు.

—తిరుమల రామచంద్ర

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

సంపూర్ణ పోషకాహారంలో అన్ని పోషక పదార్థాలు సరియైన పాళ్ళలో వుండాలి...



సిరిలాక్
సంపూర్ణ పోషకాహారాన్ని సిద్ధం చేస్తుంది— రుచికరమైన విధంగా.

మీ పాపకి నాలుగు నెలలు నిండి ఘన పదార్థాలు తీసుకోడానికి సిద్ధంగా వున్నప్పుడు, సిరిలాక్ గురించి మీ డాక్టర్‌ని సంప్రదించండి. మీ పాపకి సిరిలాక్ ఆహారంగా యిచ్చిన ప్రతి పర్యాయము సంపూర్ణ పోషకాహారం యిచ్చామనే నమ్మకం మీకు మరొకసారి కలుగుతుంది.

అసలు సిరిలాక్ యిచ్చిన ప్రతి పర్యాయము ఒక ఘన ఆహార పదార్థం నుంచి అవసరమైన అన్ని పోషకాలు, మాంసకృత్తులు, కాలరీలు, పాపకి లభిస్తున్నట్లె. అది యిస్తూ పోషక పదార్థాల లోపం తొలగించడానికి మరొకటి ఇవ్వవలసిన అవసరం లేదు.

గోధుమ పిండి, పూర్తి మీగడ పాలు, పంచదార రుచికరంగా కలిపి వుండడం చేత సిరిలాక్‌కి ఈ సంపూర్ణ పోషకత్వం, రుచి లభించాయి. శరీర నిర్మాణానికి మాంసకృత్తులు, శక్తికి పిండి పదార్థాలు, క్రొవ్వు పదార్థాలు, అన్ని విధాల పెరుగుదలకి అత్యంత అవసరమైన విటమిన్లు, ఖనిజాలు సిరిలాక్ అందచేస్తుంది.

మీ పాపకి సిరిలాక్ యివ్వండి—పాప బాగుగా, ఆరోగ్యంగా పెరగడానికి.



సిరిలాక్®
పాలు వుండనే వున్నాయి



సిరిలాక్ తయారు చెయడం ఎంతో సులభం. దీనిని ముందుగా మరగబెట్టిన, గోరువెచ్చటి నీటికి చేర్చండి, కలిపి వడ్డించండి.

SAA/FSL/C/2670 TEL

NESTLÉ.

మధుర స్మృతులు కలిగించే ఆనందం...
రోజంతా నిలిచివుండే తాజాతనం





పాండ్స్

డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

మీరు ఎప్పుడూ వలచే పరిమళ